# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 289 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, మంగళవారం 02-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,





రోగులకు అత్యవసర చికిత్స అందించే ప్రక్రియను వేగవంతం చేయాలి



నిబంధనలకు విరుద్ధంగా సీఎం పర్యటన

## భారత్‌లో స్టార్‌లింక్ సేవల ప్రారంభానికి సర్వం సిద్ధం: ఎలాన్ మస్క్

గ్రామీణ, మారుమూల ప్రాంతాలకు ఇంటర్నెట్ అందించడమే ప్రధాన లక్ష్యం

ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఉచితంగా సేవలు అందిస్తామని మస్క్ వెల్లడి



స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తమ స్టార్‌లింక్ ఇంటర్నెట్ సేవలను భారత్‌లో ప్రారంభించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో, నమ్మకమైన ఇంటర్నెట్ సేవలను, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు నెట్ కనెక్టివిటీ అందించడమే మిగతా 2లో

## తుఫాన్ బీభత్సం.. 442మంది మృతి

ఇండోనేషియాలో సెన్యార్ తుఫాన్ బీభత్సం సృష్టిస్తోంది.

భారీ వరదల కారణంగా ఆదేశంలో ఇప్పటి వరకూ 442 మంది మృతి చెందారు. అంతే కాకుండా ప్రధాన రహదారులు దెబ్బతిని జనజీవనం అస్తవ్యస్తమయ్యింది.



ఇండోనేషియాలో సెన్యార్ తుఫాన్ బీభత్సం సృష్టిస్తోంది. భారీ వరదల కారణంగా ఆదేశంలో ఇప్పటి వరకూ 442 మంది మృతి చెందారు. అంతే కాకుండా ప్రధాన రహదారులు దెబ్బతిని జనజీవనం అస్తవ్యస్తమయ్యింది. విద్యుత్, ఇంటర్నెట్ సేవలు మిగతా 2లో

### ఏడుకొండల వాడి దగ్గర

## ఎవరు తప్పు చేసినా శిక్ష తప్పదు

**తప్పు చేసిన వారు ఎవరూ తప్పించుకోలేరు**

తిరుమల పరకామని చోరీ కేసులో సీఐడీ విచారణ గడువు రేపటితో పూర్తి అవుతున్న నేపథ్యంలో నిందితులు ఎవరనేది క్లియర్‌గా తెలుస్తుందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.

తిరుపతిలో ఎన్టీఆర్ వృద్ధాప్య పింఛన్ల పంపిణీలో మంత్రి పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు.



తిరుమల పరకామని చోరీ కేసులో సీఐడీ విచారణ గడువు రేపటితో పూర్తి అవుతున్న నేపథ్యంలో నిందితులు ఎవరనేది క్లియర్‌గా తెలుస్తుందని మిగతా 2లో

### ఓపెన్ ఆక్షన్ లేకుండానే నచ్చిన వారికి

## ఇష్టారాజ్యంగా కేటాయింపులు

**భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణ ఘనత వైఎస్సార్‌సీపీదే**

విశాఖలో భూ దోపిడీ

శాసన మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజం

రియల్ ఎస్టేట్ సంస్థలకు మాత్రం ఎకరం 99 పైసలకే

గిరిపుత్రులను, సంక్షేమ హాస్టళ్లను గాలికొదిలేశారు

చంద్రబాబు పాలనలో తీవ్ర సంక్షోభంలో సాగు రంగం



విశాఖలో భూ దోపిడీ జరుగుతోందని, ఓపెన్ ఆక్షన్ లేకుండానే నచ్చిన వారికి ఇష్టారాజ్యంగా మిగతా 2లో

### ప్రకృతి సిద్ధ వ్యవసాయానికి రైతులు మొగ్గు చూపాలి



- దేశ ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపట్టిన తరువాత వ్యవసాయ రంగంలో అనేక మార్పులు చేసుకొచ్చి రైతులకు వెనుదన్నుగా నిలిచారని ఎంపీ ఈటెల రాజేందర్ పేర్కొన్నారు.
- అన్ని రంగాలు అభివృద్ధి చెందితేనే దేశం సమగ్ర అభివృద్ధి చెందుతుందని మోడీ బావించినట్లు తెలిపారు.
- వారు ఆశించినట్లు వ్యవసాయంలో మార్పు తీసుకుని వచ్చి అనారోగ్యం దరిచేరని విధంగా మన రైతులు పంటలు పండిస్తారని పేర్కొన్నారు.

దేశ ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపట్టిన తరువాత వ్యవసాయ రంగంలో అనేక మార్పులు చేసుకొచ్చి రైతులకు వెనుదన్నుగా మిగతా 2లో

### వీరన్నది ఆత్మహత్య కాదు..

## ప్రభుత్వ హత్యే

రైతుబంధు, రుణమాఫీపై కుట్ర: రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు ఫైర్

రేవంత్ సర్కార్ రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని హరీశ్ విమర్శ

రైతుబంధును ఒకే పంటకు కుదించే కుట్ర చేస్తున్నారని మండిపాటు

సోయా, మక్క రైతుల ఖాతాల్లో 48 రోజులైనా డబ్బులు జమ కాలేదని ఆరోపణ



మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తెలంగాణ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతు భరోసా, రుణమాఫీ, పంటల కొనుగోలు వంటి అన్ని అంశాల్లోనూ రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమైందని, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆయన ధ్వజమెత్తారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు మూడు పంటలకు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు దానిని ఒకే పంటకు కుదించేందుకు కుట్ర చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. సుమారు 70 లక్షల ఎకరాల్లోని మిగతా 2లో

## విలేఖరికి కాంగ్రెస్ నాయకులు బెదిరింపులు

-విలేకరులు -నాయకుల సమక్షంలో

-పివిఆర్ అనుచరుడు విలేఖరికి ఓయ్ అని ఏక వచనం..

-తల్లిదండ్రులు పెట్టిన పేరుంది పేరుతో పిలవాలని విలేఖరి ప్రశ్నిస్తే..

-పివిఆర్ డ్రామాలు చేస్తున్నావా అని విలేఖరికి బెదిరింపు..

-పివిఆర్ భవన్ లో విలేకరుల సమావేశంలో జరిగిన సంఘటన..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్: 01 (అఖండ భూమి న్యూస్);** ఆర్మూర్, ఆర్మూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గం ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వినయ్ రెడ్డి విలేకరులతో ఇష్టా గోష్టిగా మాట్లాడుతున్నప్పుడు విలేఖరి వినయ్ రెడ్డి ఫోన్లో మాట్లాడుతున్న వీడియో తీస్తుండగా వినయ్ రెడ్డి అనుచరుడు ఓయ్ వీడియో ఎందుకు తీస్తున్నావని సుమారు 30 మంది విలేకరులు, నాయకుల సమక్షంలో ఏకవచనంతో పిలవడంతో ఎందుకు అలా పిలుస్తున్నావ్ తల్లిదండ్రులు పెట్టిన పేరుతో పిలవాలని ప్రశ్నిస్తే వినయ్ రెడ్డి అనుచరుడికి అలా ఎందుకు పిలిచావని చెప్పాల్సింది పోయి విలేకరికి డ్రామాలు చేస్తున్నావా అని బెదిరించడం విడ్డూరంగా ఉంది. స్వయంగా వినయ్ రెడ్డి పివిఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి పిలిచి అవమానించినట్టుగా ఉంది. అధికారంలో ఉంటే ఎవరినైనా, ఏమైనా అనే హక్కు ఉందా..? ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరిస్తారా..? బెదిరించడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు అలవాటుగా మారిందా..? పివిఆర్ లో విలేకరికి జరిగిన అవమానానికి కాంగ్రెస్ నాయకులు సమాధానం



### ప్రజాస్వామ్యయుతంగా జరగాల్సిన చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా



- పార్లమెంటులో డ్రామాలు వద్దన్న ప్రధాని నరేంద్ర మోదీప్రజా సమస్యలపై చర్చ లేనప్పుడు పార్లమెంటు ఎందుకని ప్రియాంక ప్రశ్న.
- ఇవి ప్రజాప్రయోజన అంశాలు
- చర్చలకు అనుమతించక పోవడమే డ్రామా
- మోదీ వ్యాఖ్యలపై వ్యాఖ్యానించేందుకు రాహుల్ గాంధీ నిరాకరణ, స్పందించిన ప్రియాంక మిగతా 2లో

### "సోమవారం పోలవారం" కాస్తా "సోమవారం సంతకు పోయింది"



- ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల విమర్శలు
- ప్రభుత్వం "మంగళవారం అప్పుల వారం"గా మార్చిందని ఆరోపణ
- పోలవరం ఎత్తు, స్టీల్ ప్లాంట్ పై పార్లమెంటులో ఎంపీలు నిలబడాలని డిమాండ్

ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్ర విమర్శలు చేశారు. మిగతా 2లో

### దేశంలో ఎక్కడా లేని విధంగా

## పెన్షన్లు అందిస్తున్నాం

**18 నెలల్లో పెన్షన్ల కోసం రూ.50 వేల కోట్ల ఖర్చు..**

**ఈ ఒక్కటి చాలు**

**గత పాలకుల విధ్వంసం, నిధుల మళ్లింపుపై విస్తృత చర్చ జరగాలి**

పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులతో సముచిత గౌరవం ఇస్తాం

18 నెలల తమ ప్రభుత్వ పాలనలో కేవలం పెన్షన్ల కోసమే రూ.50 వేల కోట్లు ఖర్చు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు.

ఆయన ఏలూరు జిల్లా ఉంగుటూరు మండల పరిధిలోని గోపీనాథపట్నంలో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.

ఉంగుటూరులో ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ ఎగ్జిబిషన్‌ను ఆయన సందర్శించి, ప్రజా వేదిక సభలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసి చూపించామన్నారు.

18 నెలల్లోనే పెన్షన్ల కోసం రూ.50 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు.

ఏపీ కంటే ధనిక రాష్ట్రాలు కూడా పెన్షన్ల కోసం ఇంతగా ఖర్చు చేయడం లేదన్నారు.

రాబోయే ఐదేళ్లలో రూ.1.65 లక్షల కోట్ల పెన్షన్లు ఇవ్వబోతున్నామని ప్రకటించారు.

ప్రతి వంద మందిలో 13 మందికి పెన్షన్లు ఇస్తున్నామని అన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు.

ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు.



కూటమి ప్రభుత్వ విధానం 'పొలిటికల్ గవర్నెన్స్' అని, సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా నేతలు, కార్యకర్తలు నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

18 నెలల తమ ప్రభుత్వ పాలనలో కేవలం పెన్షన్ల కోసమే రూ. 50 వేల కోట్లు ఖర్చు చేశామని సీఎం చంద్రబాబు అన్నారు. ఆయన ఏలూరు జిల్లా మిగతా 2లో

### ఏపీ యువత గొంతుక

## పార్లమెంట్లో వినిపిస్తాం



- ఏపీ యువత సలహాలను కోరిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు
- పార్లమెంట్లో ప్రస్తావించాల్సిన అంశాలను సూచించాలని విజ్ఞప్తి
- సామాజిక మాధ్యమాల ద్వారా తమ అభిప్రాయాలు చెప్పాలని పిలుపు
- భాగస్వామ్య ప్రజాస్వామ్యంలో యువతను భాగం చేయడమే లక్ష్యమన్న టీడీపీ మిగతా 2లో

## భారత్‌లో స్టార్‌లింక్ సేవల ప్రారంభానికి సర్వం సిద్ధం: ఎలాన్ మస్క్

తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ ఇన్వెస్టర్ నిఖిల్ కామత్‌తో 'పీపుల్ బై డబ్ల్యూటీఎఫ్' పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్టార్‌లింక్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 150 దేశాల్లో తన సేవలను అందిస్తోంది.భూమికి దగ్గరగా, సుమారు 550 కిలోమీటర్ల ఎత్తులో తిరిగే వేలాది ఉపగ్రహాల ద్వారా హై-స్పీడ్ ఇంటర్నెట్ అందిస్తామని మస్క్ వివరించారు. ఈ ఉపగ్రహాల మధ్య లేజర్ లింకులు ఉంటాయని, దీనివల్ల భూమిపై ఫైబర్ కేబుల్స్ దెబ్బతిన్నా ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలగదని చెప్పారు. సాధారణంగా 36,000 కిలోమీటర్ల ఎత్తులో ఉండే జియోస్టేషనరీ శాటిలైట్లతో పోలిస్తే, స్టార్‌లింక్ ఉపగ్రహాలు వేగవంతమైన కనెక్టివిటీని అందిస్తాయని ఆయన తెలిపారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు స్టార్‌లింక్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని మస్క్ అన్నారు. వరదలు, భూకంపాలు వంటి సమయాల్లో భూమిపై ఉన్న నెట్‌వర్క్ వ్యవస్థలు దెబ్బతిన్నా, స్టార్‌లింక్ శాటిలైట్లు పనిచేస్తూనే ఉంటాయని తెలిపారు.

## తుఫాన్ బీభత్సం.. 442మంది మృతి

చాలా చోట్ల పనిచేయడం లేదు.ఆగ్నేయాసియా ప్రాంతాన్ని తుఫానులు అతలాకుతలం చేస్తున్నాయి. భారీ తుఫానుల కారణంగా ఆ ప్రాంతంలోని పలు దేశాలలో వందల సంఖ్యలో ప్రజలు మృతిచెందగా వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. తుఫాన్ కారణంగా ఇండోనేషియాలో పలు భవనాలు నీట మునిగాయి. గాలి తీవ్రతకు కొండచరియలు విరిగిపడగా పలు ఇళ్లు కొట్టుకుపోయాయి. దీని కారణంగా వేల మంది నిరాశ్రయులయ్యారు. ఈ తుఫాన్ వల్ల తన సర్వస్వం కోల్పోయానని ఓ బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.మరోవైపు వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇండోనేషియా ప్రకృతి విపత్తు శాఖ తెలిపింది. తమ సహాయక బృందాలు ఇప్పటివరకూ వేల సంఖ్యలో ప్రజలను రక్షించాయని తెలిపారు. అయినప్పటికీ ఇంకా పెద్ద మొత్తంలో ప్రజలు నీటిలో చిక్కుకున్నారని తెలిపారు.

## ప్రకృతి సిద్ధ వ్యవసాయానికి రైతులు మొగ్గు చూపాలి

నిలిపారని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. 128 వ మన్ కీ బాత్ ముగిసిన తరువాత మాట్లాడుతూ అన్ని రంగాలు అభివృద్ధి చెందితేనే దేశ సమగ్ర అభివృద్ధి చెందుతుందని మోదీ బావించినట్లు తెలిపారు.వారు ఆశించినట్లు వ్యవసాయంలో మార్పు తీసుకొని వచ్చి అనారోగ్యం దరిచేరని విధంగా మన రైతులు పంటలు పండిస్తారని పేర్కొన్నారు. అన్ని రంగాల గురించి ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆయన పలు విషయాలను ప్రస్తావిస్తూ తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అన్ని రంగాల్లో ఉన్న నిష్ణాతులను దేశానికి పరిచయం చేస్తున్నారని, ఒకప్పుడు మన దేశంలో ఇంత ఎరువులు, క్రిమి సంహారకాల వాడకం ఉండేది కాదు. ప్రకృతి సిద్ధంగా వ్యవసాయం చేసేవారు.

## ప్రజాస్వామ్యయుతంగా జరగాల్సిన చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా

పార్లమెంటులో డ్రామాలు వద్దన్న ప్రధాని నరేంద్ర మోదీప్రజా సమస్యలపై చర్చ లేనప్పుడు పార్లమెంటు ఎందుకని ప్రియాంక ప్రశ్న.చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అని కౌంటర్.పార్లమెంటులో డ్రామాలొద్దన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యలపై స్పందించేందుకు లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నిరాకరించగా, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ప్రత్యేక సమగ్ర చట్ట సవరణ (ఎస్ఐఆర్), ఢిల్లీ కాలుష్యం వంటి తీవ్రమైన అంశాలను లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. ఇవి ప్రజాప్రయోజన అంశాలని ఆమె అన్నారు.

## ఏపీ యువత గొంతుక పార్లమెంట్లో వినిపిస్తాం

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆంధ్రప్రదేశ్ యువతకు పిలుపునిచ్చారు. రాష్ట్రం మరియు యువత భవిష్యత్తుకు సంబంధించిన కీలక అంశాలను పార్లమెంటులో ప్రస్తావించేందుకు, తమ అభిప్రాయాలు, సలహాలు తెలియజేయాలని ఆయన కోరారు.ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా ఒక పోస్ట్ చేశారు. "ప్రియమైన యువ మిత్రులారా, పార్లమెంట్ శీతాకాల సమావేశాలు మొదలవుతున్నాయి. టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా నేను, మా తోటి ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్లమెంటులో ఏయే అంశాలను ప్రస్తావిస్తే బాగుంటుందో మీ నుంచి తెలుసుకోవాలనుకుంటున్నాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.భాగస్వామ్య ప్రజాస్వామ్యాన్ని తెలుగుదేశం పార్టీ విశ్వసిస్తుందని, అందులో యువతను భాగస్వాములను చేయాలన్నదే తమ ఉద్దేశమని శ్రీకృష్ణదేవరాయలు స్పష్టం చేశారు. రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన సమస్యలను జాతీయ స్థాయిలో ప్రస్తావించడానికి అందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. తమ ఆలోచనలను కామెంట్ల రూపంలో తెలియజేయాలని ఆయన యువతను కోరారు. ప్రజా సమస్యలపై యువత అభిప్రాయాలను నేరుగా తెలుసుకుని, వాటిని పార్లమెంటులో వినిపించేందుకు టీడీపీ ఎంపీ చేసిన ఈ ప్రయత్నంపై పలువురు సానుకూలంగా స్పందిస్తున్నారు. ఈ ట్వీట్ ను మంత్రి నారా లోకేష్ రీట్వీట్ చేశారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కాబోతున్నాయి. మరోవైపు 15 రోజులు మాత్రమే సమావేశాలు నిర్వహించడంపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.ఒకట్ల జాతీయ భద్రత, ఢిల్లీ పేలుడు, విదేశాంగ విధానాలు, ఆర్థిక వ్యవహారాల భద్రత వంటి కీలక అంశాలపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. ఇక ఈ పార్లమెంట్ సమావేశాల సజావుగా సాగేందుకు ప్రతిపక్షాల సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం కోరింది. మొత్తం 14 బిల్లులను ప్రవేశపెట్టేందుకు నరేంద్ర మోదీ సర్కార్ సిద్ధమవుతోంది. అందులో అణుశక్తి రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని పెంచే అణుశక్తి బిల్లు-2025 ఉన్నత విద్యలో పర్యవేక్షణ కోసం ఉన్నత విద్యా కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు-2025 వంటి కీలక బిల్లులు ఉన్నాయి.ఈ క్రమంలోనే పార్లమెంట్ సమావేశాల వేళ టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ వేదికగా ఆసక్తికర ట్వీట్ చేశారు. 'ప్రియమైన ఆంధ్రప్రదేశ్ యువత, యువ మిత్రులారా.. రేపు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఈ సందర్భంగా మీ అందరి నుంచి నేను ఏమి వినాలనుకుంటున్నాను! నేను టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా, మా టీడీపీ ఎంపీలతో కలిసి పార్లమెంటులో ఏ అంశాలను బలంగా లేవనెత్తాలి..? ఈ రాష్ట్రం కోసం, మీ భవిష్యత్తు కోసం నిజమైన మార్పు తీసుకొచ్చే అంశాలు ఏమిటి అని మీరు భావిస్తున్నారో చెప్పండి.

## "సోమవారం పోలవారం" కాస్తా "సోమవారం సంతకు పోయింది"

రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలు పూర్తిగా పక్కదారి పట్టాయని, ప్రజా సమస్యలను గాలికొదిలేసిందని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు.గతంలో 'సోమవారం - పోలవారం' అనే నినాదం ఉండేదని, కానీ ఇప్పుడా 'సోమవారం' సంతకు పోయింది అంటూ శ్యామల ఎద్దేవా చేశారు. ప్రస్తుత ప్రభుత్వం 'మంగళవారం - అప్పుల వారం'గా మార్చేసిందని ఆమె తన పోస్టులో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, ప్రాజెక్టులపై కాకుండా అప్పులు చేయడంపైనే దృష్టి సారించిందని ఆమె ఆరోపించారు.త్వరలో పార్లమెంటు సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై కూటమి ఎంపీలు ఎలా స్పందిస్తారో చూడాలని శ్యామల అన్నారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించడం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వంటి అంశాలపై వారు పార్లమెంటులో పోరాడతారో లేదో తేలాలని సవాల్ విసిరారు. **#failedkutami**' అంటూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లను తన ట్వీట్ కు ట్యాగ్ చేశారు.

## రోగులకు అత్యవసర చికిత్స అందించే ప్రక్రియను వేగవంతం చేయాలి

గత కొద్ది రోజులుగా ఏపీలో వివిధ ప్రాంతాలను అనేక సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. అందులో గ్రామాల్లో డయేరియా కేసులు పెరగడం ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది.అధికారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ డయేరియా కేసులు ఏదో ఒక గ్రామంలో పెరుగుతూనే ఉన్నాయి. తాజాగా తాళ్లవలస గ్రామంలో డయేరియా వ్యాప్తి ఆందోళన కలిగించింది. ఈ ఘటనపై రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు వెంటనే స్పందించి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడారు. ఈ డయేరియా తీవ్రతపై ఆయన ఆరా తీశారు. తక్షణమే ఆ గ్రామాన్ని సందర్శించి, పరిస్థితిని సమీక్షించి, సమగ్ర నివేదిక అందించాలని వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు.మంత్రి ఆదేశాల మేరకు, గ్రామానికి వెంటనే వైద్య బృందాలను పంపించి, రోగులకు అత్యవసర చికిత్స అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులు చర్యలు చేపట్టారు. అంతేకాకుండా, బాధితులకు అవసరమైన మందుల సరఫరా, తాగునీటి నమూనాల పరీక్షలు నిర్వహించడం, గ్రామంలో శానిటేషన్ (పారిశుద్ధ్య) చర్యలను వెంటనే చేపట్టాలని మంత్రి సూచించారు. ఈ చర్యల ద్వారా డయేరియా వ్యాప్తిని అరికట్టి, బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కృషి చేస్తోంది.

## నిబంధనలకు విరుద్ధంగా సీఎం పర్యటన

గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కేంద్రాల్లో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ప్రభుత్వ సొమ్మును ఉపయోగించి సీఎం ప్రచార పర్యటనలు చేస్తున్నారని ఆమె ఆదివారం నాడు 'ఎక్స్' వేదికగా విమర్శించారు. పట్టణాల్లోని సీఎం సభలకు ప్రభుత్వ సొమ్ముతో గ్రామీణ ప్రాంత ప్రజలను తరలిస్తున్నారని ఆక్షేపించారు. ప్రజాధనాన్ని అక్రమంగా ఖర్చుచేస్తూ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని, తక్షణమే ఎన్నికల సంఘం ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై తెలంగాణ జాగృతి నేతలు ఆదివారం రాష్ట్ర ఎన్నికల సంఘానికి వినతిపత్రం సమర్పించారు. సీఎం రేవంత్ పర్యటనలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దు

ఈ క్రమంలోనే దేశ వ్యాప్తంగా జాతరకు లక్షల్లో భక్తులు తరలి రానున్న క్రమంలోనే చేపట్టిన అభివృద్ధి పనులు, మౌలిక సదపాయాలపై ఇవాళ జూబ్లీహిల్స్‌లో తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శ్రీనివాస రాజు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మేడారంలో నిర్మాణ పనులపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లా డుతూ.. సమ్మక్క, సారలమ్మ గద్దెల దగ్గరలో ఉన్న చెట్లను తొలగించవద్దని సూచించారు. పనుల నాణ్యతలో ఏమాత్రం రాజీ పడొద్దని తెలిపారు. నిర్మాణంలో చిన్న విమర్శలకు కూడా తావు ఇవ్వొద్దని తెలిపారు. గద్దెల సమీపంలో వరద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలి, అక్కడే నాలుగు వైపులా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. సమ్మక్క సారాలమ్మ గద్దెల ప్రాంగణం గ్రాండ్ లుక్ వచ్చేలా లైటింగ్ ఏర్పాట్లు.. ప్రధాన ఆలయం చుట్టూ పచ్చదనం అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు.సచివాలయంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించఅనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. విజన్ డాక్యుమెంట్ 2047లో విజన్, స్ట్రాటజీ.. రెండు ప్రధాన అంశాలు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి పారదర్శక పాలసీలు ఉండాలి.పాలసీలకు పెరాలసిస్ వస్తే పెట్టుబడులకు రక్షణ లేకుండా పోతుంది. ఐఎస్‌బీ, నీతి ఆయోగ్ సంస్థల సహకారంతోపాటు విజన్ డాక్యుమెంట్ తయారీలో లక్షలాది మందిని భాగస్వాములను చేస్తున్నాం. ఔటర్ రింగ్ రోడ్డు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టాం. నెట్ జీరో సిటీ, కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్‌ను మార్చాలి.కోర్ అర్బన్ రీజియన్‌ను సర్వీస్ సెక్టార్‌గా మారుస్తున్నాం. తెలంగాణ అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తాం. మా పోటీ ఏపీ, కర్ణాటక లాంటి పక్క రాష్ట్రాలతో కాదు.. చైనా, జపాన్, జర్మనీ, సింగపూర్, సౌత్ కొరియా లాంటి అభివృద్ధి చెందిన దేశాలతో అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణకు మరో 4 విమానాశ్రయాలు తీసుకొస్తున్నాం. వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండంలో ఎయిర్‌పోర్టులు ఏర్పాటు కానున్నాయి. హైదరాబాద్-మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం కేంద్రంతో అంగీకారం కుదిరింది. హైవేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తామని సీఎం రేవంత్ తెలిపారు.గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని తెలంగాణ భవిష్యత్తు కోసం పటిష్టమైన ప్రణాళికలు రూపొందించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సచివాలయంలో మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన 'విజన్ డాక్యుమెంట్ 2047' వివరాలను వెల్లడించారు. రాష్ట్రాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టేందుకు ఈ విజన్ డాక్యుమెంట్‌ను తయారు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి పారదర్శక విధానాలు అవసరమని, పాలసీలకు పెరాలసిస్ వస్తే పెట్టుబడులకు రక్షణ ఉండదని అన్నారు. ఐఎస్‌బీ, నీతి ఆయోగ్ వంటి సంస్థల సహకారంతో పాటు లక్షలాది మంది ప్రజల భాగస్వామ్యంతో ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నట్లు వివరించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థను సాధించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థకు తెలంగాణ 5 శాతం వాటాను అందిస్తోందని, దీనిని 10 శాతానికి పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు సీఎం చెప్పారు. వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండంలో కొత్తగా నాలుగు విమానాశ్రయాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. హైదరాబాద్-మచిలీపట్నం గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి కేంద్రం నుంచి అంగీకారం కుదిరిందని తెలిపారు. హైవేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల కనెక్టివిటీ ద్వారా రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు ఆకర్షిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆదాయం పెంచి, పేదలకు పంచే విధానంతో ముందుకు సాగుతామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అద్భుత పాలసీని జాతికి అంకితం చేస్తున్నామని ప్రకటించారు

# దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు అందిస్తున్నాం

ఉంగుటూరు మండల పరిధిలోని గోపీనాథపట్నంలో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.అనంతరం ఉంగుటూరులో ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ ఎగ్జిబిషన్‌ను ఆయన సందర్శించి, ప్రజా వేదిక సభలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసి చూపించామన్నారు. 18 నెలల్లోనే పెన్షన్ల కోసం రూ.50 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. ఏపీ కంటే ధనిక రాష్ట్రాలు కూడా పెన్షన్ల కోసం ఇంతగా ఖర్చు చేయడం లేదన్నారు. రాబోయే ఐదేళ్లలో రూ.1.65 లక్షల కోట్ల పెన్షన్లు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. ప్రతి వంద మందిలో 13 మందికి పెన్షన్లు ఇస్తున్నామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు.గ్రామ సభలు ఒక మార్పు తీసుకొచ్చేలా నిర్వహించాలన్నారు. ప్రజల ఆహారపు అలవాట్లలో అనేక మార్పులు వస్తున్నాయని, అందుకు అనుగుణంగా రైతులు డిమాండ్ ఆధారిత పంటలు పండించాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరిగితేనే భూముల ధరలు పెరుగుతాయని అన్నారు. హైదరాబాద్ డెవలప్ అయింది కాబట్టే అక్కడి భూముల ధరలు ఆటోమెటిక్‌గా పెరిగాయన్నారు. ఒకప్పుడు కోకాపేటలో రూ.10 వేలకు ఎకరం భూమి వచ్చేదని, ఇప్పుడు ఎకరం రూ.170 కోట్లకు పైనే పలుకుతోందని అన్నారు. ఏపీలో భవిష్యత్తులో అలాంటి రోజులు రాబోతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు.గంజాయిపై గత పాలకులు ఒక్కసారి కూడా సమీక్ష చేయలేదని, కఠినంగా వ్యవహరించలేదని సీఎం చంద్రబాబు అన్నారు. ఏలూరు జిల్లా పేదల సేవలో- ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.గంజాయి డాన్‌గా మారిన ఓ మహిళ కూడా ఇప్పుడు బయటకు వచ్చారని నెల్లూరు కామాక్షిని ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంత ప్రమాదకరమో ఈ ఘటన ఒక్కటే చాలని చెప్పారు. ప్రస్తుతం బాబాయిని గొడ్డలితో చంపి వేరే వారిపై నెపం నెట్టే నేరాలు ఉన్నాయన్నారు. మంచి సంకల్పంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.2047 స్వర్ణాంధ్ర ద్వారా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నమని తెలిపారు. తలసరి ఆదాయం రూ.3 లక్షల నుంచి రూ.58 లక్షలకు పెంచటమే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు కూటమి కృషి చేస్తుందని తెలిపారు. కొందరు నటనతో కష్టపడుతున్నట్టు కనిపిస్తారని, వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి, వారి మద్దతు కూడగట్టాలని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వ విధానం 'పొలిటికల్ గవర్నెన్సు' అని, సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా నేతలు, కార్యకర్తలు నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలని ఆయన స్పష్టం చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతల నుంచి బూత్ స్థాయి కార్యకర్తల వరకు అందరితో ఆయన ఆదివారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలపై డిసెంబర్ నెల క్యాలెండర్‌ను విడుదల చేశారు.పెన్షన్ల పంపిణీ కార్యక్రమంపై చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ప్రతినెలా 1వ తేదీన ఎలాంటి ఆటంకం లేకుండా పెన్షన్లు అందిస్తున్నాం. కేటగిరీల వారీగా రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. వృద్ధులకు ఏటా రూ.48 వేలు, డయాలసిస్ రోగులకు రూ.1.20 లక్షలు, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి రూ.1.80 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందుతోంది. ఇప్పటివరకు కేవలం పెన్షన్ల కోసమే రూ.50,763 కోట్లు ఖర్చు చేశాం. ఇది దేశంలోనే అతిపెద్ద నగదు బదిలీ (డీబీటీ) కార్యక్రమం. గత 17 నెలలుగా నేనూ స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాను. ఇంత మంచి చేస్తుంటే, చేసిన మంచిని వివరంగా చెబితే ప్రజలు ఇక కూటమితోనే ఉంటారు... ఇతర పార్టీల వైపు చూడనే చూడరు" అని ఆయన స్పష్టం చేశారు.పార్టీ కోసం త్యాగాలు చేసిన కార్యకర్తలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. "పార్టీనే సర్వస్వంగా భావించి ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన కార్యకర్తలు ఎందరో ఉన్నారు. వారి సేవలను గుర్తిస్తున్నాం. పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవిస్తాం. కార్యకర్తల మనోభీష్టం మేరకే నాయకత్వం ముందుకు వెళుతుంది. మనకున్న 12 లక్షల మంది కుటుంబ సాధికార సారథులు, 46 వేల బూత్ కమిటీలు ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని ఆయన పిలుపునిచ్చారు.గత ప్రభుత్వ వైఫల్యాలను, విధ్వంసాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. "గత పాలకుల విధ్వంసం వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. రాజకీయ కక్షతో నీరు-చెట్టు, ఉపాధి హామీ బిల్లులను కూడా నిలిపేశారు. మేం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులను మంజూరు చేయించాం. ఇళ్ల పథకంలోనూ నిధులు దారి మళ్లించారు. వారి తప్పులను సరిదిద్దుతూ, ఉగాది నాటికి మరో 5 లక్షల ఇళ్లను పేదలకు అందిస్తాం. అర్హులైన ప్రతి పేదవాడికీ సొంతింటి కలను నెరవేర్చడమే మా లక్ష్యం. ఈ విధ్వంసంపై ప్రజల్లో ఇంకా చర్చ జరగాలి" అని అన్నారు.డిసెంబర్ 3న రైతు సేవా కేంద్రాల్లో వర్క్‌షాప్‌లు, 5వ తేదీన జరిగే మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని ప్రభుత్వ విధానాలను వివరించాలని ఆదేశించారు. కొన్నిచోట్ల అనర్హులు పెన్షన్లు పొందుతున్నారని, అయితే అర్హులైన ఒక్కరికి కూడా అన్యాయం జరగదని, పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సోమవారం జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని చంద్రబాబు కోరారు.కాంగ్రెస్ పార్టీ సొంతానికి తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెడతామంటే ఒప్పుకునేది లేదని, ప్రజల తరపున బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు.

# ఓపెన్ ఆక్షన్ లేకుండానే నచ్చిన వారికి ఇష్టారాజ్యంగా కేటాయింపులు

కేటాయింపులు చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ నాయకుడు, శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. రియల్ ఎస్టేట్ సంస్థలకు మాత్రం ఎకరం 99 పైసలు, రూ.100కే కట్టబెడుతూ భూ దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వంలో గుడ్ గవర్నెన్స్ అర్థమే మార్చేశారని, ఏ కార్యాలయానికి వెళ్లినా లంచం లేకుండా పని జరగడం లేదన్నారు. ఈ అవినీతి వెనుక అధికార పార్టీ నేతల లావాదేవీలే కారణమన్నారు. ఆదివారం ఆయన విశాఖ లాసన్స్‌బే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.భూ కేటాయింపులకు సంబంధించి ప్రభుత్వం తాజాగా రెండు జీవోలు జారీ చేయడంపై స్పందిస్తూ.. రహస్యంగా ఒప్పందాలు చేసుకుని, కోట్ల విలువైన భూములను పప్పుబెల్లాల్లా కేటాయిస్తుండటం దారుణం అని మండిపడ్డారు. గిరిజన ప్రాంతాల పిల్లలకు సరైన పౌష్టికాహారం ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. గిరిజన బాలింత మహిళలకు కనీస సౌకర్యాలు కల్పించిన పాపాన పోలేదన్నారు. సంక్షేమ హాస్టళ్లను పూర్తిగా గాలికొదిలేశారని.. పిల్లలు కలుషి త ఆహారం తిని అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ పథకాలకు పేర్లు మార్చడం తప్ప ఈ ప్రభుత్వం కొత్తగా చేసిందేమీలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణ ఘనత ముమ్మాటికీ వైఎస్సార్‌సీపీదే అని, వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలోనే అన్ని అనుమతులతో విమానాశ్రయ నిర్మాణ పనులు ప్రారంభించామని స్పష్టం చేశారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవం రోజున మండలి విపక్ష నేతకు ఆహ్వానం లేకుండా చేసి, ఈ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడిచిందని ఆక్షేపించారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో రైతులు, రైతు కూలీల పరిస్థితి అత్యంత దుర్భరంగా మారిందని, సాగు రంగం తీవ్ర సంక్షోభంలో పడిందని, ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లేదన్నారు. మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలును మార్క్ ఫెడ్ ద్వారా ఎందుకు ఏర్పాటు చేయడం లేదని నిలదీశారు.'ఉపాధి' కూడా నీరుగారిపోయిందని చెప్పారు. భూసేకరణ పేరుతో అమరావతిలో జరుగుతున్న భూ దోపిడీ సహా అన్నీ త్వరలోనే ప్రజలకు అర్థమవుతాయని స్పష్టం చేశారు. భూ సేకరణపై అమరావతి రైతుల విధానమే తమ విధానం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, కాకినాడ పార్లమెంట్ పరిశీలకులు సూర్యనారాయణ రాజు, వైఎస్సార్‌సీపీ నేత మూగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుకొండల వాడి దగ్గర ఎవరు తప్పు చేసినా శిక్ష తప్పదు

రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. తిరుపతిలో ఎన్టీఆర్ వృద్ధాప్య పింఛన్ల పంపిణీలో మంత్రి పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పరకామణి చోరీ అంశాన్ని ప్రస్తావించారు. తప్పు చేసిన వారు ఎవరూ తప్పించుకోలేరని స్పష్టం చేశారు. దొంగతనం చేసిన వ్యక్తితో రాజీకిపోవడం చరిత్రలో జరగని, వినని విషయమన్నారు.విచారణ పట్ల వ్యంగ్యంగా మాట్లాడే అర్హత భూమన కరుణాకర్ రెడ్డికి లేదని అన్నారు. అన్ని అబద్ధాలు చెప్పి, భక్తుల మనోభావాలు దెబ్బతీశారని మండిపడ్డారు. సూత్రధారి, పాత్రధారి ఆయనే కాబట్టి వ్యంగ్యంగా మాట్లాడుతారని వ్యాఖ్యలు చేశారు. రేణిగుంట సబ్ రిజిస్ట్రర్ నియామకంలో ఆనంద్ రెడ్డి కోర్టును ఆశ్రయించారని.. ఆ వ్యవహారంలో తప్పు ఉంటే ఐజీ, డిఐజి చర్యలు తీసుకుంటారని తెలిపారు. కల్తీ నెయ్యి, పరకామణిలో తప్పులు చేశామని ఒప్పుకుంటూనే, తాము చేయలేదని, ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారని అన్నారు. ఏడుకొండల వాడి దగ్గర ఎవరు తప్పు చేసిన శిక్ష అనుభవించక తప్పదని మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు.ఏడుకొండల వాడి దగ్గర ఎవరు తప్పు చేసినా శిక్ష తప్పదని మంత్రి అనగాని సత్య ప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం తిరుపతిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి అనగాని పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరకామణి చోరీ కేసులో సీఐడీ అధికారుల గడువు రేపటితో పూర్తి అవుతున్న నేపథ్యంలో నిందితులు ఎవరనేది బయటపడుతుందని అని మంత్రి చెప్పారు. పరకామణి కేసులో తప్పు చేసినవారు తప్పించుకోలేరని, దొంగతనం చేసిన వ్యక్తితో రాజీ చేసుకోవడం చరిత్రలో జరగని, వినని విషయం అని తెలిపారు. విచారణ గురించి వ్యంగ్యంగా మాట్లాడే అర్హత భూమన కరుణాకర్ రెడ్డికి లేదన్నారు. అన్ని అబద్ధాలు చెప్పి, భక్తుల మనోభావాలు దెబ్బ తీశారని ఆరోపించారు. సూత్రదారి, పాత్రధారి ఆయనే కాబట్టి వ్యంగ్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.రేణిగుంట సబ్ రిజిస్ట్రర్ నియామకంలో ఆనంద్ రెడ్డి కోర్టును ఆశ్రయించారని, ఆ వ్యవహారంలో తప్పు ఉంటే ఐజీ, డీఐజీ చర్యలు తీసుకుంటారని అన్నారు. కల్తీ నెయ్యి, పరకామణి చోరీ కేసుల్లో తప్పులు చేశామని ఒప్పుకుంటూనే, తాము చేయలేదని, ఒకరిపై మరొకరు నిందలు వేసుకుంటున్నారని విమర్శించారు. ఇక, జిల్లాలో 2 లక్షల పది వేల మందికి రూ.113 కోట్ల పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. 17 నెలల్లో రూ. 51 వేల కోట్లు పెన్షన్స్ అందించామని స్పష్టం చేశారు. తిరుపతిని అభివృద్ధి చేయడం కోసం సీఎం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తిరుపతిని ఎకో సిస్టం టౌన్ షిప్‌గా, న్యూ కన్వెన్షన్‌గా, టూరిజం హబ్‌గా కూడా అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకొచ్చారు.పార్లమెంట్ శీతాకాల సమావేశాల వేళ తొలి రోజుకు ఆయన లోకసభకు హాజరవుతూ మీడియాతో మాట్లాడారు.ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలని అన్నారు. చట్టసభల్లో సమయానికి చర్చలు తప్పనిసరి అని తెలిపారు. దేశ ప్రగతి కోసం పార్లమెంటులో అధికార, విపక్ష సభ్యుల సాక్షిగా మంచి చర్చలు కొనసాగాలని పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం దేశం ముందుడుగు వేస్తోందని కామెంట్ చేశారు.దేశాభివృద్ధి కోసం విపక్షాలు కూడా తమతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. బిహార్‌లో రికార్డు ఓటింగ్ జరిగిందని తెలిపారు. ఆ ఎన్నికల్లో మహిళల ఓటింగ్ శాతం పెరగడం సంతోషకరమని ప్రధాని అన్నారు. ఈ సారి పార్లమెంట్ సీజన్ కూడా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు బాటలు పరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు కూడా తమ ఓటమిని పక్కనపెట్టాలని.. పార్లమెంట్‌లో డ్రామాలు చేయొద్దని అజెండాపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. మళ్లీ గెలవాలంటే ఎలా ప్రణాళికలు రూపొందించుకోవాలో కావాలంటే చిట్కాలు ఇస్తానంటూ విపక్షాలపై ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలనే సభలో లేవనెత్తాలని విజ్ఞప్తి చేశారు. తొలిసారి ఎంపీలుగా ఎన్నికైన వారికి సభలో మాట్లాడేందుకు అవకాశాలు ఇవ్వాలని ప్రధాని మోడీ అన్నారు.

# వీరన్నది ఆత్మహత్య కాదు.. ప్రభుత్వ హత్యే

దీర్ఘకాలిక పంటలకు నగదు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. సోయా, మక్క పంటలను కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు వేస్తామని చెప్పి, 48 రోజులు గడిచినా రైతుల ఖాతాల్లో జమ చేయలేదని విమర్శించారు. గత యాసంగికి సంబంధించిన రూ.1,150 కోట్ల సన్న వడ్ల బోనస్‌ను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.సంగారెడ్డి జిల్లాపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను ఈ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టుల పనులు వెంటనే ప్రారంభించకపోతే, త్వరలోనే తాను పాదయాత్ర చేపడతానని హెచ్చ రించారు. నారాయణఖేడ్‌లో 8 కొత్త చెరువులకు భూసేకరణ పూర్తయినా పనులు మొదలుపెట్టలేదని, దీనిపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానం చెప్పాలని కోరారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అనంతసాగర్, సిర్గాపూర్‌లలో జరిగిన మల్లన్న జాతర ఉత్సవాల్లో పాల్గొన్న సందర్భంగా హరీశ్‌రావు ఈ వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో కౌలు రైతు బానోతు వీరన్న ఆత్మహత్య అత్యంత బాధాకరమని, అది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు.ఈ రోజు సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్విట్టర్ వేదికగా ఆయన రైతు వీరన్న ఆత్మహత్యపై స్పందించారు. పురుగుల మందు తాగుతూ.. పండించిన పంటకు ధర రాక, అప్పులు తీర్చే దారిలేక చనిపోతున్నానని వీరన్న తీసుకున్న సెల్ఫీ వీడియో కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి చేసిన మోసాలకు నిదర్శనమని అన్నారు. వీరన్నది ఆత్మహత్య కాదని.. ప్రభుత్వం చేసిన హత్యేనని కామెంట్ చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయని ఫలితంగా బతుకులు భారమై రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందు కౌలు రైతులకు ఏడాదికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామని బాండ్లు రాసిచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక మోసం చేయడం దుర్మార్గమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.పండించిన పంటను కొనే దిక్కు లేక, మద్దతు ధర రాక, దళారుల దోపిడీకి రైతులు బలవుతున్నారని హరీశ్ రావు ఆక్షేపించారు. సెల్ఫీ వీడియోలో వీరన్న చెప్పిన మాటలకైనా ఈ ప్రభుత్వానికి చలనం వస్తుందా..? ఇచ్చిన హామీ ప్రకారం కౌలు రైతులకు ఎప్పుడు రైతు భరోసా ఇస్తారు.. మీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇంకెంత మంది రైతులను బలి తీసుకుంటారని ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి రేపు ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు బానోతు వీరన్న కుటుంబాన్ని పరామర్శించాలని, ఆ కుటుంబానికి వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులెవరూ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని చేతులు జోడించి విన్నవించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా పోరాటం చేద్దామని, అందరికీ అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందన్నారు. వచ్చేది కేసీఆర్ గారి ప్రభుత్వమేనని.. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని.. అధైర్యపడొద్దంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు.

# ఉచిత అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన.. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ఈవారందాత స్వర్గీయ కానుకొలను సూర్యారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు రాజు ఆర్థిక సహాయంతో అన్న క్యాంటీన్ నిర్వహణ



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆశీస్సులతో దాతల సహకారంతో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈసోమవారం ఆర్థిక సహాయం అందించిన దాత గండేపల్లి మండలం ఎన్ టి రాజా పురం గ్రామానికి చెందిన స్వర్గీయ కానుకొలను సూర్యారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు రాజు ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఉచిత అన్నా క్యాంటీన్ కు ముఖ్యఅతిథిగాజగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు.అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ అన్న క్యాంటీన్ పరిశీలించారు. ఈ సందర్భంగా గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో పేదల ఆకలి తీర్చేందుకే జగ్గంపేటలో దాతల సహకారంతో నాలుగున్నర సంవత్సరాలుగా ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ భవనం పూర్తయిందని అతితొందరలోనే అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని అన్నారు. ఈ వారం కానుకొలను రాజు ఆర్థిక సహాయంతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, రేఖ బుల్లి రాజు, పీలా మహేష్, కానుకొలను వీర వెంకట సత్యనారాయణ, సానిపీని విశ్వేశ్వరరావు,సానిపీని వీర్రాజు చౌదరి, బొల్లిన వాసు, కాటేపల్లి శివ, పెద్దకాపు, సూరిబాబు, వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పింఛన్లుఅందించడంలో కూటమి ప్రభుత్వం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది.

రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు



**కాకినాడ జిల్లా గండేపల్లి డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి తమ ప్రభుత్వం పింఛన్లు ఇస్తుందనిఅర్హులందరికీపింఛన్లుఅందించడంలో కూటమి ప్రభుత్వం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది అని రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు అన్నారు. గండేపల్లి మండలం సింగరం పాలెం గ్రామంలో సోమవారం ఉదయం నుండి పంచాయతీ అధికారులతో కలిసిఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మోహనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందచేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతినెలా ఒకటో తేదీ సాయంత్రానికి దాదాపు లబ్ధిదారులందరికీ పింఛన్లు అందజేస్తున్నట్లు వివరించారు. ఒకటో తేదీ సెలవు వస్తే ఒకరోజు ముందుగానే పింఛన్లు ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని అర్హులందరికీ పింఛన్లు ఇస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అక్కిన సుదర్శన్ రావు, బోళ్ల సతీష్, ఏ నాగేశ్వరరావు, ఏ బుల్లి దొర, ఎన్ కొండ, ఎన్ బాబ్జి, సచివాలయ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్, పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటలు కోతలను దిత్వా తుఫాను తగ్గేవరకు కోయకూడదు




**యర్రగొండపాలెం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** దిత్వా తుఫాను నేపథ్యంలో వివిధ పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు ఎర్రగొండపాలెం మండల వ్యవసాయ అధికారి కె నీరజ దిత్వ తుఫాను ప్రభావ నేపథ్యంలో తమ్మడపల్లి గ్రామంలో కల్లాలలో ఆరబెట్టిన మొక్కజొన్న పరిశీలించడం జరిగింది. ఈ నేపథ్యంలో రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. ప్రస్తుతం మొక్కజొన్న పంట శాకీయ దశ నుండి కోత దశలో ఉంది. కోత దశలో ఉన్న మొక్కజొన్న పంటను కోతలను తుఫాను ప్రభావం తగ్గేవరకు వాయిదా వేయాలని సూచించారు. కల్లాలలో ఆరబెట్టిన మొక్కజొన్న విత్తనాలను తడవకుండా పట్టలతో కప్పుకోవాలని సూచించారు. కోసిన మొక్కజొన్న కండెలను ఎత్తయిన ప్రదేశాలలో ఆరబెట్టాలి అని తెలిపారు. ప్రస్తుతం కంది పంట పూత దశలో ఉంది. ఈ తుఫాను వలన పురుగులు మరియు తెగుళు ఆశించే అవకాశం ఉంది. ముంపునకు గురైన పొలాలలో మురుగునీరు వీలైనంత త్వరగా తొలగించాలి. అనంతరం పురుగుమందులు మరియు తెగులు మందులు పిచికారి చేసుకోవాలి. మినుము పంట శాకీయ దశలో ఉంది. ఇనుప దాతులోపం కనిపించే అవకాశం ఉంది కావున దీని నివారణకు అన్నభేది 50 గ్రాములు నిమ్మ ఉప్పు ఐదు గ్రాములు యూరియా 150 గ్రాములు 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసినట్లయితే పంట సమర్థవంతంగా కోలుకోవడానికి దోహదపడుతుంది. రైతు సోదరులందరూ అధిక వర్షపాతం వలన ఏదైనా పంట నష్టం సంభవిస్తే వెంటనే మీ సమీప రైతు సేవా కేంద్ర సిబ్బందికి తెలియచేయవలసినదిగా కోరుతున్నాము అని తెలియజేశారు.

# 24వ వార్డులో పింఛన్‌ల పంపిణీ ప్రారంభం...

కౌన్సిలర్ చాంద్ బాషా ఇంటింటికీ పింఛన్ సేవలు..



**నందికొట్కూర్ డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని 24వ వార్డులో సోమవారం పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ చాంద్ బాషా పాల్గొని పింఛన్ దారులకు పింఛన్‌లు అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ చాంద్ బాషా మాట్లాడుతూఎన్టీఆర్ భరోసా పింఛన్‌లను సచివాలయ సిబ్బంది పింఛన్ దారుల ఇళ్ల వద్దకే చేరుకుని అందిస్తున్నారని, ఎన్టీఆర్ భరోసా పింఛన్ పేదలకు ఓ వరం లాంటిదని తెలిపారు. ప్రభుత్వం ప్రజలు ఇబ్బందులు పడకుండా ఇంటి వద్దకే సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

# పేదలకు భరోసా కల్పించేలా పింఛన్ల పంపిణీ.ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**ఆలమూరు, డిసెంబర్ 1(అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమానికి తొలి ప్రాధాన్యత లభిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. పొద్దు పొడవకముందే ప్రతీ నెలా మొదటి రోజునే అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లతో నిరుపేదల జీవితాలకు భద్రత, భరోసా లభిస్తుందన్నారు. సోమవారం కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వయంగా లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. నియోజకవర్గంలో 52 వితంతు నూతన పింఛన్లు మంజూరు అయ్యాయన్నారు. ఆత్రేయపురం మండలంలో 09, రావులపాలెం మండలంలో 13, కొత్తపేట మండలంలో 14, ఆలమూరు మండలంలో 16 మొత్తం 52 మంది లబ్ధిదారులకు డిసెంబర్ నుంచి పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో మొత్తం 42,257 మందికి ప్రభుత్వం పింఛన్లు అందిస్తుందని ఆయన తెలిపారు.మొత్తం నియోజకవర్గానికి సంబంధించి రూ.18.43 కోట్ల రూపాయలు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు డిసి చైర్మన్ మెర్లగోపాలస్వామి, ఆలమూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఈదల సత్తిబాబు,ఆలమూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య, ఆలమూరు మండలం బిజేపీ అధ్యక్షుడు సుంకర శ్రీరాములు, ఆలమూరు ఎంపీడీవో ఏ రాజు, ఎస్సై జి నరేష్,బళ్ల హారికృష్ణ, నాగి రెడ్డి స్వామి, జాంపోలు వెంకట్రావు,నైనాల శ్రీ రామచంద్రమూర్తి,సుంకర సోమేశ్వరరావు,ఆకుల అన్నవరం,నాగిరెడ్డి వెంకట రత్నం, మద్ది సతీష్,అనుసూరి ఆంజనేయులు, సోము శ్రీనివాసు, వెన్న భీమశంకరం,పంచాయితీ సెక్రెటరీ ఆర్ వెంకటలక్ష్మి దేవి,కూటమి పార్టీల కార్యకర్తలు, పంచాయితీ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్ల రూపంలో రూ.55వేల కోట్లు అందించి చంద్రబాబు చరిత్ర సృష్టించారు : ప్రత్తిపాటి

ప్రతి ఇంటికి పెద్దకొడుకుగా ఉంటానన్న మాట నిలబెట్టుకున్న ప్రజానాయకుడు చంద్రబాబు

మేనిఫెస్టో హామీల అమల్లో కూటమిప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది

రాష్ట్రంలో 1.40 కోట్ల కుటుంబాలుంటే 67 లక్షల కుటుంబాలకు చంద్రబాబు పింఛన్లు అందిస్తున్నారు

మనసులేని నాయకుడు జగన్ పింఛన్లలో కమీషన్ రాదనే రూ.1000 ని నాలుగేళ్లు పెంచాడు.

రాష్ట్రవ్యాప్తంగా రూ.55వేల కోట్లు, నియోజకవర్గంలో రూ.15.82 కోట్లు పేదలకు అందించాం

కూటమి నాయకులతో పేదల సేవలో పాల్గొని ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించిన అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** సామాజిక పింఛన్ల పంపిణీలో భాగంగా రూ.55 వేలకోట్ల సాయం పేదలకు అందించడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు రికార్డు సృష్టించాడని, పేదల పక్షపాత ప్రభుత్వం పనితీరు ఎలా ఉంటుందో దేశానికి చూపించాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.పేదల సేవలో భాగంగా సోమవారం ఆయన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. పట్టణంలోని 30, 31 వార్డులతో పాటు చిలకలూరిపేట మండలం రాజాపేట, నాదెండ్ల మండలం మల్లయ్యపాలెం, యడ్లపాడు మండలం కారుచోల గ్రామాల్లో పర్యటించిన ప్రత్తిపాటి.. తొలుత అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రాజాపేట గ్రామంలో రూ.9.80 లక్షలతో నిర్మించనున్న ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణపనులకు, కారుచోల గ్రామంలో రూ.6 లక్షలతో చేపట్టిన ప్రాథమిక పాఠశాల భవనం మరమ్మతుల పనులకు శంకుస్థాపన చేశారు. తరువాత పేదల ఇళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి.. లబ్ధిదారులకు పింఛన్లు అందించి ప్రభుత్వ పథకాలపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం పలుచోట్ల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తొలుత పింఛన్ల అందించిన అనంతరం పట్టణంలో మీడియాతో మాట్లాడారు.

మేనిఫెస్టో అమల్లో చంద్రబాబు దేశానికే ఆదర్శంగా నిలిపారు

పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లు పట్టువదలని విక్రమార్కుల్లా పనిచేస్తున్నారని, విశాఖ సీఐఐ సమ్మిట్ ద్వారా ఆకర్షించిన రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో కలిగే ప్రయోజనాల్ని ప్రజలకు అందించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రతి ఇంటికి పెద్దకొడుకుగా అండగా ఉంటానన్న హామీని చంద్రబాబు నిలబెట్టుకున్నారని, మేనిఫెస్టో హామీల అమల్లో కూటమిప్రభుత్వాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారని ఈ సందర్భంగా ప్రత్తిపాటి తెలిపారు.. రాష్ట్రంలో 1.40 కోట్ల కుటుంబాలుంటే 67 లక్షల కుటుంబాలకు చంద్రబాబు పింఛన్లు అందిస్తున్నారన్నారు. దేశంలో 28 రాష్ట్రాలుంటే 25 రాష్ట్రాలు రూ.1000 లోపు మాత్రమే పింఛన్లు అందిస్తున్నాయన్నారు.

**25 రాష్ట్రాల్లో రూ.1000 లోపే సామాజికపింఛన్లు.**

దేశంలో 25 రాష్ట్రాల్లో మాత్రమే రూ.1000 లోపు మాత్రమే పింఛన్లు ఇస్తున్నట్టు చెప్పిన ప్రత్తిపాటి. ఒక్క ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే చంద్రబాబు ప్రభుత్వం పేదలకు రూ.4 వేలకు పైబడి పింఛన్ అందిస్తోందన్నారు. దివ్యాంగులు, వృద్ధులు, వివిధ రకాల వ్యాధిగ్రస్తులకు రూ.15 వేలకు పింఛన్లు మంజూరు చేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయన్న ప్రత్తిపాటి.. తమ వద్ద డబ్బులుంటేనే ప్రజల కొనుగోలు శక్తి పెరిగి.. వివిధ మార్గాల్లో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందన్నారు. ఈ నెల పంపిణీతో ప్రభుత్వం రూ. 55వేల కోట్లను పింఛన్ల రూపంలో పేదలకు అందించి చరిత్ర సృష్టించిందన్నారు.

**జగన్ పింఛన్ల చెల్లింపులో పేదలకు అన్యాయం చేశాడు...**

మనసులేని నాయకుడు, పేదలకు మంచి చేయడానికి మనసొప్పని నాయకుడు గనుకే జగన్ పింఛన్ల పంపిణీలో ప్రజలకు తీవ్ర అన్యాయం చేశాడని ప్రత్తిపాటి చెప్పారు. తనకు కమీషన్ రాదనే రూ.1000 పింఛన్ పంపిణీని రూ.250 చొప్పున పెంచి నాలుగేళ్లు సాగదీశాడన్నారు. పింఛన్ల పంపిణీలో తన జేబు నిండదనే.. జగన్ పేదల సంక్షేమం అమల్లో పూర్తి దుర్బుద్ధి.. దురాలోచనతో వ్యవహరించాడని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు. చంద్రబాబు మాటకు కట్టుబడితే జగన్ తన హామీల్ని విస్మరించి రాష్ట్రానికి, ప్రజలకు చెప్పలేని ద్రోహం చేశాడన్నారు. జగన్ కు సాధ్యం కాని వాటిని చంద్రబాబు కేవలం 17 నెలల్లోనే చేసి చూపించాడని, అధికారంలోకి రాకముందే జగన్ హయాంలోని 3 నెలలకు కలిపి ఒకేసాని పింఛన్లసొమ్ము పేదలకు అందించి వారి ముఖాల్లో వెలుగులు నింపాడన్నారు.

**ఒక్కరోజే రూ.15.82 కోట్లు పేదలకు అందించాం.**

కూటమిప్రభుత్వ అండతో నియోజకవర్గంలోని పేదలు, ముఖ్యంగా పింఛన్ లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని, వారి ముఖాల్లో ఆ వెలుగులు చూడటం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు రేయిం బవళ్లు రాష్ట్రం..ప్రజల గురించే ఆలోచిస్తున్నాడని ప్రత్తిపాటి చెప్పారు. సోమవారం ఒక్కరోజే నియోజకవర్గ వ్యాప్తంగా రూ.15.82,27,000లు (రూ.16కోట్లు) పింఛన్ల రూపంలో పేదలకు అందచేశామన్నారు. ముందుగా పట్టణం లో 11,044 మందికి రూ.4.78 కోట్లు, యడ్లపాడు మండలంలో 7,786 మంది లబ్ధిదారులకు రూ.3,34,78,000లు, చిలకలూరిపేట మండలంలో 8,428 మందికి రూ.3,64,14,500లు, నాదెండ్ల మండలంలో 9,367 మంది అర్హులకు రూ.4,05,34,500లు అందించినట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**కూటమి ప్రభుత్వాన్ని రాష్ట్రప్రజలు చిరకాలం ఆదరించాలి : తోట రాజా రమేష్**

కూటమి ప్రభుత్వాన్ని రాష్ట్రప్రజలు చిరకాలం ఆదరించాలని, అప్పుడే వారి ఆశలు..ఆకాంక్షలు నెరవేరుతాయని, దేశంలో ఎన్నడూ లేని విధంగా కూటమిప్రభుత్వం పేదలకోసం రూ.50వేల కోట్లకు పైగా పింఛన్ల రూపంలో ఇవ్వడం గర్వించాల్సిన అంశమని నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ తోట రాజా రమేష్ అన్నారు. మనసున్న నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అమలుచేస్తున్న పథకాలు, రాష్ట్ర అభివృద్ధికోసం పడుతున్న కష్టానికి కేంద్రప్రభుత్వ సహకారాలు ఉండటంపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో గానీ, ప్రజలకు అండగా నిలవడంలో గానీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పనితీరుపై ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని రమేష్ తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, బీజేపీ నాయకులు శివనాగేశ్వరరావు, టీడీపీ జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు కందిమల్ల రఘురామారావు , మద్దినేని సుబ్బారావు, మద్దిబోయిన శివ, షేక్ మస్తాన్ వలి, ముల్లా కరీముల్లా, గంజి శ్రీనివాసరావు, పోపూరి వెంకయ్య, మద్దూరి శ్రీనివాస రెడ్డి, వార్డు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, ఎంపీడీవోలు, ఎమ్మార్వో లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భరోసా కల్పించేలా పింఛన్ల పంపిణీ...



కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యం...

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ....



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమానికి తొలి ప్రాధాన్యత లభిస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. పొద్దు పొడవకముందే ప్రతీ నెలా మొదటి రోజునే అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లతో నిరుపేదల జీవితాలకు భద్రత, భరోసా లభిస్తుందన్నారు. సోమవారం జగ్గంపేట మండలం మల్లిసాల లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్వయంగా లబ్ధిదారులకు ఇళ్లకు వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 మాసాల కూటమి ప్రభుత్వ పాలనలో 50వేల కోట్ల రూపాయలు ఒక్క పెన్షన్ల మీద ఖర్చుపెట్టిందని ప్రజల్లో ఉండి ప్రజలకు సేవ చేయాలనే నాయకత్వం లో పనిచేస్తున్న చిత్తశుద్ధి ప్రభుత్వం ఇది అని ఆయన అన్నారు. అదేవిధంగా మల్లిసాల గ్రామంలో 500 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పెట్టి 5000 మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి సింగపూర్ నుండి ప్రవాస భారతీయులు వస్తున్నారని, అదేవిధంగా భూపతిపాలెంలో ఎడ్యుకేషనల్ హబ్ పెట్టి ఈ ప్రాంత వాసులకు అన్ని రకాల విద్యను ఒకే చోట అందుబాటులోకి తేవాలని ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఎవరైనా పెన్షన్లు పంపిణీ చేసేటప్పుడు పంచాయతీలో ఇంటి పన్ను కట్టాలి, నీటి పన్ను కట్టాలి అని లబ్ధిదారులు వద్ద డబ్బులు వసూలు చేస్తే వారిపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, సర్పంచ్ సర్వసిద్ధి నూక రత్నం లక్ష్మణరావు, దాసరి సీతారామకృష్ణ, ముంద్రు ఎర్రబాబు, పల్లికొండ భద్రం, కానవరెడ్డి సూర్య కుమారి రామకృష్ణ, ఎండిఓ చంద్రశేఖర్, రేఖ బుల్లి రాజు, సియాధుల పెద్దకాపు, సర్వసిద్ధి రాము, మిరియాల సత్యనారాయణ, గుమ్మల్ల అనంతలక్ష్మి, ఇంజరపు దుర్గబాబు, జొన్నాడ వీరబాబు, సియాధుల శివ, తోగరు యేసు, బొమ్మిడి చక్రం, తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంపల్లిలో వరి కోత ప్రారంభించిన రైతులు

వరి రైతులకు దిత్వ తుఫాన్ హెచ్చరికలపై రైతులకు సలహాలు సూచనలు చేసిన వ్యవసాయ అధికారి తాసిల్దార్



**త్రిపురాంతకం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం, వెల్లంపల్లి గ్రామంలో రైతులు సుమారు 20 నుంచి 30 ఎకరాలు వరి పంట కోత మొదలు పెట్టడం జరిగింది. ఆ రైతులందరినీ స్వయంగా మండల వ్యవసాయ అధికారి మరియు తహసీల్దార్ గారు కలిసి రైతులతో మాట్లాడటం జరిగింది .దిత్వ తుఫాన్ హెచ్చరిక లు కారణంగా రైతులను కోత కోయడం 5 రోజులు పాటు వాయిదా వేసుకోమని చెప్పిన గాని, పంటని ఎందుకు ఇంత తొందరగా కోస్తున్నారని ప్రశ్నించగా తుఫాన్ హెచ్చరికలు ఉన్నందున భయాందోళనకు గురై పంట కోత మొదట ముందుగానే మొదలు పెట్టామని అలా పెట్టకపోతే పూర్తిగా నీళ్లలో మునిగిపోయి, మిషన్ కోతకు రాదనీ, కూలీల ద్వారా కోత ఎక్కువ అవుతుంది అని మరియు మరింత నష్టం వాటిల్లుతుందని భయం తో కోతలు మొదలుపెట్టినట్లుగా రైతులు చెప్పడం జరిగింది. రైతులకు ప్రభుత్వం వారి ఆదేశాలను వివరంగా వివరించి ఆ దాన్యమును రోడ్డు పైన అరబెట్టవద్దు అని, సేఫ్ గా వుండే గోడౌన్ నందు పెట్టుకోమని మండల వ్యవసాయ అధికారి సూచించటం జరిగింది. వర్షాభావ పరిస్థితుల వల్ల దాన్యము కోత వాయిదా చేసుకోండి అని చెప్పటం జరిగింది.దిత్వ తూఫాన్ దృష్ట్యా ఎవ్వరు కూడా డిసెంబర్ 5 వరుకు పంటలు కొయ్యొద్దు అని తెలపటం జరిగింది. ఈ అవగాహనా కార్యక్రమం లో తహసీల్దార్ గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# నవోదయ టాలెంట్ టెస్టులో సత్తా చాటిన రామసముద్రం విద్యార్థి జినుకూటి శ్యామ్ జోయల్




**త్రిపురాంతకం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం రామసముద్రం గ్రామానికి చెందిన జినుకుటి శ్యాంబాబు శాంత కుమారి కుమారుడు శ్యామ్ జోయల్ ఆదివారం విజేత హై స్కూల్ వినుకొండ నందు నవోదయ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. 1600 ల మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాశారు. త్రిపురాంతకం మండలం రామసముద్రం గ్రామం నుండి జినుకూటి. శ్యామ్ జోయల్, తండ్రి శ్యాంబాబు. పరీక్ష రాయగా రెండవ ర్యాంకు సాధించాడు ఎక్కడో మారుమూల ప్రాంతమైన రామసముద్రం నుండి విద్యార్థి కి రెండో ర్యాంకు రావడం వారి తల్లిదండ్రులు అలాగే గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ప్రతి తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలని వారి ప్రతిభను గుర్తించాలని మంచి విద్యను అందించాలని వినుకొండ విజేత హై స్కూల్ విద్యా సంస్థ యాజమాన్యం చెప్పడం జరిగింది

# పంచాయితీ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు





అమలాపురంలో అభివృద్ధిని పరుగులు పెట్టించడమే లక్ష్యంగా పనిచేస్తూ నేడు అమలాపురం మండలం గున్నేపల్లి అగ్రహారం గ్రామంలో పంచాయితీ కార్యాలయ నూతన భవనాన్ని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ప్రారంభించారు. అభివృద్ధి బాటలు వేస్తున్న ఎమ్మెల్యే ఆనందరావుకు గ్రామస్థులు పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, అమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అధికారి జయవెంకటలక్ష్మిబాబ్జి, అమలాపురం రూరల్ మండల అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రావు రాము, ఉపసర్పంచ్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పెద్దిరెడ్డి శ్రీరామ్ మూర్తి, పేరాబత్తుల నాగభూషణం, పెద్దిరెడ్డి దుర్గాప్రసాద్, విత్తనాల ప్రసాదు, కుడుపూడి నారాయణమూర్తి, కెత దుర్గారావు, నాగబత్తులు సాంబమూర్తి, పిండి సీతారామయ్య, కాండ్రేకుల రాంబాబు, కొడమంచిలి సత్యనారాయణ,కేతా శివన్నారాయణ, కేతా వీరస్వామి నాగబత్తుల ఏడుకొండలు మరియు తదితరులు పాల్గొన్నారు

# దివ్య సుందరం రూపం ఆలమూరు జనార్ధుని రథం.





**ఆలమూరు, డిసెంబర్ 1(అఖండ భూమి న్యూస్):** భీష్మ ఏకాదశికి ముస్తాబవుతున్న రథం,ఎంపీడీఓ రాజు సహకారంతో రూ.1.5 లక్షల వ్యయంతో రంగులు.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ప్రఖ్యాతి గాంచిన నవ జనార్ధన స్వామి ఆలయాల్లో ఒకటైన ఆలమూరులో వేంచేసియున్న శ్రీశ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామివారి ఆలయంలోనున్న రథం ముస్తాబవుతుంది. వచ్చే ఏడాది జనవరి 27 నుంచి ప్రారంభం కానున్న శ్రీజనార్ధనస్వామి కల్యాణ మహోత్సవంతో పాటు, బీష్మ ఏకాదశి, రథ సప్తమి వేడుకల నాటికి ఈ రథాం సిద్ధం కానుంది. అందులో భాగంగా స్థానిక ఎంపీడీఓ ఏ రాజు, కుటుంబ సభ్యుల సహకారంతో వారు వ్యక్తిగతంగా సమకూర్చిన రూ. 1.5 లక్షల వ్యయంతో ఆధునిక హంగులు, రంగులతో సర్వాంగ సుందరంగా తయారు చేసేందుకు ఆలయ కమిటీ చర్యలు చేపట్టింది. ఆలయ కమిటీ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు మరియు కార్యనిర్వాహణాధికారి బి నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు, అంగర భగవాన్ ఆచార్యులు మంత్రోచ్ఛారణల మధ్య ఎంపీడీఓ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించి సోమవారం పనులను ప్రారంభించారు. ఈరథాన్ని సప్తవర్ణ శోభితంగా అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా తయారుచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని భక్తులు ఆకాక్షించారు.పాలకమండలి సభ్యులు, బొబ్బా రాంబాబు, డి, సత్య లక్ష్మి, చిన్నం సుబ్బలక్ష్మి, అయినవిల్లి శ్రీనివాస్, కొప్పాడి జై బాబు, కట్టా శ్రీనివాస్, దార దుర్గ భవాని, సబ్బవరపు రావయమ్మ, కట్టా రాజు, అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## దూపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి

దూపాడు గ్రామ సర్పంచ్ ఎనిబేర అనూష



**యర్రగొండపాలెం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు త్రిపురాంతకం మండలం దూపాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణి చేసిన దూపాడు గ్రామ సర్పంచ్ ఎనిబేర అనూష

## గంగపాలెం గ్రామంలో ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఏరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం గంగపాలెం గ్రామంలో సోమవారం ఒకటో తారీకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు , ఎరిక్షన్ బాబు గంగా పాలెం గ్రామంలో ఒకటో తారీకు ఉదయాన్నే ఇంటింటికి తిరిగి వృద్ధులకు వితంతులకు వికలాంగులకు పింఛన్ల పంపిణీ చేశారు. ఏఎంసీ ఛైర్మన్ చేకూరి సుబ్బారావు , యర్రగొండపాలెం మండల అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి , ఎంపీడీవో శ్రీనివాస్ ,కేశనపల్లి. మల్లి ఖార్జున, గుమ్మ ఎల్లయ్య, వేగినాటి శ్రీనివాస్, సచివాలయం సెక్రెటరీ శివమ్మ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ 2.0 గంగాపాలెంలో మినీ గోకులం షెడ్ శంకుస్థాపన చేసినా ఎరిక్షన్ బాబు




**యర్రగొండపాలెం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలం గంగాపాలెం గ్రామంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి మినీ గోకులం షెడ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న గూడూరి ఎరిక్షన్ బాబు పల్లెపండుగా 2.0 లో భాగంగా నూతన గోకులం షెడ్డు ను భూమి పూజ శంకుస్థాపన చేసిన తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం మండలం నాయకులు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం టిడిపి ఇంచార్జి గూడూరి. ఏరిక్షన్ బాబు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ఎంత పెద్ద నిర్మాణమైనా అది ఆటంకాలు లేదా విఘ్నాలు (అంతరాయాలు లేదా ఆటంకాలు) లేకుండా తలపెట్టిన పనులు పరిసమాప్తి కావడానికి నిర్ణయించిన మంచి ముహూర్తంలో పూజ చేసి పనులు ప్రారంభిస్తారు అని అన్నారు. అలాగే యర్రగొండపాలెం చేకూరాంజనేయులు మండల టిడిపి అధ్యక్షులు చిట్యాల. వెంగళరెడ్డి , వీరు మాట్లాడుతూ మన ప్రభుత్వం పల్లె పండుగ 2.0 కింద 40 క్యాట్స్ షెడ్యూల్ మంజూరి చేయడం జరిగినది. వీటి విలువ అక్షరాల 80 లక్షలు రూపాయలు 40 క్యాట్స్ షెడ్లు మనము 15 రోజుల్లో గనక పూర్తి చేసినట్లయితే జిల్లా అధికారులు మన మండలానికి 30 క్యాట్ షెడ్యూల్ మల్ల ఇవ్వటానికి రెడీగా ఉండాలని అని అన్నారు. మనం గతంలో తీసుకున్నట్లు నెలలు నెలలు తరబడి షెడ్యూల్ వేసేలాచేస్తే మనకి అదనమైన 30 క్యాట్ షెడ్యూల్ రాకుండా పోతాయని అయినా అన్నారు. దయచేసి ప్రభుత్వం ప్రకారం షెడ్యూల్ 15 రోజులలో పూర్తిచేసుకుని మన మండలానికి అదనమైన 30 క్యాట్ షెడ్యూల్ ని పొందుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ చేకూరి సుబ్బారావు , యర్రగొండపాలెం మండల అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి , ఎంపీడీవో శ్రీనివాస్ , మంత్రు నాయక్ , వేగినాటి శీను,కేసనపల్లి మల్లికార్జున ,కూటమి నాయకులు కార్యకర్తలు ,అధికారులు,అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.

## సంపతి వారి రజస్వల వేడుకలో పాల్గొన్న డాక్టర్ చల్లా.



**ఆలమూరు, డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** కొత్తపేటలో బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపం లో జరిగిన సంపతి కనకేశ్వరరావు, నాగలక్ష్మి దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి రిషిత సహస్ర బంగారం (అమ్ము)పుష్పవతి రజస్వల వేడుకలో పాల్గొన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు చిన్నారి ని ఆశీర్వదించి దీవించారు.ఈ కార్యక్రమంలో విక్టరీ వెంకటరెడ్డి,అనపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర తెలుగురైతు అధ్యక్షులు ఆకుల రామకృష్ణ,సలాది రామకృష్ణ,కూన సూర్య ప్రకాష్, బొరుసు పెదకాపు,వాడపల్లి వీరబాబు, ఉపసర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం, చల్లా నానాజీ,గంధం చంద్రం, లంకే వెంకటరెడ్డి, సలాది బాలాజీ,నార్గని సెంథిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం టౌన్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**ప్రత్తిపాడు, డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం నగర పంచాయతీ అయిదో వార్డులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పాల్గొన్నారు.కూటమి పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే సత్యప్రభ లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేపట్టారు.నూతనంగా మంజూరైన పెన్షన్లను ఆయా లబ్ధిదారులకు ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా అందించారు.ఇటీవల మృతి చెందిన పసుపులేటి బాబ్జి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి,దయనీయ స్థితిలో ఉన్న ఆమెకు 50 కేజీలు బియ్యం అందించి ఆమెకు అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసానిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి పని చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ,మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,నగర పంచాయతీ నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి,వైస్ ఛైర్మన్ మసిరపు బుజ్జి,కౌన్సిలర్లు పెంద్ర శ్రీను,ఎండగుడి నాగబాబు,కోనాల వెంకట రమణ,లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్,ఏలేశ్వరం సిహెచ్సి ఛైర్మన్,వైస్ ఛైర్మన్లు వాగు రాజేష్, జొన్నాడ వీరబాబు,కూటమి నాయకులు కరణం సుబ్రమణ్యం,గాబు సుభాష్,గట్టెం వెంకట రమణ,రెడ్డి రాజు,రుచి రమేష్ పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

ఎంపీడీవో ఎస్ ఎస్ శ్రీనివాస్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నాథవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లో భాగంగా న్యూ హౌస్ పెన్షన్లు 8 మంది మహిళలకు సోమవారం ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో మరణించిన ఇంటి యజమాని పై ఆధారపడి జీవిస్తున్న మహిళలకు ఈ నెలలో పింఛన్లు అందించడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్షణం మూర్తి పంచాయతీ సెక్రెటరీ బి చంద్రశేఖర్ నాతవరం కోపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ అప్పిరెడ్డి మాణిక్యం మాజీ ఎంపీపీ నేతలు విజయ్ కుమార్ మాజీ ఎంపీటీసీ బంగారు సూరిబాబు సామర్ల రామారావు తెలుగుదేశం పార్టీ మాజీ యువజన విభాగం అధ్యక్షులు శెట్టి లోవ వీరుడు గంగరాజు గొర్లు లావరాజు చింతకాయల శ్రీను సుర్ల నాగబాబు సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## టీడీపీ వార్డు అబ్జర్వర్‌గా గంజాయి నాగముని నియామకం

బూత్ వారీగా ఓటు బ్యాంక్ స్థితిపై డోర్ టు డోర్ సర్వే..



**నందికొట్కూరు డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో సోమవారం తెలుగుదేశం పార్టీ నియమించిన నందికొట్కూరు వార్డు అబ్జర్వర్‌గా గంజాయి నాగముని బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన డోర్ టు డోర్ సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సర్వేలో భాగంగా 75, 76, 57, 58, 59, 60, 61, 62 బూత్‌లలో టీడీపీ స్థానిక నాయకులను కలిసి అక్కడి ఓటు బ్యాంక్ పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రతి వార్డులో పార్టీకి ఉన్న బలం, సమస్యలు, ఓటర్ల అభిరుచులు వంటి అంశాలపై వివరాలు సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా గంజాయి నాగముని మాట్లాడుతూకొన్ని వార్డులలో ఓటింగ్ శాతం తక్కువగా ఉండడానికి కారణాలు వార్డు నాయకులతో తెలుసుకున్నామని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం ఓటు బ్యాంకును బలోపేతం చేసే విధానంపై వార్డు ఇంచార్జీలకు, నాయకులకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జీలు యూనిట్ ఇన్చార్జ్లు తెలుగుదేశం పార్టీ వార్డు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నాతవరం పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసిన

నర్సీపట్నం డి.ఎస్.పి ఈ శ్రీనివాస రావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించిన నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు స్టేషన్ రికార్డులు సిబ్బంది పనితీరు మరియు విధుల్లో ఉన్న క్రమశిక్షణను పరిశీలించారు అలాగే సిబ్బంది గ్రీవెన్సు ను తెలుసుకొని వారి సమస్యలకు తగిన సూచనలు అందించారు పోలీస్ స్టేషన్ విధుల్లో ఉత్తమ ప్రతిభ చూపిన మహిళ కానిస్టేబుల్ రాజేశ్వరిని క్యాష్ రివార్డుతో ఆయన సత్కరించారు ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ సిబ్బందికి పలు సూచనలు చేశారు రోడ్డు ప్రమాదాలు నివారణలో భాగంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పరిచి ట్రాఫిక్ ఈ చలానాలు ఎన్రోల్మెంట్ ను మరింత బలోపేతం చేయాలని సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు ప్రతి కానిస్టేబుల్ కు దత్తత గ్రామాలను కేటాయించి ఇన్ఫర్మేషన్ డెవలప్ చేసి ప్రజలతో పోలీసులు మరింత మమేకమయ్యే విధంగా పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాతవరం స్టేషన్ ఎస్ఐ వై తారకేశ్వరరావు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పి జి ఆర్ ఎస్ లో అందిన అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.

ఈరోజు నిర్వహించిన పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నందు ప్రజల నుంచి వచ్చిన 10 వినతులు రాక

రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్



**రాజమహేంద్రవరంటీ డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** పి జి ఆర్ ఎస్ లో అందిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 10 అర్జీలను ఆయన స్వీకరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన, నాణ్యమైన పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు ఎండార్స్ చేసి పంపాలని ఆదేశించారు. ఫిర్యాదుదారునితో మాట్లాడకుండా ఫిర్యాదును ముగించరాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కార ప్రక్రియపై ఐవిఆర్ఎస్ ద్వారా ఫిర్యాదుదారులతో మాట్లాడి అభిప్రాయాన్ని సేకరించినప్పుడు ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందాను అనే సమాధానం ఇచ్చేలా సమస్యను పరిష్కరించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక(%గా+=వా%)లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విమాన సర్వీసుల అభివృద్ధి పై దృష్టి సారించండి

కోరంగి లో విమానాశ్రయం ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించండి

విమానయాన శాఖ మంత్రిని కోరిన ఎంపీ హరీష్ బాలయోగి



**డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విమాన సర్వీసులు అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహననాయుడు ను అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి కోరారు. ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో ఆయనను హరీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయవాడ, రాజమండ్రి విమానాశ్రయాలలో విమానాశ్రయాలలో విమాన రాకపోకలు, ఎక్కువ మంది ప్రయాణికుల సామర్థ్యం కలిగిన విమానాలు, విపరీతంగా పెరిగిన టికెట్ ధరల కారణంగా ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను మంత్రి తో చర్చించినట్లు చెప్పారు. మన రాష్ట్రాన్ని వారణాసి, సూరత్ వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలకు ప్రత్యేక సర్వీసుల ఆవశ్యకతను వివరించారు. తిరుపతి వంటి క్షేత్రానికి పెరుగుతున్న రద్దీ దృష్ట్యా విమాన సర్వీసులు డిమాండ్ కూడా పెరుగుతుందని అలాగే రానున్న పుష్కరాలకు రాజమండ్రి విమానాశ్రయానికి కూడా డిమాండ్ ఉంటుందని తెలిపారు. అందుకు అనుగుణంగా సర్వీసుల ఏర్పాటుకు కృషి చేయాలని హరీష్ మంత్రిని కోరారు. అలాగే డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని తాళ్లరేవు మండలం కోరింగ గ్రామంలో నూతన విమానాశ్రయం నిర్మాణానికి సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్నాయుడు ను కోరినట్లు ఎంపీ హరీష్ బాలయోగి వెల్లడించారు.

## స్కూల్ పిల్లలకు భగవద్గీతను పంపిణీ చేసిన గాన కచేరి బృందం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో నాతవరం గ్రామ గాన కచేరి బృందం వారు సోమవారం విద్యార్థిని విద్యార్థులకు భగవద్గీతను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు విద్యుత్ తో పాటు ఆధ్యాత్మిక విషయాలను తెలుసుకోవడం వల్ల విజ్ఞావంతులుగా పెంపొందించడానికి ఎంతో దోహదపడుతుందని అందువలన తిరుమల తిరుపతి దేవస్థానం నుండి భగవద్గీతను ప్రతి పాఠశాలలో పంపిణీ చేయమన్నందున పంపిణీ చేయడం జరిగిందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సింగంపల్లి అప్పలనాయుడు ఎర్ర మున్ని తదితరులు పాల్గొన్నారు

## ఆలయ పరిసరాల్లో తాగునీటి సమస్య వాటర్ ట్యాంక్ కోసం లక్ష విరాళం

శ్రీచక్రద్వారబంధం గ్రామంలో భక్తుల విజ్ఞప్తికి స్పందించిన కంబాల శ్రీనివాసరావు



**గోకవరం, డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం శ్రీచక్రద్వారబంధం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భవాని సమేత చంద్రమౌళీశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. ఆలయం వద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షుడు, భారతీయ జనతా పార్టీ నేత కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించి, సోమవారం సంబంధిత చెక్కును కమిటీకి అందజేశారు. ఇటీవల శ్రీచక్రద్వారబంధం గ్రామంలో చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించిన లక్ష దీపోత్సవంలో కంబాల శ్రీనివాసరావు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆలయానికి వచ్చే భక్తులకు తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, శాశ్వతంగా వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సహకారం అందించాలని ఆయనను కోరారు. గ్రామస్తుల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన కంబాల శ్రీనివాసరావు, అదే వేదికపై వాటర్ ట్యాంక్ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళంగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ హామీ మేరకు సోమవారం గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద, రాజానగరం బీజేపీ మండల అధ్యక్షుడు ఆళ్ల శివ నాగరాజు సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, తమ సమస్యను మనసుకు తీసుకుని వెంటనే స్పందించిన కంబాల శ్రీనివాసరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాలకు ఇటువంటి ఉదార సహకారం ఆదర్శనీయమని ప్రశంసించారు.

## కన్నంనాయుడు మృతి కుటుంబాన్ని పరామర్శించిన : మండలనేని చరణ్ తేజ



**చిలకలూరిపేట మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల జరిగిన ఒక దారుణ ప్రమాదం పట్టణంలోని 26వ వార్డు ప్రజలను విషాదంలో ముంచెసింది. కూలి పనుల నిమిత్తం చిలకలూరిపేటకు వలస వచ్చిన కన్నంనాయుడు (38) మంగళవారం రాత్రి ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు.వివరాల్లోకి వెళ్తే కన్నంనాయుడు ఊక లోడుతో వెళ్తున్న ఒక లారీపై ఉన్నారు. ఆ సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు తాకడంతో, ఆయన అక్కడికక్కడే మృతి చెందారు. కన్నంనాయుడు మృతితో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో కూరుకుపోయింది. ఆయనకు భార్య ఆదిలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును కోల్పోయి ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది.

**జనసేన యువ నాయకుల అండ**

ఈ విషాద వార్త తెలుసుకున్న నియోజకవర్గ జనసేన యువ నాయకులు మండలనేని చరణ్ తేజ చిలకలూరిపేట జనసేన పార్టీ సమన్వయకర్త తోట రాజా రమేష్ ఇరువురు తక్షణమే కన్నంనాయుడు కుటుంబ సభ్యుల వద్దకు చేరుకొని వారిని ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో వారికి అండగా ఉంటామని, అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు."ఏ విషయమైనా, ఎటువంటి సహాయం కావాలన్నా తనను సంప్రదించవచ్చని," మండలనేని చరణ్ తేజ ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.

## డి ఎర్రవరంలో బాలికల వసతిగృహం గ్రంధాలయం ప్రారంభించిన శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల డియర్ వరం గ్రామంలో బాలికల వసతి గృహమును గ్రంథాలయమును సోమవారం ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు నేడు ప్రారంభించిన వసతి గృహంలో 100 మంది విద్యార్థినులకు సరిపడా అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు గతంలో టిడిపి హయాంలోనే ఈ గ్రామంలో హైస్కూల్ మంజూరు చేశామని నూతనంగా ప్రారంభించిన గ్రంథాలయానికి అవసరమైన పుస్తకాలను తమ సొంత నిధులతో సమకూరుస్తానని అయ్యన్న హామీ ఇచ్చారు నాతోరీరు మండలంలో 167 అభివృద్ధి పనుల కోసం ఎనర్జీ ఎస్ వర్కులు ఇప్పటివరకు 150 కోట్లు వెచ్చించినట్లు అలాగే డియర్ వరం గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం కొరకు 60 లక్షల రూపాయలు మంజూరు చేశామని రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం రికార్డు స్థాయిలో పింఛన్లు పంపిణీ చేస్తుందని డి ఎర్రవరం గ్రామంలో 787 మందికి పింఛన్ల సొమ్ము పంపిణీ చేయడం జరుగుతుందని గ్రామంలో స్మశాన వాటికల అభివృద్ధి కొరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నాతవరం నుండి తాండ్ర ప్రాజెక్టు వరకు చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభించి పూర్తి చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ తాండవ ప్రాజెక్ట్ ఛైర్మన్ కరక సత్యనారాయణ నర్సీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర సర్పంచ్ ఇనుప సప్పల సత్యవతి బెన్నయ్య నాయుడు వివిధ గ్రామాల ఎంపీటీసీలు కూటమి నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన

మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెలగా వెంకటకృష్ణారావు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెలగ వెంకట కృష్ణారావు సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్నదారుల ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి వితంతువులకు వృద్ధులకు ?4,000 రూపాయలు వికలాంగులకు 6000 నుండి 15 వేల రూపాయల వరకు క్రమం తప్పకుండా పింఛన్దారులు ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వడం జరుగుతుందని మునుపెన్నడు లేని విధంగా మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సుపరిపాలన కి బాటలు వేస్తూ ఇటు అభివృద్ధి అటు సంక్షేమానికి నాంది పలుకుతున్నారని ఆయన అన్నారు

## అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం.

నందికొట్కూరు డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు..




**నందికొట్కూరు డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపల్ కె. రంగముని అధ్యక్షత వహిస్తూ, విద్యార్థులు ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకొని సమాజంలో ప్రచారం చేయాలని సూచించారు.అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. రఘుపతి రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, నిర్దిష్ట మార్గాల్లోనే సోకుతుందని, అవగాహనే రక్షణ మార్గమని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ పి. రవి అనైతిక ప్రవర్తనలే వ్యాధి వ్యాప్తికి కారణమని, బాధ్యతతో జీవించాలన్నారు.అధ్యాపకులు సి. భాస్కర్, రామకృష్ణయ్య ఎయిడ్స్ చరిత్ర, వ్యాప్తి, నివారణపై విద్యార్థులకు వివరించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారి ఖాజా హుస్సేన్ అవగాహన లేక ఫోబియా పెరుగుతుందని, ఆరోగ్యకర జీవనశైలి పాటించాలన్నారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా మహిళా టీచర్ల త్రో బాల్ పోటీలు




**యర్రగొండపాలెం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు మహిళా టీచర్లకు త్రో బాల్ పోటీలు ఘనంగా ప్రారంభించినట్లు పి.ఆంజనేయులు ,మల్లు నాయక్ తెలిపారు. రెండవ రోజు క్రీడాకార్యక్రమాలలోబాగంగా మహిళా ఉపాధ్యాయులకు, త్రో బాల్ పోటీలు నిర్వహించడం జరిగింది.ఆటను ప్రారంభిస్తూ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులకు చదువు తో పాటు క్రీడల ప్రాధాన్యత తెలిపే మహిళా ఉపాధ్యాయులే తమ వయస్సు ను మరచిపోయి నేడు విద్యార్థులుగా మారి ఆటలలో పాల్గొనటం అభినందనీయమన్నారు క్రీడలు ,దేహదారుఢ్యానికే గాక మానసికోల్లాసానికి దోహదపడుతాయనీ , ప్రతీ ఒక్కరూ క్రీడలకు , యోగాకు కొంత సమయం కేటాయించుకోవాలనీ పిలుపునిచ్చారు. ఎక్కువ మంది మహిళా టీచర్లు పాల్గొని క్రీడా పోటీలు జయప్రదం చేశారు.త్రో బాల్ లో హెచ్ఎంఎస్, పిడిలనుండి ఒకరు,యస్ జీటీల నుండి 5, లాంగ్వేజ్ 2, నాన్ లాంగ్వేజ్ 3, చొప్పున మొత్తం 12 మందిని ఎంపికచేసి డివిజన్ స్థాయికి పంపడం జరుగుతుంది అన్నారు . అక్కడ విజేతలు జిల్లా, రాష్ట్ర స్థాయి కి చేరుకుంటారు. అన్ని విభాగాల్లో గెలిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు .క్రీడలను ప్రారంభించిన మల్లూనాయక్ మాట్లాడుతూ క్రీడలు స్నేహపూర్వక వాతావరణం , నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయనీ అందరూ ఆటలు ఆడటం తప్పక అలవాటు చేసుకోవాలనీ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో హెచ్ఎం ఖాసీం వై పాలెం నాగరాణి కన్వీనర్ శ్రీను పిడి లు త్రినాథ్,మల్లీశ్వరి, నిహారిక భవానీ, లలిత, బాలీ బాయి ప్రియ దర్శిని,లాలా జ్యోతి, రజనీ సాయి దుర్గ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 02-12-2025

# ఎయిడ్స్ ను నిర్మూలిద్దాం.



**జి.మాడుగుల డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవాన్ని సోమవారం జరుపుకున్నారు. జిమాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం య ప్రపంచ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవం ర్యాలీ వైద్యాధికారి ఇందిరా ఆధ్వర్యంలో జరిపించారు. కొత్తగా ఎవరు హెచ్ఐవికి గురికాకూడదని, ఎవరు ఎయిడ్స్ తో మరణించకూడదనీ మన సమాజంలో హెచ్ఐవి ఎయిడ్స్ కు గురైన వారికి చిన్న చూపు వివక్షగా చూడకూడదని పైన తెలుపబడిన నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిమాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఇందిరా ఆరోగ్య విస్తరణ అధికారి నడిగట్ల ప్రకాష్ హెచ్.వీ మేనక ఏఎన్ఎమ్స్ మంగమ్మ గాయత్రి హెల్త్ అసిస్టెంట్లు కొత్తం దొర బాలయ్య మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ ఎంపిడిఓ గా సన్యాసి రావు బాధ్యతలు.



**జి.మాడుగుల డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** మండల డిప్యూటీ ఎంపిడిఓ గా ఏం సన్యాసి రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సచివాలయ పరిరక్షణ కోసం త్రీ టయర్ విధానం అమలు చేయడానికి డిప్యూటేషన్ పై వచ్చినట్టు ఆయన తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఎంపీపీ అప్పల రాజు, ఎంపిడిఓ డేవిడ్ రాజు లను ఆయన మర్యాద పూర్వకంగా కలిసారు.

## పుల్లలచెరువులో ఘనంగా గీతా జయంతి వేడుకలు.

భగవద్గీత మతం కాదు, జీవన విధానమని వెల్లడి .



**పుల్లలచెరువు, డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** మార్గశిర శుద్ధ ఏకాదశిని గీతాజయంతిగా ఆచరిస్తారని మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు జీవి గురునాథం అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పుల్లల చెరువులోని బ్రహ్మంగారి ఆలయంలో గీతా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు అర్జునునికి గీతోపదేశం చేసింది ఈ ఏకాదశి రోజునే అని గీత జయంతి నాడు భగవద్గీతను పూజించి గీతాపారాయణము చేయడం వలన మంచి ఫలితాలను పొందవచ్చన్నారు.కాగా, ఈ గీత జయంతిని కార్తీక బహుళ అమావాస్య రోజున జరపాలని పాఠాంతరం కూడా ఉందన్నారు. భగవద్గీత మత గ్రంథం కాదని, ఇది మనిషికి స్వసరూప జ్ఞానాన్ని అందిస్తుందన్నారు.. భగవంతుని స్వరూపాన్ని విశ్లేషించి చెబుతుందని, వివిధ స్థాయిలో ఉన్న వ్యక్తులకి వివిధ రీతిల్లో సాధనల్ని చెబుతుందని చెప్పారు. అనేకమైన ఆధునిక విమర్శలకి కూడా సమాధానాలు దీనిలోనే లభిస్తాయన్నారు. భగవద్గీత రచించబడి సుమారు 6000 సంవత్సరాలు పూర్తయిందన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వడ్లమాను. సుబ్రమణ్యా చారి, కమిటీ సభ్యులు గోపవరపు చెన్నకేశవులు, గోపవరపు అనిల్, వడ్లమాని అనిల్ ఆచార్య, గుంటూరు శ్రీనివాసచారి, కనక రత్నాచారి, చింతలచెరువు రాములు, వేముల ఆంజనేయులు, తదితరులు పాల్గొని గీతా సారాంశాన్ని పఠించారు.

## పేదల చిరునవ్వులే కూటమి ప్రభుత్వానికి దీవెనలు

- పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కాశి నవీన్ కుమార్



**రాజమహేంద్రవరం, డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తారీఖున అందజేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ పాల్గొన్నారు. పార్టీ సంక్షేమ కార్యక్రమాల వివరాలను, కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతి ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందజేస్తూ ప్రభుత్వ సంక్షేమ పని తీరును లబ్ధిదారులకు కాశి నవీన్ కుమార్ వివరించారు. ఉగాది నాటికి అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పని చేస్తున్నారని తెలిపారు. పేదల చిరునవ్వులే కూటమి ప్రభుత్వానికి దీవెనలు అన్నారు. 50వ వార్డులో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రవి యాదవ్, చింతపల్లి నాని, మల్లిశెట్టి చంద్రశేఖర్, రౌతుల నాగేంద్ర మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతి మైత్రి మహిళా సంఘం ,ఏరియా హాస్పిటల్ మరియు మండల లీగల్ అథారిటీ,గుంతకల్లు ఆధ్వర్యం లో ఎయిడ్స్ దినోత్సవం ర్యాలీ కార్యక్రమము.



**డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ వారి సూచనల మేరకు ప్రగతి మైత్రి మహిళా సంఘం, ఏరియా హాస్పిటల్ మరియు మండల లీగల్ అథారిటీ గుంతకల్లు ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ నివారణ ర్యాలీ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ఈ కార్యక్రమమును గుంతకల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు గుంతకల్లు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ జడ్జి శ్రీమతి మంజుల గారు మరియు ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ జయవర్ధన్ రెడ్డి గారు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించగా ర్యాలీ ని ... సర్కిల్ వరకు కొనసాగించి అక్కడ మానవహారం తో ... నివారణకు అందరు కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేసి,పెద్ద ఎత్తున ... పై అవగాహన కలిగించే నినాదాలు చేస్తూ ర్యాలీ నీ తిరిగి హాస్పిటల్ వరకు కొనసాగించడం జరిగింది. హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడం తో పాటు హెచ్.ఐ.వి. కేవలం 4 రకాలుగా వస్తుందని

1. సురక్షితంకాని లైంగిక సంబంధాలు.
2. కలుషిత సూదులు ,సిరంజీలు వాడటం.
3. కలుషిత రక్త మార్పిడి.
4. హెచ్.ఐ.వి. సోకిన తల్లి నుండి బిడ్డకు వస్తుందని తెలపడము జరిగింది.

అలాగే హెచ్.ఐ.వి. వచ్చినపుడు తీసుకోవలసిన జాగ్రతలు మరియు, హెచ్.ఐ.వి. ఉన్న గర్భిణీ స్త్రీ నుండి పుట్టబోయే బిడ్డలకు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించారు. యువతకు హెచ్.ఐ.వి గురించి అవగాహన లేకపోవడం సహజమైన మాధ్యమాలు, చెడు సహవాసాల కారణంగా హెచ్.ఐ.వి కి ఎలా గురి అవుతారు అనే విషయాల పై అవగాహన కల్పించి, హెచ్.ఐ.వి సోకిన వ్యక్తిని వివక్షకు గురిచేయరాదని, హెచ్.ఐ.వి పరీక్షలు ప్రతి ప్రభుత్వ ఆస్పత్రి లో ఉచితంగా చేస్తారని, హెచ్.ఐ.వి సోకిన ప్రతి వ్యక్తికి ఏ.ఆర్.టి సెంటరులో ఉచితంగా మందులు ఇస్తారని, వాటి ద్వారా వారియొక్క జీవిత కాలాన్ని పొడిగించుకునే వీలుందని, అలాగే ... రక్షణ చట్టం 2017,1097 టోల్ ఫ్రీ కి కాల్ చేసి ... పై సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని వక్తలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమములో ప్రగతి మైత్రి మహిళా సంఘం ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యకాంత, ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, ప్రెసిడెంట్ కమల మరియు సిబ్బంది, ప్రభుత్వఏరియా హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ తస్లీంరేహా, డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత , హాస్పిటల్ సిబ్బంది,జిల్లా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్, ... కౌన్సిలర్ ప్రసాద్, ... కౌన్సిలర్ సుమలత ల్యాబ్ టెక్నీషియన్ కిరణ్, ... స్టాఫ్ నర్స్ రాజమ్మ, ఆశా వర్కర్స్, కోర్ట్ సూపరింటెండెంట్ ,స్టాఫ్,మండల లీగల్ అథారిటీ సీనియర్ అడ్వకేట్ నాగాశేషు, భాస్కర్,తిప్పన్న, చంద్రశేఖర్, రమేష్, లీగల్ సర్వీసు మెంబర్ పవన్,పద్మావతి నర్సింగ్ కాలేజ్ విద్యార్థి ,విద్యార్థినులు,వన్ టౌన్ ... మనోహర్ ... కొండన్న మరియు పోలీస్ సిబ్బంది ... బాధితులు, ప్రజలు పాల్గొన్నారు. అలాగే ప్రగతి మైత్రి మహిళా సంఘం సభ్యులు 70 మంది ... బాధితులు తో కలిసి సహపంక్తి భోజనము చేయడం మరియు దాతలైన ఆ నలుగురు సేవాసమితి మరియు గుంతకల్లు శాసనసభ్యులు సహకారం తో ... బాధితులు లకు న్యూట్రిషన్ పంపిణీ కార్యక్రమము నిర్వహించడం జరిగింది.

# కంటి చూపు లేకుంటే అన్నీ సమస్యలే : ప్రత్తిపాటి

ప్రత్తిపాటి ఫౌండేషన్ ప్రజల ఆరోగ్య రక్షణలో ఎల్లప్పుడూ ముందే ఉంటుంది.

38 వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట మార్చి 01 (అఖండ భూమి న్యూస్):** వృద్ధుల్ని తమ బిడ్డలు, కుటుంబసభ్యులు ప్రేమ, గౌరవంతో చూస్తారనే ప్రభుత్వం వారికి కంటిచూపు ఒకటో తేదీనే పింఛన్లు అందిస్తోందని, వయసు పైబడినవారు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, దూరం వెళ్లి వైద్యసేవలు పొందలేరనే ప్రత్తిపాటి ఫౌండేషన్ పలు రకాల వైద్య శిబిరాలు ఉచితంగా నిర్వహిస్తోందని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని 28వ వార్డులో ప్రత్తిపాటి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్త సహకారంతో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రత్తిపాటి సోమవారం ప్రారంభించి మాట్లాడారు.

**వినికిడి సంబంధిత సమస్యలున్నవారికి ఉచిత వైద్య శిబిరం**

కంటి చూపు సరిగా లేకుంటే ఎన్నో అవస్థలు పడాలని, ఒకరిపై ఆధారపడే వయసులో ఉన్న వృద్ధులు మరిన్ని సమస్యలు ఎదుర్కొంటారని ప్రత్తిపాటి చెప్పారు. పేదలకు ఉచిత వైద్యసేవలు అందించే సంస్థలకు ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయన్న ప్రత్తిపాటి.. శంకర కంటి ఆసుపత్రి వారు పేదలకు అందించే వైద్యసేవల్లో కూటమిప్రభుత్వ సహకారం కూడా ఉందన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన 38వ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కంటిసంబంధిత సమస్యలతో బాధపడేవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలపై టీడీపీ శ్రేణులు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించా లని, వార్డు, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్ ఛార్జ్ లు ప్రజల అనారోగ్య సమస్యల్ని గుర్తించి, ఫౌండేషన్ వైద్య శిబిరాలకు వారిని చేర్చాలన్నారు. 7వ తేదీన వినికిడి (చెవిటి, మూగ) సంబంధిత సమస్యలున్న వారికి ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. వైద్య పరీక్షలు చేసిన తర్వాత సమస్య ఉన్నవారికి ఉచితంగా వినికిడి మిషన్లు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, షేక్ మస్తాన్ వలి, శంకర కంటి ఆసుపత్రి డాక్టర్ శ్రీనివాసరావు, ఫౌండేషన్ నిర్వాహకులు కంచర్ల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలదేవస్థానంలోప్రారంభమైన కార్తికమాస శివదీక్షా విరమణలు







**శ్రీశైలం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** కార్తికమాస శివదీక్షా విరమణ కార్యక్రమం ఈ రోజు ప్రారంభమైంది. భక్తుల సౌకర్యార్థం ఐదు రోజుల పాటు నిర్వహించబడే ఈ దీక్షా విరమణ ఈ నెల 5వ తేదీతో ముగియనున్నది. పాతాళగంగ మార్గములోని శివదీక్షా శిబిరాలలో దీక్షావిరమణ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ దీక్షావిరమణను పురస్కరించుకుని ఈ రోజు (01.12.2025) ఉదయం స్వామివారి ఆలయ దక్షిణద్వారం వద్ద శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో ఆశీనులను చేయించి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లను మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాలతో రథవీధిలో ఊరేగింపుగా తీసుకొని వెళ్లి శివదీక్ష శిబిరాలలో వేంచేబు చేయించడం జరిగింది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు షోడశోపచారాలతో పూజాదికాలు నిర్వహించబడ్డాయి. శివదీక్షా విరమణ కార్యక్రమం పూర్తి అయ్యేంతవరకు కూడా శిబిరాలలోని దేవతామూర్తులకు ఉభయసంధ్యలలో శాస్త్రోక్తంగా పూజాదికాలు జరుపబడతాయి. అనంతరం దీక్షా శిబిరాలలోని హోమగుండానికి అర్చకస్వాములు శాస్త్రోక్తంగా పూజలను జరిపించి హోమాగ్నిని ప్రజ్వలింపజేశారు. తరువాత శివదీక్షాదారులు "ఓం నమఃశివాయ" ప్రణవ పంచాక్షరీనామస్మరణ"తో శివదీక్షా విరమణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో దీక్షా విరమణ చేసే భక్తులంతా శ్రీస్వామివారికి జ్యోతిర్ముడిని సమర్పిస్తున్నారు. జ్యోతిర్ముడి సమర్పణానంతరం ఆవునెయ్యి, నారికేళం మొదలుగాగల ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా భక్తులు సమర్పించడం జరుగుతోంది. కాగా శివదీక్షను స్వీకరించిన భక్తులకు నిర్ణీత వేళలో ప్రత్యేక దర్శనము క్యూలైన్ ద్వారా స్వామివార్ల దర్శనం కల్పించబడింది. దీక్షా విరమణ చేసే భక్తుల సౌకర్యార్థం వివిధ ఏర్పాట్లు చేయబడ్డాయి. ఈ విషయమై దేవస్థాన సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. ఈ సిబ్బంది అంతా శివదీక్షా శిబిరాలలో నిరంతరం ప్రత్యేక విధులు నిర్వహిస్తారు. కాగా మన పురాణాలలోను, వ్యవహారిక గాథల్లోనూ ఈ శివదీక్షా ప్రాశస్త్యం ఎంతగానో చెప్పబడింది. చారిత్రకంగా కూడా ఈ శివదీక్షకు ఆధారాలు ఉండటం విశేషం. బాదామి చాళుక్య రాజైన రెండవ విక్రమాదిత్యుడు ఆంగ్లశక 660 సంవత్సరంలో శివమండల దీక్షను స్వీకరించినట్లు గాను మరియు దీక్షను ఇచ్చిన శివగురువు సుదర్శనాచార్యునికి వంగూరు సీమలోని (నేటి జోగులాంబ గద్వాల జిల్లా) ఇపరుంకల్ అనే గ్రామానికి గురుదక్షిణగా ఇచ్చినట్లుగాను, అలంపూర్ మండలంలోని ఆముదాలపాడులో లభించిన విక్రమాదిత్యుని తామ్రశాసనం చెబుతోంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు, శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు, అర్చకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# "పరీక్ష ద్వారా రక్షణ ఎయిడ్స్ ఉన్న వారి పట్ల వివక్షకు తావులేదు"





**డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** ని ముందుగానే గుర్తిస్తే నివారణ సాధ్యం" ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీ, సెమినార్ నిర్వహణ జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ప్రతి ఏడాది డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల సమీపంలోని వై-జంక్షన్ వద్ద సోమవారం ఉదయం అవగాహన ర్యాలీని కలెక్టర్, డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి ఎన్ శ్రీలక్ష్మి తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్ బెలూన్లను ఎగరవేయడం, ర్యాలీ నిర్వహించడం, అవగాహనా సదస్సు ద్వారా ఎయిడ్స్ పై చైతన్యం పెంపొందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. తొలుత ర్యాలీ వై-జంక్షన్ నుంచి ఆర్ట్స్ కళాశాల వరకు కొనసాగింది , అనంతరం ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాలులో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవానికి సంబంధించిన అవగాహన సమావేశం జరిగింది.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ**

జిల్లాలో ... టెస్టింగ్ సంఖ్యను గణనీయంగా పెంచామని, తొలిదశలోనే పరీక్షలు చేయించుకుంటే వైరస్ వ్యాప్తిని నివారించడం పూర్తిగా సాధ్యమవుతుందని తెలిపారు. ప్రారంభ దశలో గుర్తిస్తే సమయానుకూలంగా మంచి వైద్యం అందించి, సాధారణ జీవితం గడపగలరని చెప్పారు. పరీక్ష చేయించుకోవడంపై ఇంకా కొంతమంది సంకోచం, భయం వ్యక్తం చేస్తున్నారని, ఇది వారికి భవిష్యత్తులో ఇబ్బందులు కలిగించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ... టెస్టులు చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీల నుంచి శిశువులకు వ్యాధి సోకకుండా నిరోధించడంలో గణనీయమైన పురోగతి సాధించామని, పాజిటివ్ శిశువుల కేసులు తగ్గుముఖం పట్టాయని వివరించారు. ... బాధితుల పట్ల సమాజంలో ఎట్టి వివక్షా చూపకూడదని, వారితో ఆప్యాయత, గౌరవంతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. జిల్లా న్యాయ సేవాధికారిక సంస్థ కార్యదర్శి శ్రీమతి ఎన్. శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం తరఫున పలు అవగాహనా, చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పిల్లల్లో నేర ప్రవృత్తిని తల్లిదండ్రులు ముందుగానే గుర్తించి, వారిని సరైన దారిలో నడిపించాల్సిన బాధ్యత ఉందన్నారు. జువెనైల్ హోమ్స్‌లో ఎక్కువ మంది సింగిల్ పేరెంట్ చిల్డ్రన్ ఉండడం ఆందోళనకరమని పేర్కొన్నారు. పిల్లలకు గుడ్ టచ్–బ్యాడ్ టచ్ వంటి ముఖ్య విషయాలు తెలియజేయడం ద్వారా వారిని రక్షించగలమని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల ముందు గొడవలు చేయకుండా జాగ్రత్త పడాలని, అలాంటి వాతావరణం పిల్లల మనోభావాలపై ప్రభావం చూపుతుందని సూచించారు. ప్రజలంతా ఇటువంటి అవగాహన కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా. కె. వెంకటేశ్వరరావు, జిల్లా లేప్రసి అధికారి ... డీఎల్‌ఏటీఓ డా. ఎన్. వసుంధర, డిశ సంస్థ క్లస్టర్ మేనేజర్ ఆదిలింగం, ప్రిన్సిపాల్ రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ కి అర్హత గలవారికి జనవరిలో తీపి కబురు



- ఆర్థిక సమస్యలున్నా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది
- సంపద సృష్టించి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా నడిపిస్తోంది
- సిటీలో 24,014మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇస్తున్నాం
- కొత్తగా 40 మందికి పెన్షన్లు మంజూరు చేసి, ఈనెలలో ఇచ్చాం
- రేషన్ షాపుల్లో తేడాలు జరిగితే చర్యలు తప్పవు
- వైసిపి ఐదేళ్లలో కొత్తగా ఒక్క పెన్షన్ ఇచ్చారా
- డబుల్ ఇంజన్ సర్కార్ వలన ప్రయోజనాలు ప్రజలు గమనించాలి
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- 1వ వార్డులో సామాజిక పెన్షన్ల పంపిణీ



**రాజమహేంద్రవరం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో ఆర్థికపరమైన సమస్యలున్నప్పటికీ అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా భావించి అమలు చేస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. సంపద సృష్టించడం ద్వారా అభివృద్ధి , సంక్షేమం చేస్తామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చెబుతున్నామని ఆయన గుర్తుచేశారు. ప్రజలు ఈ విషయం గమనించాలన్నారు. అర్హతగలవారికి కొత్త పెన్షన్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీపి కబురు జనవరిలో అందిస్తారని ఆయన చెప్పారు. 1వ తేదీ సందర్భంగా సిటీలో సోమవారం 1వ వార్డులో నిర్వహించిన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసు పాల్గొని కూటమి నాయకులతో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం ఒక్కటే అనుకుంటే రాష్ట్రంలో ఎక్కడా ఒక రోడ్డు, డ్రైన్ ఉండదని, ఏ నిర్మాణం జరగదని ఎమ్మెల్యే వాసు అన్నారు. కానీ ఆవిధంగా కాకుండా అభివృద్ధి జోడించి సంక్షేమాన్ని అమలు చేస్తున్నామన్నారు. అందుకే ఎన్ని ఇబ్బందులు వస్తున్నా సరే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ - విద్యా మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసుకుని వెళ్తున్నారంటే అందుకు ప్రధాని మోదీ సహకారం పుష్కలంగా ఉన్న విషయాన్ని కూడా గమనించాలని ఎమ్మెల్యే వాసు పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా డబుల్ ఇంజన్ సర్కార్ అంటే ఏంటో అనుకున్నారని, అయితే ఇప్పుడు దాని ఉపయోగం కనిపిస్తోందని అన్నారు. ఒకటవ తేదీన పెన్షన్లు, ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం; ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా చేయగలుగుతున్నామని ఎమ్మెల్యే వాసు వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కొనసాగిస్తుందని, ఇలా ఎన్నో కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. సిటీ నియోజకవర్గంలో 24 వేల 14మందికి పెన్షన్లు ఇస్తున్నామని, కొత్తగా 40మందికి పెన్షన్లు మంజూరు అయ్యాయని, అవి ఈనెలలో ఇచ్చామని, ఇందులో వితంతు పెన్షన్లు 38, దయాలసిస్ పెన్షన్లు 2ఉన్నాయని ఆయన తెలిపారు. దయాలసిస్ పెన్షన్ కింద 10వేల రూపాయలిస్తున్నామని వైసిపి ఐదేళ్లలో కొత్తగా ఒక్క పెన్షన్ ఇచ్చారా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. పైగా ఉన్నవి కూడా తీసేశారని ఆయన వాపోయారు. మరోవైపు రేషన్ షాపుల దగ్గర ఎవరి అవకాశాన్ని బట్టి వాళ్లు సరుకులు తీసుకునేవిధంగా వెసులుబాటు కల్పించామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. రేషన్ షాపుల దగ్గర సరిగ్గా సరుకులు ఇవ్వకపోయినా, సరుకుల బదులు డబ్బులిచ్చినట్లు తెల్సినా చర్యలు తప్పవని ఆయన స్పష్టంచేశారు. ఒకటేతే తప్పులుంటే సరిచేసుకోవాల్సిన బాధ్యత రేషన్ డీలర్స్ పై ఉందని ఆయన అన్నారు. కూటమి నాయకులు పార్టీ పెద్దలు, క్లస్టర్, బూత్ ఏజెంట్లు, కుటుంబ సాధికారిత సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ను అభిమానిస్తే మిలిటంట్లుగా మారాలా !

**పవన్ ఉపన్యాసం ప్రధానమంత్రి భద్రతా సిబ్బందిని వెక్కిరిస్తున్నట్టుగా వుంది .**
**పవన్ గారికి కేంద్ర నిఘా వర్గాలు చెప్పేస్తుంటాయి .**
**ప్రధాని భద్రతా సిబ్బంది భయపడుతుంటారు .**
**పవన్ మాటలు వేరు. చేతలు శున్యం అని ప్రతి ఆంధ్రుడు మనసులో మాటగా వుంది ..**
**మేడా శ్రీనివాస్, ఆక్షేపణ ,**
**రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్..**



**రాజమహేంద్రవరం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** ఉచిత పథకాలు పచ్చి మోసం అంటు చంద్రబాబు కూటమిని నేరుగా పవన్ కళ్యాణ్ విమర్శిస్తున్నారా ! అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సందేహం వ్యక్తపరిచారు . పల్లె వెలుగు 2.0 సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తన అభిమానులుగా చెప్పుకుంటున్న వారికి ఒక నాయకిడిగా బోధించాల్సింది పోయి అభిమానులను మిలిటంట్లుగా పోల్చుకోవటం , మిలిటంట్లుగా తయారు కావండి . మీరు అంటే భయం, దడ , మీ గుణ ఘణాలే నన్ను ఇంతటి వాడిని చేసాయి అంటు తన అభిమానులను, కొంతమంది యువతను రెచ్చగొట్టే విధంగా ఉపన్యాసాలు చేయటం పవన్ కళ్యాణ్ కే చేలుతుంది . ఒక నాయకుడిగా సమాజం గర్వపడే విధంగా , తల్లిదండ్రులను ఆనందపరిచే విధంగాను, దేశమే అబ్బుర పడే విధంగా యువత వుండాలి . తన అభిమానులుగా చెప్పుకుంటున్న వారు ఆలా బ్రతకాలి అని చెప్పకుండా మీ అల్లరి , మీలో ఒక రకమైన వికృత ధోరణి రాజకీయ ప్రత్యేర్థులను భయబ్రాతులకు గురించేస్తుంది . తన అభిమానులు పడే గొడవలు మిలిటెంట్ విధానాలను తలపిస్తున్నట్టుగా ఉంటుందని పవన్ కళ్యాణ్ నేరుగా తన అభిమానులను ఉద్దేశిస్తు ఉపన్యాసాలు గుప్పిస్తుంటే యువతను, తన అభిమానులను బాగుపడమనా లేక మిలిటెంట్ల వలే సంఘ విద్రోహులుగా మారమనా ! పవన్ కళ్యాణ్ మాటల్లో అంతర్గతం తెలియటం లేదని ఆయన ఆవేదన చెందారు .. పవన్ కళ్యాణ్ ఉపన్యాసాల్లో తన అభిమానుల తాటికి సాక్షాత్తు ప్రధానమంత్రి ప్రత్యేక భద్రతా దళాలు భయపడుతున్నాయట. వాళ్ళు కాశ్మీర్ లో విధులు నిర్వహించటానికి భయపడరట ఆంధ్రప్రదేశ్ లో పవన్ అభిమానులకు ప్రధానమంత్రి భద్రతా దళాలు భయపడుతున్నాయని భహిరంగంగా పవన్ కళ్యాణ్ ఉపన్యాసాల్లో చెప్పుకోవటం బాదాకరం . పవన్ తన స్థాయిని పెంచుకోవటానికి ప్రధానమంత్రి ప్రత్యేక భద్రతా దళాలను సైతం వాడేసుకోవటంను పి ఎమ్ ఓ కార్యాలయం సీరియస్ గా తీసుకోవాలి . లేకుంటే భవిష్యత్ లో కొంతమంది పవన్ కళ్యాణ్ మాదిరి ప్రధానమంత్రి ఎవడి బడితే వాడికి కూడా భయపడుతున్నారు అనే గాసిప్స్ ను ప్రచారాస్త్రంగా మార్చుకునే ప్రమాదం వుంది . పవన్ కళ్యాణ్ పి ఎమ్ భద్రతా దళాలను అవమానించే విధంగా మాట్లాడటం చట్ట వ్యతిరేక చర్యగా బావించాలి . పవన్ కళ్యాణ్ జాతికి క్షమాపణ చెప్పాలి . ప్రధానమంత్రి భద్రతా దళాలకు పవన్ కళ్యాణ్ కోసం తెలవక పోయినా ఆశ్చర్యం లేదు . వాళ్ళ ధ్యాస మొత్తం ప్రధాని వ్యక్తిగత భద్రత పైనే ఉంటుంది . పవన్ కళ్యాణ్ అబద్దాలకు ప్రధాని భద్రతా దళాలను కూడా వాడేసుకుకోవటం గమనిస్తున్న ఆంధ్రులకు పవన్ చేష్టలపై అసహ్యం పుడుతుందని ఆయన అపహాస్యం చేసారు . పవన్ కళ్యాణ్ కు కేంద్ర నిఘా వర్గాలు సమాచారం ఇచ్చేస్తుంటాయి . ప్రధాని భద్రతా దళాలు భయపడుతుంటాయి . ఆంధ్రప్రదేశ్ లో 30 వేల పై భడి అమ్మాయిలు కనిపించకుండా పోయారు ఆ సమాచారం పవన్ కు చెప్పింది కేంద్ర నిఘా సంస్థలు అని పవన్ కళ్యాణ్ స్వయంగా చెప్పుకున్నారు . శ్రీ వారి పింక్ డైమండ్ జగన్ అధీనం లో ఉన్నట్టుగా పవన్ కళ్యాణ్ కు ఎయిర్ పోర్ట్ లో ఒక పెద్ద స్థాయి అధికారి చెప్పినట్టుగా అంతనే చెప్పుకున్నాడు . ఇప్పుడు పవన్ అభిమాన ఘణాన్ని చూసి సాక్షాత్తు ప్రధాని భద్రతా దళాలే భయపడుతున్నట్టు పవన్ కళ్యాణే చెప్పుకుంటున్నారు . దేశ భద్రతా దళాల కన్నా ముందుగా భారత నిఘా వర్గాలు ఏ ముఖ్యమైన సమాచారానైనా పవన్ కళ్యాణ్ కు చేరవేస్తారు అనే బావంతో పవన్ కళ్యాణ్ అనేక సందర్భాల్లో తనకు తాను చెప్పుకున్నారు . మరి పవన్ కళ్యాణ్ హైదరాబాద్ నివాసం వద్ద సుమారు 200 కోట్ల సుపారితో ఎవరో రెక్కి నిర్వహించారు అని ప్రచారం చేయించుకున్న పవన్ కళ్యాణ్ కు కేంద్ర నిఘా వర్గాలు ఆ సుపారి గ్యాంగ్ ఎవరో చెప్పలేదట ! అదే విధంగా రాజోలు గ్రామంలో జరిగిన పవన్ సభలో అనుమానంగా ఒక వ్యక్తి పవన్ ప్రక్కనే అనుమానస్పందంగా తిరుగుతున్నట్టు గట్టిగా ప్రచారం జరిపించుకుంటున్న పవన్ కు ముందుగానే నిఘా వర్గాలు ఎందుకు తెలియపరచలేదో పవన్ కళ్యాణ్ చెప్పాలి . పవన్ వింత ప్రవర్తన ఏమిటబ్బా అని మెజార్టీ ఆంధ్రులు తలలు పట్టుకుంరున్నారు . చంద్రబాబు దయతోనో , మరేకారణాలు చేతనో ప్రస్తుతం అధికారం దక్కించుకున్నారు . మరి శ్రీవారి పింక్ డైమండ్ ఎక్కడ ! 30 వేల పై భడిన అమ్మాయిల జాడ ఎక్కడ ! 200 కోట్లు సుపారీ గ్యాంగ్ ఎక్కడ ! మరి ఇప్పుడు ప్రధాని ఎస్. పి. జి దళాలు పవన్ అభిమానులకు భయపడటం ఏమిటో ఆంధ్రులకు అర్థం లేకుండా వుందని ఆయన తీవ్ర ఆక్షేపణ చేసారు . పవన్ మాటలకు చేతలకు అస్సలు పొంతన లేకపోతుంది . కొంతమంది యువతను ఈ లలు , కేకలు వేయిస్తు వారి బంగారు భవిష్యత్ ను నిర్వీర్యం చేయటంలో పవన్ కళ్యాణ్ ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు . ఒక నాయకునిగా ప్యాన్స్ కు మోటార్ బైక్స్ సైలెన్సర్లు తీసేయండి అని ప్రోత్సహించే వారు నాయకుడా ! వారి భవిష్యత్ కోసం బాటలు వేసే వారు నాయకుడా ! పవన్ ఆత్మ సాక్షితో అంగీకరించాలి . పవన్ మాటల్లో పదే పదే నార తీస్తాను, ఇరగ తీస్తాను , కొడకల్లారా అనే పదాలు నాయకునికి ఉండాల్సిన అర్హత అంటారా ! ఆంధ్రుల దురదృష్ట వసాత్తు నా ఆంధ్ర రాష్ట్రంలో పవన్ కు కొంతమంది అభిమానులు ఏర్పడ్డారు . అదే మా రాష్ట్ర భవిష్యత్ కు శాపంగా మారింది . చంద్రబాబు కూటమిలో అధికారాన్ని అనుభవిస్తున్న పవన్ కళ్యాణ్ నాడు ఉచిత పథకాలు కోసం ప్రచారం చేసారు . నేడు ఉచిత పథకాలు ప్రజల భవిష్యత్ కు వినాశనం వంటివి అని పవన్ చెప్పటం విడ్డురంగా వుంది . చంద్రబాబు కూటమిలో వుంటూనే పవన్ ఇటువంటి ప్రకటనలు చేయటం వెనుక ఏమైనా రహస్యం ఆంతర్యం వుందా ! ఏది ఏమైన పవన్ కళ్యాణ్ వింత పోకడ రాజకీయాలతో ఆంధ్ర రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరుగుతుంది . ప్రత్యామ్నాయ మార్గంలో రాజకీయ మార్పుకు ఆంధ్రులు నడుం బిగించాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు..

సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ సిమ్మా దుర్గారావు అధ్యక్షత వహించారు .

ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ ఎమ్ డి హుస్సేన్ , దుడ్డే సురేష్ , కారుమూరి యుగంధర్ , దోషి నిషాంత్ , వాడపల్లి జ్యోతిష్ , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , సుంకర వెంకట భాస్కర రంగారావు , చల్లా సాంబశివరావు, చల్లా వంశీ తదితరులు పాల్గొనియున్నారు ..

# పేద ప్రజల అభ్యున్నతమే కూటమి ప్రభుత్వ లక్ష్యంఅని



పుల్లల చెరువు అధ్యక్షులు పొట్ల గోవింద్ అన్నారు

**పుల్లల చెరువు డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమానికి తొలి ప్రాధాన్యత లభిస్తుందని పుల్లలచెరువు టిడిపి అధ్యక్షుడు పొట్ల గోవిందు వ్యాఖ్యానించారు.పొద్దు పొడవకముందే ప్రతీ నెలా మొదటి రోజునే అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లతో నిరుపేదల జీవితాలకు భద్రత, భరోసా లభిస్తుందన్నారు. యర్రంపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు అదేసాల మేరకు సోమవారం పుల్లల చెరువు మండల సిద్దన పాలెం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పుల్లలచెరువు టిడిపి అధ్యక్షులు పొట్ల గోవిందు ప్రత్యేకంగా పాల్గొన్నారు. స్వయంగా లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పొట్ల గోవింద్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లు అందజేయడమే కాకుండా, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే పరిష్కరించగలిగే అంశాలను సంబంధిత సిబ్బందికి తెలియజేసి పరిష్కారం చేయించారు. పైస్థాయిలో పరిష్కారం కావలసిన సమస్యలను లిఖితపూర్వకంగా స్వీకరించి ఉన్నతాధికారులకు పంపించి, అది పరిష్కారమయ్యే వరకూ జవాబుదారీతనంతో ప్రశ్నిస్తానని ఉపసర్పంచ్ కారం సురేష్ బాబు లబ్ధిదారులకు భరోసా కల్పించారు. ప్రజలతో నేరుగా మమేకమయ్యే ఈ కార్యక్రమాన్ని ప్రతి నెలా ఒకటో తేదీన పార్టీ యంత్రాంగం, అధికార యంత్రాంగంతో సమన్వయంగా నిర్వహించాలన్న ఆలోచనను ప్రోత్సహించిన వారు నారా చంద్రబాబు నాయుడు అని ఆయన గుర్తుచేశారు. ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లాలన్నది తెలుగుదేశం పార్టీ సేవా దృక్పథమని, అదే “ప్రజల వద్దకు పాలన” అనే చంద్రన్న ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు అధ్యక్షులు పొట్ల గోవిందు, ఎండిఒ, ఏవో మరియదాసులు, సిద్ధాన్నపాలెం టీడీపీ నాయకులు సోమేపల్లి సుబ్బారావు . మేకల సుబ్బయ్య . మేకల మన్నెయ్య.లిమేకల కిష్టయ్య .మగులూరి వెంకటేశ్వర్లు.గుంజే అంజి బాబు. టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పాలన ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

**ఫోక్స్‌పేటలో లబ్ధిదారుల సమస్యలపై ప్రత్యక్షంగా స్పందించిన ఉపసర్పంచ్ కారం సురేష్‌బాబు**

**రంపచోడవరం, డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పార్టీ యంత్రాంగం, అధికార యంత్రాంగం ప్రజలతో నేరుగా మమేకమై పనిచేయాలన్నదే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని, ప్రజల వద్దకే పాలన అందించడమే “చంద్రన్న” లక్ష్యమని రంపచోడవరం మాజీ మండల అధ్యక్షుడు, ఉపసర్పంచ్ కారం సురేష్ బాబు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ పరిధిలోని రంపచోడవరం మండలం ఫోక్స్‌పేట పంచాయతీ, దిరిసినపల్లి గ్రామంలో బుధవారం ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లు



అందజేయడమే కాకుండా, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడికక్కడే పరిష్కరించగలిగే అంశాలను సంబంధిత సిబ్బందికి తెలియజేసి పరిష్కారం చేయించారు. పైస్థాయిలో పరిష్కారం కావలసిన సమస్యలను లిఖితపూర్వకంగా స్వీకరించి ఉన్నతాధికారులకు పంపించి, అది పరిష్కారమయ్యే వరకూ జవాబుదారీతనంతో ప్రశ్నిస్తానని ఉపసర్పంచ్ కారం సురేష్ బాబు లబ్ధిదారులకు భరోసా కల్పించారు. ప్రజలతో నేరుగా మమేకమయ్యే ఈ కార్యక్రమాన్ని ప్రతి నెలా ఒకటో తేదీన పార్టీ యంత్రాంగం, అధికార యంత్రాంగంతో సమన్వయంగా నిర్వహించాలన్న ఆలోచనను ప్రోత్సహించిన వారు నారా చంద్రబాబు నాయుడు అని ఆయన గుర్తుచేశారు. ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లాలన్నది తెలుగుదేశం పార్టీ సేవా దృక్పథమని, అదే “ప్రజల వద్దకు పాలన” అనే చంద్రన్న ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మడి బుల్లమ్మ, సీనియర్ నాయకులు మడి నరసన్న దొర, తాటి రామయ్యమ్మ, వెల్ఫేర్ అసిస్టెంట్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడంపై గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# శ్రీశైల దేవస్థానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం







**శ్రీశైలం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించబడ్డాయి. దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు, ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు, పలువిభాగాల అధికారులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా ఈ ఉదయం గం. 10.00లకు ఆలయప్రాంగణంలోని శ్రీగోకులం ఆధునీకరణ పనులకు భూమిపూజ జరిపించబడింది. తరువాత గంగాధర మండపం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విరాళాల స్వీకరణ కేంద్రం ప్రారంభించబడింది. ఈ నూతన విరాళాల కేంద్రంలో మొదటి విరాళంగా ఎస్ .ఆర్.ఆర్. వెంకట శివ సాకేత్ వర్మ, గవరవరం, కొయ్యలగూడెం మండలం, ఏలూరు జిల్లా వారు రూ. 1,01,116/-లను అన్నప్రసాద వితరణకు విరాళంగా అందజేశారు. ఆ తరువాత పరిపాలనా కార్యాలయంలో ధర్మకర్తల మండలి అధ్యక్షుల వారి చేంబరుకు ప్రారంభోత్సవం జరిపించబడింది. ఈ కార్యక్రమం తరువాత శ్రీస్వామివారి స్పర్శదర్శనం మరియు అతిశీఘ్ర దర్శన టిక్కెటుదారులకు ఉచిత లడ్డుప్రసాదాలు అందజేత కార్యక్రమాన్ని ప్రారంభించబడింది. చివరగా అమ్మవారి ఆలయ వెనుకభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన కైలాసకంకణాల విక్రయ కేంద్రం ప్రారంభించబడింది. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతు గుంట రమేష్‌నాయుడు మాట్లాడుతూ ఆలయప్రాంగణంలోని శ్రీగోకులాన్ని దాత సహకారంతో ఆధునీకరించడం జరుగుతుందన్నారు. ఈ ఆధునీకరణ పనులకు నాగ దుర్గ ప్రసాద్ కళామందిరం, హైదరాబాద్ వారు ముందుకు వచ్చారన్నారు. ఆలయ వైదికకమిటీ, ఇంజనీరింగ్ మరియు దేవస్థానం సహాయ స్థపతి వారి సూచనలను అనుసరించి శ్రీగోకులాన్ని ఆధునీకరిస్తామన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ భక్తులు ఆయా విరాళాలు చెల్లించే వీలుగా నూతన విరాళాల కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా స్పర్శదర్శనం మరియు అతిశీఘ్రదర్శన భక్తులకు ఉచిత లడ్డు ప్రసాదం అందజేయు కార్యక్రమం కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. శ్రీస్వామివారి స్పర్శదర్శనం టిక్కెట్టుదారులకు రెండు లడ్డుప్రసాదాలు, అతిశీఘ్రదర్శన టిక్కెట్టుదారులకు ఒక లడ్డు ప్రసాదం ఉచితంగా అందజేస్తున్నామన్నారు. భక్తులందరికీ కూడా కైలాసకంకణాలను కొనుగోలు చేసేందుకు వీలుగా అమ్మవారి ఆలయం వెనుకభాగంలో కైలాక కంకణాల విక్రయ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా దాత సహకారంతో ఆలయంలోని శ్రీగోకులాన్ని ఆధునీకరణ పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ భక్తులందరు కూడా సులభంగా ఆయా విరాళాల పథకాలకు విరాళాలు సమర్పించేందుకు వీలుగా గంగాధర మండపం వద్ద విరాళాల సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విరాళాలసేకరణ కేంద్రంలో భక్తులు అన్నప్రసాద వితరణ, గోసంరక్షణ, ప్రాణదానట్రస్టు మొదలైన దేవస్థాన విరాళాల పథకాలకు ఆయా మొత్తాలను విరాళాల కేంద్రంలో సమర్పించవచ్చునన్నారు. భక్తులు తమ శక్తికొలది ఎంతమొత్తమైనా విరాళంగా చెల్లించవచ్చునని అన్నారు. ఆయా విరాళాల పథకాలకు రూ. 50,000 ఆ పై మొత్తాన్ని విరాళంగా చెల్లించే దాతలకు నిబంధనల మేరకు ఆయా సదుపాయాలు కల్పించబడుతాయన్నారు. శ్రీస్వామివారి స్పర్శదర్శనం మరియు అతిశీఘ్రదర్శనం టిక్కెట్టుదారులు లడ్డు ప్రసాదాల విక్రయకేంద్రంలోని కౌంటరు నెం. 9 మరియు 10 ద్వారా లడ్డు ప్రసాదాలను ఉచితంగా పొందవచ్చునన్నారు. భక్తులందరూ ఆలయం నుంచి వెలుపలకు వచ్చిన వెంటనే కైలాసకంకణాలను కొనుగోలు చేసేందుకు వీలుగా ఆలయ వెనుకభాగంలో ఈ విక్రయకేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి సభ్యులు బి. రవణమ్మ,, భరద్వాజశర్మ, జి. లక్ష్మీశ్వరి, . జిగంగమ్మ, శంకరశెట్టి పిచ్చయ్య, ఎ. అనిల్‌కుమార్ . జివెంకటసుబ్బారావు, చిలుకూరి కాశీనాథ్, .సుబ్బలక్ష్మి,.యు.శివమ్మ,జిల్లెల శ్రీదేవి పాల్గొన్నారు. అలాగే ప్రత్యేక ఆహ్వానితులు కట్ట సుధాకర్రెడ్డి, వి. వెంకటేశ్వర్లు,ఎ. శ్రీనివాసులు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీగోకులంభూమిపూజ కార్యక్రమములో దాత నాగదుర్గాప్రసాద్, సాయిస్కిల్స్ కళామందిరం,హైదరాబాద్ వారు కూడా పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం చర్యలు

**గోకవరంలో ఎస్.టీ. హాస్టళ్లలో 180 మందికి బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు**



**గోకవరం, డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో గిరిజన విద్యార్థుల ఆరోగ్య భద్రత గోకవరం మండల కేంద్రంలోని ఎస్.టి. పోస్టు మెట్రిక్ బాలుర, బాలికల హాస్టళ్లలో సోమవారం బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు. కమీషనర్ ట్రైబల్ వెల్ఫేర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, మొత్తం 180 మంది విద్యార్థినీ విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించి వారి బ్లడ్ గ్రూపులను నమోదు చేశారు. ఈ పరీక్షలను ల్యాబ్ టెక్నీషియన్ ఝాన్సీ రాణి పద్ధతిగా నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా వైద్య సహాయం అందించేందుకు ప్రతి విద్యార్థి రక్త గ్రూప్ వివరాలు తెలుసుకోవడం ఎంతగానో అవసరమని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు శంభుడు, సూర్యం పర్యవేక్షణ చేపట్టగా, ఆరోగ్య శాఖకు చెందిన ఎమ్.ఎల్.హెచ్.పి లు కరుణాకర్, సాత్వి, రవి, అలాగే ఎమ్.పి.హెచ్.ఏలు పవన్, రమణ కీలక పాత్ర పోషించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతూ చేపడుతున్న చర్యలు శుభపరిణామమని హాస్టల్ సిబ్బంది పేర్కొన్నారు. ఈ బ్లడ్ గ్రూపింగ్ పరీక్షల ద్వారా విద్యార్థుల ఆరోగ్య సమాచారాన్ని సక్రమంగా నమోదు చేయడం ద్వారా భవిష్యత్‌లో వైద్య సేవలు మరింత వేగంగా అందించేందుకు ఉపయోగపడుతుందని అధికారులు స్పష్టం చేశారు.

## పెద్దనాపల్లిలో జరిగే గౌరీ దేవి ఉత్సవాలకు మళ్ళ సురేంద్రను ఆహ్వానించిన కమిటీ సభ్యులు



**ఏలేశ్వరం, డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా పెద్దనాపల్లిలో గౌరీ సంఘం అధ్వర్యంలో డిసెంబర్ 10న నిర్వహించనున్న గౌరీమాత మహొత్సవానికి ముఖ్య అతిధిగా హాజరుకావాలని రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్రకు ఆ సంఘ పెద్దలు కోడెల శివన్నారాయణ,శరకణం రాంబాబు,భీశెట్టి సత్తిబాబు,ఆడారి అప్పన్న,శరకణం ఈశ్వరుడు,పెంటకోట సత్తిబాబు,బుద్ధ ఈశ్వరరావు,మళ్ల ప్రసాద్ పిలుపు మేరకు పెద్దనాపల్లి యూత్ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు.అనకాపల్లిలోని సురేంద్ర స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అహ్వాన పత్రికను అందచేసారు.ఈ సందర్భంగా మళ్ల సురేంద్ర మాట్లాడుతూ పెద్దనాపల్లిలో గౌరీ పరమేశ్వరుల మహొత్సవం ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నందుకు కమిటీ సభ్యులను అభినందించారు. అలాగే డిసెంబర్ 10 న జరిగే గౌరీమాత మహొత్సవానికి విధిగా హాజరవుతానని సురేంద్ర తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పెద్దనాపల్లి గౌరీ సంఘ ప్రతినిధులు వేగి వీర ప్రభాకర్,వేగి నగేష్,పెంటకోట శ్రీను,మళ్ల మురళి,పొలమరశెట్టి తేజ,పొలమరశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాలలో ఈనాడు ఆధ్వర్యంలో డిబేట్ పోటీలు



**పుల్లల చెరువు డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాల నందు సోమవారం ఈనాడు ఆధ్వర్యంలో వతృత్వ (డెబిట్) పోటీలలో భాగంగా ఈనాడు యాజమాన్యం వారు దేబిడ్ పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులు ప్రథమ బహుమత హసీనా ( ఫస్ట్ ఇయర్ )ద్వితీయ బహుమతి, ఎస్ దీపిక ఫస్ట్ ఇయర్), తృతియా బహుమతి %దీ%. అంకిత బాయి (సెకండ్ ఇయర్), లు సాధించారు. వారికి కళాశాల ప్రధాన ఉపాధ్యాయులు, %ఖ%. అంకమ్మరావు , ఉపాధ్యాయులుబీ ఈనాడు సభ్యులు, ప్రకాశ్, పెద్ద బాబు, చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె అంకమ్మరావు మాట్లాడుతూ.. విద్యతోపాటు ఇతర వ్యాపకాల్లో కూడా బాలబాలికలు రాణించాలన్నారు. ఈనాడు ఆధ్వర్యంలో ఇలా డిబేట్ పోటీలు నిర్వహించడం, విద్యార్థుల్లోని సృజనాత్మకతను బయటకు తీయడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల (ప్రధాన ఉపాధ్యాయులు %ఖ% అంకమ్మ రావు, %ూ.ా్యా%. బాలు నాయక్, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాలుగొనడం జరిగింది.

## రామిశెట్టి నాని ఆధ్వర్యంలో ఇంచార్జి ముద్రగడ గిరిబాబుని కలిసిన వైసీపీ శ్రేణులు



**ప్రత్తిపాడు, డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు.సోమవారం ప్రత్తిపాడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి నాని ఆధ్వర్యంలో ప్రత్తిపాడు మండలంలో ఉన్న వెంకటనగరం,తోటపల్లి గ్రామాలకు చెందిన పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు కిర్లంపూడి ముద్రగడ నివాసంలో ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి గిరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలింబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా,రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గిరిబాబును కలిసిన వారిలో మాజీ సర్పంచ్ కోరాపు గంగరాజు,ముప్పిడి నూకరాజు,ఏనుగు మరిడియ్య,యెనుముల దొరబాబు,సింహాద్రి కుమార్ బాబు,అనిశెట్టి వీరబాబు,నాగం శివరామకృష్ణ,సింహాద్రి రామన్నదొర, సింహాద్రి గొల్లబాబు,తోట నాగేశ్వరావు,సింహాద్రి సాయి, మలిరెడ్డి నాగేంద్ర,మలిరెడ్డి బాబి,కాబోజు మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు.

## పునీత శౌరీవారి మహొత్సవాలలో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** గుంటూరు బిషప్ భాగ్యరావు ఆద్వర్యంలో నాదెండ్ల మండలం మల్లాయపాలెం గ్రామంలో పునీత శౌరివారి మహొత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని అక్కడ నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రార్థన మందిరం శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ భాగ్యరావు ఆశీస్సులు అందరికీ ఉండాలని వారి చేతుల మీదుగా ఈ కార్యక్రమం మల్లాయపాలెంలో చేయటంతో ఈ నేల పునీతం అయినట్టు తెలిపారు. ప్రార్థన మందిరం ఏర్పాటు చేయటం ఒక మంచి కార్యక్రమంగా దానిని పూర్తి చేయటానికి కొంతమేరకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రత్తిపాటి తెలియజేశారు. అరాచకాలు, అక్రమాలు జరుతున్న సమయంలో ఎదురొడ్డి అండగా నిలబడిన అంబేద్కర్ యూత్ కు అభినందనలు తెలిపారు. భాగ్యరావు సందేశాలతో యేసుప్రభు వారి బోధనలతో మంచి మార్గంలో పయనించి, సుఖశాంతులతో, మంచి ఆరోగ్యతోటి, మంచి అభివృధి చెందాలని యేసుప్రభుని వేడుకుంటున్నానని ప్రత్తిపాటి అన్నారు.

## వెలుగోడు పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి





**వెలుగోడు,శ్రీశైలం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం నియోజకవర్గం వెలుగోడు మండలం వేల్పనూరు గ్రామం నందు ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి స్వయంగా లబ్ధిదారుల ఇళ్లవద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేసి వారి బాగోగులు తెలుసుకున్న ఎమ్మెల్యే గారు. పేదల సంక్షేమం కోసం సీఎం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్నా లబ్ధిని వివరించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

అఖండ భూమి

మంగళవారం 02-12-2025

## రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " ఈరోజు అనగా ది. వి. 01.11.2025 వ తేదీన

పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం", (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా పోలీస్

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పి.ఎస్.,



**రాజమహేంద్రవరం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు. నేటి పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం" కార్యక్రమానికి 33 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది.

## గోదావరిలో గుర్తుతెలియని మృతదేహం.



**ఆలమూరు,డిసెంబర్ 1(అఖండ భూమి న్యూస్):** డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ రావులపాలెం గోదావరినది మధ్యలో గుర్తుతెలియని మృతదేహని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఆలమూరు ఎస్సై జి.నరేష్ సిబ్బంది పలువురు సాయంతో బయటకుతీశారు. ఎస్సై మాట్లాడుతూ గుర్తతెలియని వ్యక్తి చనిపోయి మూడు రోజులు కావచ్చునని తెలిపారు. అతని వయసు సుమారు 50 సంవత్సరాలు ఉంటుందని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం స్థానిక హాస్పిటల్ కి తరలించారని ఎస్సై వివరించారు. పూర్తి వివరాలు దర్యాప్తు చేసి వెల్లడిస్తామని ఎస్సై నరేష్ తెలియజేశారు.

## పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం", (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా పోలీస్

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పి.ఎస్.,



**రాజమహేంద్రవరం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు. నేటి పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం" కార్యక్రమానికి 33 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది.

## క్రిష్ణగిరి సొసైటీ సీఈవో శివన్న సస్పెండ్



**క్రిష్ణగిరి డిసెంబర్1(అఖండ భూమి న్యూస్)** క్రిష్ణగిరి సొసైటీ కార్యాలయంలో సీఈఓగా పనిచేస్తున్న కె.శివన్న ను సస్పెండ్ చేసిన్నట్లు సోమవారం సొసైటీ చైర్మన్ కెఈ శేషాద్రి తెలిపారు. సొసైటీ సీఈఓ గా పనిచేస్తున్న శివన్న క్రిష్ణగిరి ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ నందు బిజినెస్ కరస్పాండెంట్ తోపాటు వెలుగు కార్యాలయంలో ఆగవేలి గ్రామ బుక్ కీపర్ గా ఒకటి కంటే ఎక్కువగా పలువిధాలుగా విధులు నిర్వర్తించి ప్రభుత్వం నుండి జీతభత్యాలు తీసుకున్నట్లు విచారణలో తేలింది. ఒకే వ్యక్తి ఏకకాలంలో బహుళ ఉద్యోగములు నిర్వర్తించి ప్రభుత్వాన్ని మోసగించినందుకు సర్వీస్ రూల్స్ ప్రకారం శివన్నను క్రిష్ణగిరి సొసైటీ సీఈఓ గా విధుల నుండి తొలగిస్తున్నట్లు చైర్మన్ కెఈ శేషాద్రి ఉత్తర్వులు జారీ చేశారు.

## శ్రీశైలంనియోజకవర్గానికి సీఎం సహాయ నిధి.పేదలకు పెన్నిధి





**వేల్పనూరు, శ్రీశైలం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** నేడు వేల్పనూరు నందు శ్రీశైలం నియోజకవర్గం నకు చెందిన 48 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.51,06,083/- ల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలి పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు చేస్తున్నాం. అని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు తెలిపారు

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం



**దేవనకొండ డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** కరివేముల గ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఎన్టీఆర్ భరోసా' పథకంలో భాగంగా పింఛన్‌ల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. సామాజిక భద్రతా పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకాన్ని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి గారు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బుజ్జమ్మ గారు వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, పక్షవాతం వంటి తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారులకు పింఛన్‌లను అందజేశారు. లబ్ధిదారులతో పలుకరించిన వారు వారి సమస్యలను అడిగి తెలుసుకొని ప్రభుత్వం ఎల్లప్పుడూ వెన్నంటే ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, "సంక్షేమమే లక్ష్యం%౯% ప్రతి కుటుంబం ఆనందంగా జీవించేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. అధిక పారదర్శకతతో లబ్ధిదారుల వద్దకే ప్రభుత్వం సంక్షేమం చేరుతున్నది" అని పేర్కొన్నారు. వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బుజ్జమ్మ మాట్లాడుతూ, "సమాజంలోని అట్టడుగు వర్గాల అభివృద్ధే మా ప్రాధాన్యం. పింఛన్ పెంపుతో వేలాది కుటుంబాలు ఉపశమనం పొందుతున్నాయి" అన్నారు. కార్యక్రమంలో దేవనకొండ ఎంపీడీఓ గారు, సచివాలయ సిబ్బంది, మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ ఉచిరప్ప, మాజీ సర్పంచ్ బడే సాహెబ్, గిడ్డయ్య గౌడ్, వివిధ గ్రామాల టిడిపి కార్యకర్తలు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశాంతంగా, భక్తి భావంతో సాగింది.

## డిసెంబర్ 1 నుండి 6 వరకు ఉమ్మడి జిల్లాలలో తెలంగాణ రైసింగ్ 2047 ఉత్సవాలు....

**ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి....**




**హైదరాబాద్ డిసెంబర్ 1.(అఖండభూమి న్యూస్):** డిసెంబర్ 1 నుండి 6 వరకు ఉమ్మడి జిల్లా కేంద్రాలలో జరుగుతున్న తెలంగాణ రైసింగ్ 20047 సమ్మేట్ ఉత్సవాల విజయవంతం కోసం ప్రభుత్వం విస్తృత కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కులు పాల్గొని రెండు సంవత్సరాల ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ప్రగతిపై ప్రజలకు దశాదిశా నిర్దేశం చేయనున్నారు. రాష్ట్ర అభివృద్ధి విజన్ 2047 ను ప్రజలకు చేరువ చేయాలనే ప్రధాన లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే అన్ని కార్యక్రమాలు చేపట్టింది. డిసెంబర్ 7న హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, నిపుణులు, విధాన నిర్ణేతలతో రాష్ట్ర భవిష్యత్తు, అభివృద్ధి ఎజెండాపై విస్తృతంగా చర్చలు నిర్వహించనున్నారు....

# అక్రమ మైనింగ్‌కు నిరసన ఐటిడిప కార్యాలయం వద్ద ఆదివాసీ సంఘాల ధర్నా







12/1/25, 1:07 PM — Print Preview

అర్జీ రశీదు

PGRS - Collectorate
Monday
Alluri Seetharama Raju

| | | | |
|---|---|---|---|
| Grievance No | ASR202512014340 | అర్జీ నమోదు తేది | 01-12-2025 |
| అర్జీ విభాగము | Police-->Crime->Crime Against Sc Sts | | |
| పేరు | KUNJA SRINU | ఫోను | 7995036822 |
| జిల్లా | Alluri Seetharama Raju | మండలము | Rampachodavaram |
| సచివాలయము | RAMPACHODAVARAM1-(R), 10490685 | ప్రస్తుత నివాసం | 10491229, 10491229, YETAPAKA-(R), 10491229, Nellipaka, Alluri Seetharama Raju |
| పరిష్కరించు అధికారి | Rampachodavaram Circle, Alluri Seetharama Raju | | |
| గడువు | 3 Day(s) | పరిష్కరించు గడువు తేది | 04-12-2025 |
| ఎన్రోల్మెంట్ ఆపరేటర్ | Collector & District Magistrate,Alluri Seetharama Raju | | |

గమనిక! మీ యొక్క ఫిర్యాదు స్థితి కొరకు 1100 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోను చేసి **Grievance No** చెప్పగలరు.

**రంపచోడవరం, డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో నరసాపురం ప్రాంతంలో నల్లరాయి క్వారీల కారణంగా పంట పొలాలు నాశనం అవుతున్నాయని, నివాస గృహాలు పగుళ్లు పడుతున్నాయని, విచ్చలవిడిగా జరుగుతున్న బాంబ్ బ్లాస్టింల వల్ల ఆస్తి నష్టం, పర్యావరణ కాలుష్యం తీవ్రంగా పెరుగుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై గత ఎనిమిది నెలలుగా బాధితులు మరియు ఆదివాసి సంక్షేమ పరిషత్ శాంతియుతంగా పోరాటం సాగిస్తుండగా, ఆ ఉద్యమాన్ని అణిచివేసేందుకు మైనింగ్ మాఫియా, స్థానిక రెవిన్యూ, మైనింగ్, పోలీసు శాఖల అధికారులు కుమ్మక్కయ్యారని నిరసిస్తూ సోమవారం రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.బాధితులకు అండగా నిలిచిన ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులపై దాడులు చేయించడమే కాకుండా, దాడులకు గురైన వారిపైనే కేసులు నమోదు చేయడం, గ్రామ బహిష్కరణ కేసులను తప్పుదోవ పట్టించడం తీవ్ర అన్యాయమని ధర్నాలో పాల్గొన్న నాయకులు ఆరోపించారు. అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం అందజేసి, రంపచోడవరం ఎమ్మార్వో, మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్, పోలీసు శాఖ అధికారులు కలిసి చేస్తున్న కుట్రలను వివరించారు.స్పందించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి విచారణకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కాకి మధు మాట్లాడుతూ, ఏజెన్సీలో చట్టవిరుద్ధ మైనింగ్‌కు కొమ్ము కాస్తూ బాధితులపై దాడులకు పురిగొల్పుతున్న అధికారులపై ఎస్సీ%-%ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు తమ బాధ్యతలను నిర్లక్ష్యం చేయడం వల్లే బాధితులపై దాడులు జరుగుతున్నాయని, మైనింగ్ మాఫియాలకు అండగా నిలిచే అధికారులు, కొంతమంది ఆదివాసీ ద్రోహులు ఈ దాడులకు బాధ్యులని తీవ్రంగా విమర్శించారు. అక్రమ మైనింగ్ వల్ల జరుగుతున్న నష్టాన్ని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ, స్థానిక అధికారులు ఐటిడిఏ అధికారిని తప్పుడు నివేదికలతో తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. క్వారీపై ఫిర్యాదు చేసినందుకు గ్రామ బహిష్కరణ జరిగిన అంశంపై జిల్లా ఎస్పీకి కూడా తప్పుదారి పట్టించే నివేదికలు పంపారని మండిపడ్డారు. ఈ వ్యవహారంపై ప్రత్యేక అధికారులతో క్షేత్రస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మైనింగ్‌కు అండగా నిలిచిన అధికారులు ఇప్పటివరకు తీసుకున్న ముడుపులు కచ్చితంగా కక్కిస్తామని హెచ్చరించారు. బాధితుల తరపున ఆదివాసి సంక్షేమ పరిషత్ శాంతియుత ఉద్యమాన్ని కొనసాగిస్తుందని, ఈ పోరాటం దశలవారీగా మరింత ఉధృతం అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల సూర్యనారాయణ, తెల్లం లక్ష్మణ్ రావు, డివిజన్ అధ్యక్షులు మోడిగా నూకరాజు, ప్రధాన కార్యదర్శి జోడి ప్రదీప్ కుమార్ దొర, పీతా ప్రసాద్, కారు అరుణ కుమారి, పోడియం అరుణ కుమారి, బల్లెం గంగాభవాని, చోడి ఏడుకొండలరావు, కంగాల అబ్బాయి దొర, కూర చిట్టి బాబు, చిలకమ్మా, చోడి అనిల్ కుమార్ దొర తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నాకు జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంఘం మద్దతు ప్రకటించింది.

# కసప్ యాప్ ను రద్దు చేయాలి..

మండలంలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి..

దేవనకొండ వ్యవసాయ కార్యాలయం ముందు

వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం..



**దేవనకొండ డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** పత్తి రైతులు తమ ఉత్పత్తులను సిసిఐ కు విక్రయించాలనుకున్న రైతులకు కసప్ యాప్ తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందని నెలల, రోజుల తరబడి కూడా స్లాట్ బుక్ కావడం లేదని కసప్ యాప్ రద్దుచేసి టోకెన్ సిస్టం ను ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ ,సిపిఐ మండల కార్యదర్శి నరసరావు లు డిమాండ్ చేశారు.సోమవారం వివిధ గ్రామాల రైతులతో కలిసి వామ పక్ష పార్టీలు వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున సిపిఎం మండల కమిటీ సభ్యులు యూసుఫ్ అధ్యక్షతన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో రైతాంగం పత్తిని విక్రయించడానికి తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కసప్ యాప్ ద్వారా వేళ్ళ మీద లెక్కపెట్టేటన్ని స్లాట్స్ మాత్రమే బుక్ అవుతున్నాయని ఆరోపించారు. మండల రైతులంతా సచివాలయం దగ్గర, వ్యవసాయ శాఖ కార్యాలయం దగ్గర పడిగాపులు కాస్తూ తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్లాట్ బుకింగ్ పద్ధతిలో ప్రభుత్వాలు తీసుకువచ్చిన ఆన్లైన్ బుకింగ్ సిస్టం లోప భూష్టంగా ఉందని విమర్శించారు. గతంలో సిసిఐ కొన్నట్లుగా ఆయా ప్రాంతాల రైతులు ,వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ శాఖల అనుసంధానంతో టోకెన్ సిస్టం ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని తద్వారా రైతులు తమ ఉత్పత్తులు అమ్ముకోవడానికి సజావుగా ఉండేదని పేర్కొన్నారు. అదేవిధంగా కష్టపడి మిల్లు దగ్గరికి పత్తిని తీసుకెళ్తే రకరకాల నిబంధనల పేరుతో పత్తిని కొనుగోలు చేయడం లేదని రైతులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్న మిల్లులపై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా మండలంలో పత్తి పంట విస్తారంగా రైతులు వేశారని దేవనకొండ మండల కేంద్రంలో సిసిఐ కేంద్రాన్ని ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉల్లి, పత్తి ధరలకు కనీస మద్దతు ధరను మరింత విస్తృతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం మండల నాయకులు అశోక్, మహబూబ్ బాషా, బజారి, గాజుల శ్రీనివాసులు, హరిచంద్ర ,శంకర్ ,కోమేష్ మహేంద్ర, నాగేంద్ర, సుధాకర్, బలరాముడు, రంగడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు









**శ్రీశైలం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగాశ్రీమారుతి ఆర్ట్స్ అకాడమీ, మహబూబ్‌నగర్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, మూషికవాహన, తాండవ నృత్యం, అఖిలాండేశ్వరి, శంభో శివశంభో , తాండవనృత్యకరీ, ఓం నమశ్శివాయ తదితర గీతాలకు సహస్ర, వీణాధరి, శృతిక, దివ్య, ప్రణతి, అనురాధ, అక్షర, మధుశ్రీ, అపర్ణ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# అయ్యప్ప మాలదారులతో కలిసి గిరి ప్రదక్షిణ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల









**యాదగిరిగుట్ట డిసెంబర్ 1.(అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రం పైన యాదగిరిగుట్ట లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం, అయ్యప్ప మాలదారుల ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించిన గిరి ప్రదక్షణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. యాదగిరి దేవస్థానం వారు ప్రతి సంవత్సరం నిర్వహించే తరహాలో ఈ సంవత్సరం కూడా అయ్యప్ప స్వాములచే గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమంది అయ్యప్ప స్వామి మాలాధారణ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 5 గంటలకే ఎమ్మెల్యే అయ్యప్ప స్వాముల గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇలాది మంది అయ్యప్ప స్వామి భక్తులు లక్ష్మీనరసింహస్వామి గోవిందా, స్వామియే శరణం అయ్యప్ప అంటూ మహా గిరి రక్షణ పాల్గొన్నారు. గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు నేరుగా గర్భాలయ దర్శనాన్ని ఆలయ అధికారులు కల్పించారు. ఆలయ అధికారులు స్వాములకు కూడా స్వామివారి లడ్డు ప్రసాదాన్ని ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్పు మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి అయ్యప్ప మాల వేసుకున్న భక్తులు వేల సంఖ్యలో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి గిరిప్రదక్షిణలు పాల్గొనడం సంతోషకరమని అన్నారు.ప్రతి సంవత్సరం ఆనవైతిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఆధ్యాత్మిక భావనకు సూచన అని చెప్పారు.....

# బీసీ జన సేన జాతీయ అధ్యక్షులు చంద్రశేఖరప్ప ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు సన్మానం

బీసీ జన సేనను అభినందించిన ఎమ్మెల్యే



**రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** ఉద్యమ ఉజ్వల పుస్తకాన్ని ఎమ్మెల్యేకు అందజేసిన బిసి జనసేన నేతలు జనాల్లోకి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బీసీ జనసేన అంకిత భావంతో దూసుకుపోవాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం షాద్ నగర్ లో బీసీ జనసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర ఆధ్వర్యంలో సంఘం నాయకులు పెద్ద ఎత్తున స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులను కలుసుకొని నూతన సంఘం ఏర్పాటు ఆవశ్యకతను వారికి వివరించారు. ఆర్ కృష్ణయ్య ఉద్యమ ప్రస్థానం కు సంబంధించిన ఉద్యమ ఉజ్వల పుస్తకాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా బీసీ జనసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప సంఘం ప్రధాన నాయకులు జక్కుల జలజ భాగ్యలక్ష్మి గౌడ్, స్రవంతి రాజ్ మేకల వెంకటేష్ చందులాల్ జమాల్పూర్ గడ్డమీద రమేష్ పుష్పమ్మ అరుణ రాములు గౌడ్ భావన శివ తదితరులు పాల్గొన్నారు

**త్వరలోనే బీసీ జనసేనతో సమావేశం..**

త్వరలోనే బీసీ జనసేనతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన అనుచరులకు ఆదేశించారు. బీసీల ఆత్మగౌరవం కోసం అభ్యున్నతి కోసం పనిచేస్తున్న జనసేన నాయకులతో కలిసి తాను కూడా పనిచేసేందుకు ఆయన సుముఖత వ్యక్తం చేశారు. భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి ఓసారి కూర్చొని అందరం కలిసి మాట్లాడాల్సిన అవసరం ఉందని త్వరలోనే ఈ ఎన్నికల కార్యక్రమాలు అనంతరం సమావేశంలో అనేక విషయాలు చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు అండగా నిలబడేందుకు తన వంతు కృషిగా జనసేనతో కలిసి నడవడానికి తనకు సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పలువురు జనసేన నాయకులను అదేవిధంగా మహిళ నాయకురాలను ఆయన శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ నేతలతో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘునాయక్, మహమ్మద్ ఇబ్రహీం, ముబారక్ అలీఖాన్, రాజు నాయక్ తదితరులు ఉన్నారు..

# మునుగోడు నియోజకవర్గం లో ఊరి బయటే వైన్ షాపులు...!!!

### ఒంటి గంటకే షాపులు ఓపెన్




**మునుగోడు డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గం లో వైన్ షాపుల నిర్వహణ విషయంలో గౌరవ శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనల ప్రకారమే మద్యం షాపులు దక్కించుకున్న యజమానులు ఊరి బయటే వైన్ షాపులను ఓపెన్ చేశారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే విక్రయాలు మొదలు పెట్టారు.. సాయంత్రం 6 గంటలకు పర్మిట్ రూంలోకి అనుమతిస్తున్నారు..మద్యం షాపులకు కొత్తగా టెండర్లు వేసే సందర్భంలోనే మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మద్యం షాపులు దక్కించుకునే యజమానులకు బెల్ట్ షాపులు నిర్వహించొద్దని సిండికేట్ అవ్వకూడదని, ఊరి బయటే మద్యం విక్రయాలు జరపాలని, పర్మిట్ రూంలకు అనుమతించొద్దని పలు సూచనలు చేశారు రాజ్ గోపాల్ రెడ్డి. వీలైతే స్థానికంగా ఉన్న వ్యక్తులే మద్యం టెండర్లు వేసి దక్కించుకునేలా ప్రోత్సహించారు.. మద్యం టెండర్ల డ్రాలో కొన్ని మద్యం షాపులు స్థానికులు మరికొన్ని స్థానికేతరులు దక్కించుకున్నారు..మద్యం షాప్ టెండర్లు దక్కించుకున్న యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గంలో మద్యం షాపులు దక్కించుకున్న యజమానులతో హైదరాబాదులోని తన నివాసంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో మద్యం షాపులను మధ్యాహ్నం 1:00 తర్వాత తెరవాలని, 6 గంటల నుండి పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వాలని, బెల్ట్ షాపులకు మద్యం విక్రయించొద్దని సూచించారు. రాజగోపాల్ రెడ్డి సూచించిన అంశాలకు లోబడి మద్యం షాపులు నిర్వహిస్థామని మాట ఇచ్చారు మద్యం షాపులు దక్కించుకున్న యజమానులు.. ఈరోజు నుండి నియోజకవర్గ వ్యాప్తంగా కొత్త మద్యం షాపులు ఓపెన్ అయ్యాయి.. మునుగోడు నియోజకవర్గం లోని మండలాలలో ఊరి బయటే మద్యం దుకాణాలను ప్రారంభించి మధ్యాహ్నం 1:00 గంటల నుండి విక్రయాలు ప్రారంభించారు.అధిక తాగుడు వద్దు ఆరోగ్యమే ముద్దు అనే రాజగోపాల్ రెడ్డి సంకల్పానికి మద్దతుగా మద్యం షాప్ ల యజమానులు ఎక్కడపడితే అక్కడ విచ్చలవిడిగా దొరికే మద్యం వల్ల ఎంతోమంది యువకులు తాగుడుకు బానిసై తమ జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్న తీరును చూసి, విచ్చలవిడిగా మద్యం సేవించి గ్రామాలలో అకారణంగా ఘర్షణలకు తావిస్తున్న తీరును చూసి, మద్యానికి బానిసై అనారోగ్యాలకు గురై ప్రజలు చనిపోతున్న సంఘటనలు చూసి చలించిన మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బెల్ట్ షాపులను నిర్మూలించారు.. బెల్ట్ షాపులకు నిర్మూలించిన గ్రామాలకు అభివృద్ధి నిధులు కేటాయించారు.. దీంతో గ్రామాలలో ఆరోగ్యకరమైన వాతావరణ ఏర్పడి మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా క్రైమ్ రేటు తగ్గింది.. కొత్తగా మద్యం టెండర్ల ప్రక్రియ మొదలవగానే టెండర్ల ప్రక్రియలోనే మునుగోడులో మద్యం షాపుల నిర్వహణ, మద్యం నియంత్రణపై సూచనలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించారు... మునుగోడులో మద్యం షాపులు నిర్వహించాలనుకునే వాళ్ళు తాము సూచించిన పద్ధతిలోనే నిర్వహించాలని బహిరంగంగా చెప్పారు.. ప్రజలను ఆరోగ్యంగా, ఆర్థికంగా చిన్నభిన్నం చేస్తున్న మద్యం అధిక తాగుడు కు కళ్లెం వేయడానికి మద్యాన్ని నియంత్రించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.. రాజగోపాల్ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి మద్యం షాపుల యజమానులు తోడ్పాటును అందిస్తూ మద్యం షాపులను నిర్వహించడానికి ముందుకొచ్చారు.. మద్యం షాపుల నిర్వహణ నియంత్రణ విషయంలో రాజగోపాల్ రెడ్డి గారి సంకల్పానికి మద్యం షాపుల యజమానులు అందిస్తున్న తోడ్పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆదర్శప్రాయంగా మారనున్నది...

# సూర్యాపేట జిల్లాకు భీమిరెడ్డి నరసింహారెడ్డి గారి పేరు పెట్టాలి



### భీమిరెడ్డి త్యాగాలను ఆదర్శాలను

### భవిష్యత్తు తరాలకు అందించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ కి ఎం సి పి ఐ యు నాయకుల వినతి

**సూర్యాపేట, డిసెంబర్ 01,(అఖండ బూమి న్యూస్):** పోరాటాల పురిటి గడ్డ సూర్యాపేట జిల్లా కేంద్రంగా వీర తెలంగాణ సాయుధ పోరాటం సాగిందని ఆ పోరాటానికి నాయకత్వం వహించిన కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం గ్రామంలో జన్మించి ఆ పోరాట చరిత్రకు సాక్షిగా నిలబడ్డ ఆయన పేరు సూర్యాపేట జిల్లాకు పెట్టాలని ఎం సి పి ఐ యు జిల్లా నాయకత్వం అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ మాట్లాడుతూ బి ఎన్ గ పాతికేళ్ల పార్లమెంటరీ ఉద్యమ సారథిగా రాష్ట్రపతి అవార్డు గ్రహీతగా ,గోదావరి తాగునీరు, సాగునీరు, పేద ప్రజలకు అందించాలని పోరాటాలు నిర్వహించి కాలువను తీసుకొచ్చి నీళ్లతో నేడు రైతుల పంటపొలాలను సస్యశ్యామలంగా అందించిన గొప్ప మహనీయుడు భీమిరెడ్డి అని అన్నారు.తాను పుట్టింది అగ్రకులంలో అయినప్పటికీ సామాజిక న్యాయం పేరుతో అణగారిన కులాలు అట్టడుగు వర్గాలు రాజ్యాధికారంలోకి రావాలనీ 1997 డిసెంబర్ రెండో తారీఖున అన్ని కులాలను ఐక్యం చేసి సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లక్ష మందితో సామాజిక న్యాయ సభ జరిపిన చరిత్ర భీమిరెడ్డి దేనని తెలిపారు.వారి చరిత్రను వారు చేసిన త్యాగాలను రాజకీయ విలువలను ఆదర్శాలను ముందు తరాలకు అందించే విధంగా ప్రభుత్వం ప్రయత్నించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి నలుగురి రమేష్ సూర్యాపేట పట్టణ కార్యదర్శి నక్క శ్రీనివాస్ నాయకులు శ్రీ రామోజీ ఉమేష్ లింగంపల్లి ఓంకార్ కందుకూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'మానే'పట్ల స్థానికులు సానుకూలం ...!

- వివాద రహితుడు, పట్టణ అభివృద్ధి కాముకుడు
- అన్ని వర్గాల ప్రజలకు హితుడు
- మచ్చలేని ఉద్యమ నేత
- వేలెత్తి చూపించలేని వైనం
- అందుకే స్థానికులు 'మానే' వైపే

**భద్రాచలం, డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలు దాదాపు 12 ఏళ్ల తర్వాత జరుగుతుండటంతో స్థానికుల్లో హర్షాతిరేకం వ్యక్తం అవుతోంది. అయితే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, సిపిఎం,గోండ్వానా దండకారణ్య పార్టీ కూటమిగా ఏర్పడ్డాయి. సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ తరపున బరిలో నిలిచిన మానే రామకృష్ణ పట్ల స్థానికులు సానుకూలంగా ఉన్నట్లు అవగతం అవుతోంది.వీఆర్వోగా గతంలో పనిచేసి ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి మానే రామకృష్ణ తెలంగాణ ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ తరపున 2014లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు.అనంతరం రెండుసార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనకు టికెట్ రాకపోయినప్పటికీ పార్టీని మాత్రం వీడలేదు.పార్టీని అంటిపెట్టుకొని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సఫలీకృతులయ్యారు.భద్రాచలం పట్టణంలో మానేకు మంచి పేరే ఉంది.గిరిజనేతరులు ఈ పట్టణంలో అత్యధిక సంఖ్యలో ఉన్నారు.వీరందరికీ మానే నాయకత్వంపై సంపూర్ణ విశ్వాసం ఉంది.అందరితోనూ కలిసి ఉండటం,ఎటువంటి రిమార్కు కూడా తనపై లేకపోవటం మానేకు ఈ ఎన్నికల్లో కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు.మానే చక్కని వ్యక్తిత్వమే ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజల సంపూర్ణ మద్దతు లభిస్తుందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. హంగు ఆర్భాటం లేకుండా మానే నడవడిక,జీవన విధానం స్థానికులను ఆకట్టుకుంటోంది. ఎటువంటి వివాదాల్లో కూడా మానే తలదూర్చలేదు.భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ కూర్చి మానేకే అనుతుందని,హుందా వస్తుందని పలువురు మానే వైపే చూస్తున్నట్లు తెలుస్తోంది. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలతో మానేకు సత్సంబంధాలు ఉండటం కూడా కలిసి వచ్చే అంశంగా పలువురు భావిస్తున్నారు.మానే రామకృష్ణ సర్పంచ్ గా గెలిస్తే పట్టణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దటం హాయి అన్న ప్రచారం స్థానికంగా జరుగుతోంది. రాజకీయాలకతీతంగా 'మానే'ను గెలిపించుకోవడానికి



పట్టణ పెద్దలు,అన్ని వర్గాల ప్రజలు సంసిద్ధంగా ఉన్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి అవగతం అవుతోంది.

## ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ బాలు...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్లో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ ఆధ్వర్యంలో వరల్డ్ ఎయిడ్స్ డే 2025 ను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కు ఉత్తమ రక్తదాత గా ప్రశంస పురస్కారాన్ని జిల్లా డిఎమ్ హెచ్ఓ విద్యారాన్ వల్కర్, నోడల్ ఆఫీసర్ ప్రొఫెసర్ శరత్ లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రశంస పురస్కార గ్రహీత డాక్టర్ బాలు మాట్లాడుతూ వ్యక్తిగతంగా 78 సార్లు రక్తదానం చేయడమే కాకుండా,2007వ సంవత్సరం నుండి ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరుగుతుందని, ఇప్పటివరకు 25 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం,350 కు పైగా రక్తదాన శిబిరాలను నిర్వహించడం జరిగిందని,2023 వ సంవత్సరం నుండి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ ఐదు వేల యూనిట్ల రక్తాన్ని తక్కువ సమయంలో సేకరించి ప్రతిష్టాత్మకమైన ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో గుర్తింపు దక్కించుకున్న సంస్థలుగా కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) సంయుక్తంగా నిలిచాయని అన్నారు.రక్తదానానికి సహకరించుచున్న రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిటిసి కౌన్సిలర్ నాగరాజు,డిఆర్పి సుధాకర్,వర్ధ ఆర్గనైజేషన్,యస్ యస్ కె సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిద్దాం



**ఆత్మకూర్ ఎం డిసెంబర్ 1. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలో గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓబిసి సెల్ మండల అధ్యక్షులు బత్తినిఉప్పలయ్య గౌడ్ ప్రజలను కోరారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ప్రాతినిధ్యంలో అర్హులైన రైతులకు 2లక్షల రూపాయల రుణమాఫీ, గృహ విద్యుత్, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల మంజూరు లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ రాష్ట్రాన్ని నిలుపుతూ , శాశ్వత అభివృద్దే ధ్యేయంగా రైజింగ్ తెలంగాణ 2047 నినాదంతో తెలంగాణ కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక సర్పంచ్ ఎన్నికలో మద్దతు ఇవ్వాల్సిన అవశ్యకతను వివరించారు. ఆత్మకూర్ ఎం మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించి, ప్రజా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు....

## నల్ల చెరువును పర్యాటక కేంద్రగా తీర్చిదిద్దుతా .... ప్రభుత్వ విప్ బీర్ల హామీ....






**యాదగిరిగుట్ట డిసెంబర్ 1.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని నల్ల చెరువు సుందరీకరణ పనులకు సోమవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య నల్ల చెరువు సుందరీకరణ పనులకు భూమి పూజ చేసి, ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నల్ల చెరువును పర్యాటక కేంద్రగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. స్థానికులు ఉదయం కాలినడక చేసేవిధంగా, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలాగా ఏర్పాటు చేయడం కోసం, ఈ చెరువు సుధారికరణ పనుల ప్రారంభించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

### కాంగ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షులు కొరిమి ఓంకారము...



**చండూరు మండలం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న చండూరు మండలంలో 19 గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షులు కొరిమి ఓంకారము కోరారు.. సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.. ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాడే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ధన బలం కాదు, ప్రజాబలం ముఖ్యమని అన్నారు.. అభివృద్ధి సంక్షేమ పనుల కోసం పోరాడే కాంగ్రెస్ కార్యకర్తలను ఎన్నుకోవడం ద్వారా గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు.. ఎన్నికల్లో ఓటర్ల ప్రాలోభాలకు లోను కాకుండా, ప్రజల కోసం పనిచేసే మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలని ఆయన అన్నారు.. పేద ప్రజల కోసం నిరంతరం పోరాడే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన అభ్యర్థులకు సూచించారు...

## యువకిశోరంకి గెలుపుకి ఎదురేలేదు.... అభివృద్ధికి అడ్డే లేదు



**సారపాక, డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి ఎన్నో సంవత్సరాలుగా అంతంత మాత్రమే ఉండటం ఇటీవల కాలంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతుంది. ఇటీవల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు కేరాఫ్ అడ్రస్ గా ఎమ్మెల్యే పాయం గారు నిలిచారు.ఆయన అడుగుజాడలలో ఆయన ఆదేశాలు సూచనలు సలహాలతో ముందుకు సాగుతున్నటువంటి సారపాక కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కిషోర్ శివరాం నాయక్ కూడా అభివృద్ధి చేసి చూపిస్తానంటూ ప్రజలకు శబదం చేస్తున్నారు.చాప కింద నీరు లాగా ప్రచారాన్ని కొనసాగిస్తూ ప్రచారంలో ముందంజలో ఉన్నాడు.ఆయన అభిమానులు కిషోర్ నాయక్ గెలుపుకు ఎదురే లేదు.... అభివృద్ధికి అడ్డే లేదు అంటూ నినాదాలు చేస్తూ ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులే కిషోర్ నాయక్ గెలుపుకు రహదారులు అవుతాయని,ఆయన మంచితనమే ఆయనను గెలుపు గుర్రాన్ని ఎక్కిస్తుందని ఆయన వర్గాలు పేర్కొంటున్నాయి.చిన్ననాటి నుండి కష్టాలను అనుభవించి సర్పంచ్ అభ్యర్థిగా నిలబడే స్థాయికి వచ్చినట్లుగా ప్రజల కష్టాలను తీర్చడానికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని సారపాక గ్రామాన్ని సుందర నగరంగా తీర్చి దిద్దుతామనని ఈ సందర్భంగా తెలియజేశారు.

# అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ.

### ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి.

### డిప్యూటీ డిఎంహెచ్ వి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఎయిడ్స్ ర్యాలీ కార్యక్రమం.




**రంగారెడ్డి జిల్లా షాద్ నగర నియోజకవర్గం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** యువత మరియు కౌమార దశలో ఉన్న వారిలో హెచ్ఐవి/ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించడానికి మరియు ఎయిడ్స్ తగ్గించడానికి ఆరోగ్యం మరియు శాఖల సహకారంతో ఎయిడ్స్ పై నియంత్రణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు డిప్యూటీ డిఎంహెచ్ వి.విజయలక్ష్మి..సోమవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా షాద్ నగర్ వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బందితో కలసి ప్రభుత్వ ఆసుపత్రి నుండి చౌరస్తా వరకు డిప్యూటీ.డిఎంహెచ్వో.విజయలక్ష్మి జెండా ఊపి ర్యాలీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ లో మాట్లాడుతూ,,,జాతీయ సగటుకంటే తెలంగాణలో హెచ్ఐవీ కేసులు నమోదు అధికంగా ఉందని,అందుకే ఈ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని,ప్రజలలో చైతన్యం కలగాలన్నారు.యువత వ్యాధి సోకకుండా జాగ్రత్త వహించాలని కోరారు.వివిధ కార్యక్రమాల ద్వారా ఎయిడ్స్ నివారణ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నా మన్నారు.అనుమానితులు స్వచ్ఛందంగా ఆసుపత్రులలో ప్రభుత్వం అందిస్తున్న ఉచిత హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని చికిత్స చేసుకోవ డం ద్వారా జాగ్రత్తలతో సాధారణ జీవితం గడపవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో విజయలక్ష్మి తో పాటు డాక్టర్స్ కార్తీక్,జగదీష్, ప్రవీణ, ఉషా, హెల్త్ ఎడ్యుకేటర్ డాక్టర్ శ్రీనివాసులు,హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామ, చంద్రకళ, శ్వేత, ప్రభుత్వ జూనియర్ కళాశాల ట్రైనర్లు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## షాద్ నగర్ లో డ్రై ఫ్రూట్ హౌజ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు

### డ్రై ఫ్రూట్స్ శక్తిని పెంచుతాయి






**రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గంగర్ డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** జీర్ణక్రియను మెరుగుపరుస్తాయనీ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్డులో గల డ్రై ఫ్రూట్ హౌజ్ నూతన షాపును లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రైఫ్రూట్ హౌస్ నిర్వాహకులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షాపు ప్రారంభోత్సవం పురస్కరించుకొని ఆయన మీడియాతో మాట్లాడారు. డ్రై ఫ్రూట్ మన ఆరోగ్యం అంత జీవితానికి దోహదపడతాయని అన్నారు. అవసరమైన విటమిన్లు, ఖనిజాలు మరియు యాంటీఆక్సిడెంట్లు అందిస్తాయనీ ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి మరియు కడుపులో మంటను ఎదుర్కోవడంలో సహాయపడతాయన్నారు. అనేక రకాల డ్రైఫ్రూట్స్ మనిషి ఆరోగ్యం మతమైన జీవితంలో పాలుపంచుకుంటాయని ఇలాంటివి తినడం ద్వారా మరింత ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. షాద్ నగర్ లో ఇక్కడి ప్రాంత ప్రజల కోసం ఇంత పెద్ద షాపును ఏర్పాటు చేసి రకరకాల డ్రైఫ్రూట్ నాణ్యమైన ధరకు నాణ్యతగా విక్రయించడం సంతోషించేదగ్గ విషయమని యజమానులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ బాబర్ జర్నలిస్ట్ కేపీ, గిరిజన ఆదివాసీ కోఆర్డినేటర్ రఘునాయక్ సీనియర్ నాయకులు అగ్గనూర్ బస్వం మహమ్మద్ ఇబ్రహీం, రాజు నాయక్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, మాధవ యాదవ్, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు..

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 25 సంవత్సరాల తర్వాత కలిసిన మిత్ర బృందం
- ఆనందోత్సవాల మధ్య సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు



**బూర్గం పహాడ్ డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం,సారపాక లోని సెయింట్ తెరిసా పాఠశాల సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు వేదికైంది .సెయింట్ తెరిసా పాఠశాలలో 1991నుండి 2001 సంవత్సరం వరకు కలిసి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.25 సంవత్సరాల తర్వాత ఆనందోత్సవాల మధ్య సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో కలుసుకొని తమ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ...25 సంవత్సరాల తర్వాత ఇలా కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని,పదవ తరగతి తర్వాత ఉన్నత చదువులు చదివి ఉద్యోగరీత్యా కొంతమంది వ్యాపార రీత్యా ,కొంతమంది వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్నారని వారందరిని ఇక్కడ కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి ఉత్సవాలు జరపడం వలన మిత్రుల కష్టసుఖాలు తెలుసుకుని మేమున్నామ్మనే నమ్మకాన్ని అందరిలో కలిగించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో 1991 నుండి 2001 వరకు చదివిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలో మద్యం పట్టివేత



**సూర్యాపేట, డిసెంబర్ 01,(అఖండ బూమి న్యూస్):** దూరాజ్ పల్లి ఎక్స్ రోడ్ వద్ద సిబ్బంది తో యుక్తముగా వాహనాల తనిఖీ చేస్తుండగా %u+ 29 ౧% 0002 నెంబరు గల ఏర్టిగా కారును తనిఖీ చేయగా కారు యందు ఎటువంటి అనుమతులు లేకుండా (11) ఇంపీరియల్ బ్లూ క్వార్టర్ బాటిల్స్ కాటన్ లు సూర్యాపేట నుండి మున్యా నాయక్ తండా కు తరలిస్తుండగా కారు డ్రైవర్ ధారవత్ సైదా మరియు అట్టి సరుకు కొనుగోలు చేసిన వ్యక్తి ధరవాత్ నాగు లను విచారించి పంచనామా జరిపి మద్యాన్ని కారును సీజ్ చేసి చివ్వేంల పోలీస్ స్టేషన్ కు తీసుకు వచ్చి కేసు నమోదు చేసారు. సీజ్ చేసిన మొత్తం మద్యం 528 క్వార్టర్ బాటిల్స్ విలువ లక్ష రూపాయలు వుంటుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భముగా గ్రామాల యందు ఎవరైనా తమ ఇండ్ల వద్ద గాని షాపుల యందు గాని మరియు మద్యం రవాణా చేసినట్లు ఉంటే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొనబడునని చివ్వేంల ఎస్ఐ వి.మహేశ్వర్ హెచ్చరించారు..

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## ప్రొహిబిషన్, ఎక్సైజ్ నిబంధనలను ఉల్లంఘించిన మద్యం షాపులను రద్దు చేయాలి....

భారత మానవ హక్కుల సంస్థ డిమాండ్....



**ఆలేరు డిసెంబర్ 1, (అఖండభూమి న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన మద్యం విక్రయాల యజమానులు ప్రొహిబిషన్, ఎక్సైజ్ నిబంధనలను ఉల్లంఘిస్తే వైన్ షాపుల లైసెన్స్ రద్దు చేయాలని కోరుతూ భారత మానవ హక్కుల సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బబ్బురి పోశెట్టి, కార్యదర్శి మంగ నరసింహులులు డిమాండ్ చేస్తూ సోమవారం నాడు ఆలేరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ పరిధిలోని వైన్ షాపుల యాజమానులు గ్రామాలకు బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేయడం మూలంగా గ్రామాలలో పేద ప్రజలు మద్యానికి బానిస అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యానికి బానిసైనా మద్యం ప్రియుల కుటుంబాలు అనేక ఇబ్బందులతో సతమతం అవుతున్నాయని వివరించారు. పర్మిట్ రూములలో పొయ్యి (స్టవ్) పెట్టకూడదు అనే నిబంధనను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పరిమితి రూములలో మద్యం సేవించేవారు కేవలం నిలుచుండి మాత్రమే మద్యం సేవించాలి కానీ, అర్మీతు భూములలో కుర్చీలు, టేబుళ్లు వేయడం ద్వారా అక్కడ రోజంతా మద్యం సేవించి, మద్యం ప్రియుల కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయని అన్నారు. మద్యం షాపు యజమానులు నిబంధనలను ఉల్లంఘిస్తే లైసెన్సులు రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజాసంఘాల నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కార్యదర్శి బండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు....

## కోనాపూర్ సర్పంచ్ గా భాస్కర్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక...



**తుర్కపల్లి డిసెంబరు 1.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని కోనాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా చాలా భాస్కర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నాడు భాస్కర్ రెడ్డిని మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు ధనవత్ శంకర్ నాయక్, కార్యనిర్వహక అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్, ఓబీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గొప్ప లింగారెడ్డి, బీరకాయల అనిల్ కుమార్, ధ్యానబోయిన బొందయ్య, దత్తాయపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జేరిపోతుల కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు....

## అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ లిశ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప స్వామి మందిరంలో

ఓం శ్రీ పొన్నంబలవాసనే శరణం అయ్యప్ప





**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నేటికీ పదునాలుగవ ( 14 ) రోజు నిర్విరామంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల అనంతరం దాత శ్రీమతి శ్రీ ఖాజా పాషా, శ్యామల దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పూజా కార్యక్రమాల అనంతరం ఈ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, ప్రభుత్వ న్యాయవాది కంచి రాజగోపాల్ తో పాటు అన్నదాత కుటుంబసభ్యుల సమీర్ , హరీష తో పాటు జర్నలిస్టులు రంగనాథ్, లక్కాకుల రమేష్, బాల రాజేష్, సాక్షి శ్రీశైలం, నరసింహారెడ్డి, నిఘా కృష్ణ, ప్రవీణ్ యాదవ్, బైరబోని మహేష్, శ్రీశైలం, రాకేష్, సాయినాథ్ రెడ్డి, ఎస్ బి బాలు, షకీల్, రియాజ్, వారణాసి జగన్, ఇంజమూరు వెంకటేష్, బూర్గుల రమేష్, మల్చలం రమేష్, ఎరుపుల నరసింహ, రవితేజ, మిత్ర బృందాలు మురళీమోహన్, (అప్పి),మరియు శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిర కమిటీ అధ్యక్షులు లస్కర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రెటికల్ నందీశ్వర్, కోశాధికారి దాసరి కృష్ణయ్య, చింటూ స్వామి, మల్చలం మురళి, కూచి ప్రవీణ్, ముత్యాలు, ఈగ వెంకట్రాంరెడ్డి అలాగే శివమారుతీ అయ్యప్ప స్వామి సన్నిధానం స్వాములు, తదితర అయ్యప్ప భక్తులు,స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నారు. ? ?

## మండలంలో జోరుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల ప్రచారాలు...



**ఆలేరు డిసెంబర్ 1.(అఖండభూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని వివిధ గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కొలనుపాక గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి భీమభూమి హేమలత సంతోష్ గౌడ్ గ్రామంలోని స్వయంభుజంభ సహిత సోమేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకం చేసి, ఆశీర్వచనం తీసుకొని గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కొల్లూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జనగాం సుధా శ్రీపాల్ రెడ్డి గ్రామంలో విస్తృతంగా పర్యటిస్తూ, ఓటర్లను కలిసి తనకు అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. మోటకొండూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి భూమండల జయమ్మ శ్రీనివాస్ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యను యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, చాలు వాళ్ళతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ కార్యదర్శి గాజుల దశరథ, వెంకటేష్, ఆలేరు మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గ్యాదపాక దీప, తదితరులు పాల్గొన్నారు....

## షాద్ నగర్ జర్నలిస్ట్ శ్రీకాంత్ జన్మదిన వేడుకలు నిండు నూరేళ్లు వర్ధిల్లాలి

హెూటల్ దేవి గ్రాండ్ లో వేడుకలకు హాజరైన టిడబ్ల్యుజేఎఫ్ మీడియా ప్రతినిధులు



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** షాద్ నగర్ జర్నలిస్టు శ్రీకాంత్ జన్మదిన వేడుకలు ఆదివారం సాయంత్రం షాద్ నగర్ పట్టణంలోని దేవి గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక జర్నలిస్టుల మధ్య వైభవంగా జరిగాయి. మీడియా ప్రతినిధులు, స్నేహితులు, జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తరఫున శ్రీకాంత్ కు పలువు జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కేకులు కట్ చేశారు. శాలువాలు కులమాలతో శ్రీకాంత్ ను సత్కరించారు. వేడుకలో మాట్లాడిన రాష్ట్ర నాయకులు జర్నలిస్ట్ కేపీ, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ప్రధాన కార్యదర్శి సాయినాథ్ రెడ్డి అతిథులు శ్రీకాంత్ జర్నలిజం రంగంలో చేసిన సేవలను ప్రశంసిస్తూ, ఆయన రాసిన కథనాలు ప్రజలకు దగ్గరగా ఉండే అంశాలను స్పష్టంగా ప్రతిబింబిస్తాయని అభినందించారు. శ్రీకాంత్ వ్యక్తిగత జీవితంలో సాధించిన విజయాలు, మీడియా రంగంలో ఉన్న అనుభవం తదితర విషయాలపై పలువురు గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన శ్రీకాంత్, అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే మరిన్ని నిర్మాణాత్మక కథనాలను అందించేందుకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. ఈ వేడుకలో జర్నలిస్టులు రాకేష్, ఆంజనేయులు గౌడ్, వార్త సురేష్, సాయినాథ్ రెడ్డి, క్రిష్ణ, శ్రీనివాస్, కాజాసోయల్, షకీల్, ఆవుల రమేష్, రియాజ్, మల్లేష్, రామ్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం శీతాకాల పార్లమెంటు సమావేశాలను మరిన్ని రోజులు పొడిగించాలి

భువనగిరి ఎంపీ చామల డిమాండ్....



**ఆలేరు డిసెంబర్ 1.(అఖండభూమి న్యూస్):** నేటి నుండి ప్రారంభం కానున్న శీతాకాల సమావేశాలను కేవలం 15 రోజుల పాటు మాత్రమే నిర్వహించేందుకు బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం నిర్ణయించడం సమంజసం కాదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాలలో ప్రజా సమస్యలపై చర్చ జరగకూడదని ప్రధాన ఉద్దేశంతో బిజెపి ఎజెండా గా అనిపిస్తోందని అనుమానం వ్యక్తం చేశారు. దేశంలో అనేక సమస్యలపై చర్చలు జరగాలని సూచించారు. దేశ భద్రతపై పార్లమెంటు శీతాకాల సమావేశాలలో చర్చ జరిపించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ ఎర్రకోట సమీపంలో బాంబుదాడి జరిగితే కేంద్ర హెూం శాఖ మంత్రి ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఎస్ ఐ ఆర్ పేరిట ప్రజల ఓటు హక్కులను కాలల ప్రయత్నాన్ని బిజెపి ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. అధికారంలో శాశ్వతంగా ఉండాలని మోడీ, అమిత్ షాలు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. సెక్యూరిటీ ఆఫ్ పిపుల్స్, సెక్యూరిటీ ఆఫ్ డెమోక్రసీ పై పార్లమెంటులో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో సెక్యూరిటీ ఆఫ్ హెల్త్ పైన పార్లమెంటులో చర్చ చేయాలని సూచించారు. ఢిల్లీలో అడుగుపెట్టిన సమయంలో ఏ క్యూ ఐ లెవెల్ 272 ఉందని తెలిపారు. వారం రోజుల క్రితం ఢిల్లీలో ఏ క్యూ ఐ లెవెల్ 390 దాటిందని గుర్తు చేశారు. ఢిల్లీతోపాటు దేశంలో ఉన్న ప్రముఖ నగరాలు కాలుష్య బారిన పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు ఇష్టం వచ్చినట్లు పార్లమెంటు నడుపుకుంటామని చూస్తే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని హెచ్చరించారు. రాష్ట్రాల సెక్యూరిటీ ఆఫ్ ఎకనామిపై కేంద్రం పార్లమెంటులో చర్చ నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టులపై చర్చ జరపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తమకు ఇష్టం ఉన్న రాష్ట్రాలకు నిధులు ఇచ్చుకుంటూ, ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను వెనుకబాటుతనానికి గురిచేస్తుందని ఆరోపించారు. 18వ లోక్సభలో నితీష్ కుమార్ కు అవసరం అయితే బీహార్ రాష్ట్రానికి, చంద్రబాబు నాయుడుకు నిధులు, ప్రాజెక్టులు ఇస్తూ ఇతర రాష్ట్రాలకు అన్యాయం చేయడం తగదని అన్నారు. 18వ లోక్సభలో తమ పట్టు కోల్పోకుండా ఉండేందుకు మిత్రపక్ష పార్టీలకు నిధులు ఇస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మిత్రపక్ష పార్టీల బలోపేతం కోసం కృషి చేస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాలను ఒకే కోణంలో చూడడం లేదని ఆరోపించారు. దేశంలో నేచర్ ఎకనామిని కాపాడడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెల్లిందని విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు, అస్సాం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లాంటి రాష్ట్రాల్లో ప్రకృతి విపత్తుల వల్ల ఆస్తి నష్టం, పంట నష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం ఆయా రాష్ట్రాలకు ఆర్థిక చేతను అందించి, అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పంటలు నష్టపోయిన రైతులకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించకుండా, నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలను తూతూ మంత్రంగా నిర్వహించేందుకు బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం చూస్తుందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై విపక్ష పార్టీలతో కలిసి కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున నిలదీస్తామని చెప్పారు. ఉదయం 10 గంటలకు విపక్ష పార్టీల ఎంపీల సమావేశం ఉంటుందని ఆ సమావేశంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. జీరో అవర్ 377, ప్రైవేటు బిల్లుల ద్వారా చర్చకు పట్టుబడతామని తెలిపారు. 15 రోజులలో సమయం వృధా కాకుండా పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కేంద్రం చర్చ నిర్వహించాలని సూచించారు. దేశంలో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం, పార్లమెంటు శీతాకాల సమావేశాల గడువును పెంచాలని డిమాండ్ చేశారు....

## బిజెపి నుండి కాంగ్రెస్లో చేరిన షబ్నవిస్....



**ఆత్మకూర్ ఎం డిసెంబర్ 1.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు షబ్నవిస్ నరసింహారావు పంతులు సోమవారం నాడు రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ పాలనకు ఆకర్షితులై ఆత్మకూర్ ఎం తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పదవీకాలంలో గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు, ప్రజా సేవకు ఆకర్షితులై సిపిఐ, సిపిఎం, టిడిపి, కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థి జన్నాయికోడె స్వప్న నగేష్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు నరసింహారావు పంతులకు కాంగ్రెస్ పార్టీ కండువా మెడలో కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు ముద్రసాని సిద్ధులు గౌడ్, మండల ఓబిసి సెల్ అధ్యక్షులు భత్తిని ఉప్పలయ్య, నాయకులు మురారిశెట్టి మల్లేశం, జన్నాయికోడే రామలింగయ్య, దొంతరబోయిన భాస్కర్, కోరే మల్లేష్, కొంగరి పరుశరాములు, ఎలగందుల మహేష్, బోడ శ్రీను, కానుకుంట్ల ముత్తయ్య, గంధమల్ల రమేష్, తొండల అనిల్ కుమార్, లోడి మహేష్, తదితరులు పాల్గొన్నారు....

## శ్రీ భాషితలో భగవద్గీత పారాయణం

-గీతా జయంతి సందర్భంగా విద్యార్థులతో..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, గీత జయంతి సందర్భంగా పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలలో సోమవారం విద్యార్థులు భగవద్గీత పారాయణం చేశారు. విద్యార్థుల్లో ఆధ్యాత్మిక విలువలు, నైతిక బోధనలు, మనోబలం పెంపొందించడానికి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఉపాధ్యాయులు మార్గదర్శకత్వంలో విద్యార్థులు భగవద్గీతలోని వివిధ అధ్యాయాలనుండి శ్లోకాలను పారాయణం చేసి, వాటి భావాన్ని అర్థం చేసుకున్నారు, విద్యార్థులలో ధర్మం, కర్తవ్యభావం, నీతి, సమానత్వం వంటి విలువలను పెంపొందిస్తుందని, భగవద్గీత మనిషి జీవనానికి మార్గదర్శిని అని, విద్యార్థులు చిన్నప్పుడే గీత సారం నేర్చుకుంటే వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతో మేలు జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ తెలిపారు. ఈ భగవద్గీత పారాయణం లో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు గీత జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## ఎయిడ్స్ వ్యాధికి నివారణ ఒక్కటే మార్గం....

అవగాహన సదస్సులో వక్తల వెల్లడి...







**ఆలేరు డిసెంబర్ 1.(అఖండభూమి న్యూస్):** ప్రాణాంతకమైన ఎయిడ్స్ వ్యాధిని అరికట్టేందుకు ప్రజలు ఆ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలని ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ అన్నారు. సోమవారం నాడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు, ఎన్సిసి కాడేట్లు ఎయిడ్స్ వ్యాధిపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిశ్శబ్దాన్ని చేదించాలని, టీనేజీ యువత ఎయిడ్స్ పై అవగాహన పెంచుకొని ప్రజల్లో చైతన్యం కలిగించి, ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి, అధ్యాపకులు రెడ్డిపల్లి సైదులులు మాట్లాడుతూ మన ఆరోగ్యం మన హక్కు అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు అవగాహన పెంచుకొని, ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ముందుగా ఎయిడ్స్ వ్యాధి నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ, పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేంద్ర స్వామి, జిత్త సైదులు, పరమేష్, శంకర్ రెడ్డి, మేఘరాజు, శ్రీధర్, మల్లేశం, పోరెడ్డి రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.....

## రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు



**హైదరాబాద్ డిసెంబర్ 1. (అఖండభూమి న్యూస్):** శిఖా గోయల్, సివి ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర లాంటి ఐపీఎస్ అధికారులను ఐఏఎస్ క్యాడర్లో ఎందుకు కొనసాగిస్తున్నారో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 26వ తేదీన విడుదల చేసిన జీవో 1342 ప్రకారం పలువురు ఐపీఎస్ అధికారులను, ఐఏఎస్ హెూదా కల్పించిందని అది చట్ట విరుద్ధమని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన వడ్డ శ్రీకాంత్ తరఫున వాదించిన విజయ్ గోపాల్ అనే న్యాయవాది. ఈ పిటిషన్ విచారిస్తూ శిఖా గోయల్, సివి ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర లాంటి ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హెూదా ఎందుకు కల్పించారో డిసెంబర్ 10 లోపు వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి హైకోర్టు న్యాయమూర్తి సూరపల్లి నంద నోటీసులు జారీ చేశారు...

## సిద్దేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు....



**ఆలేరు డిసెంబర్ 1.(అఖండభూమి న్యూస్):** జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కుడటూరు గ్రామంలో గల స్వయంభు సిద్దేశ్వర స్వామి (సిద్దుల గుట్ట) ఆలయంలో సోమవారం నాడు రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ వేద పండితులు సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు....

## విలేఖరికి కాంగ్రెస్ నాయకులు బెదిరింపులు

-విలేకరులు -నాయకుల సమక్షంలో

-పివిఆర్ అనుచరుడు విలేఖరికి ఓయ్ అని ఏక వచనం..

-తల్లిదండ్రులు పెట్టిన పేరుంది పేరుతో పిలవాలని విలేఖరి ప్రశ్నిస్తే..

-పివిఆర్ డ్రామాలు చేస్తున్నావా అని విలేఖరికి బెదిరింపు..

-పివిఆర్ భవన్ లో విలేకరుల సమావేశంలో జరిగిన సంఘటన..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆర్మూర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గం ఇన్చార్జి ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వినయ్ రెడ్డి విలేకరులతో ఇష్టా గోష్టిగా మాట్లాడుతున్నప్పుడు విలేఖరి వినయ్ రెడ్డి ఫోన్లో మాట్లాడుతున్న వీడియో తీస్తుండగా వినయ్ రెడ్డి అనుచరుడు ఓయ్ వీడియో ఎందుకు తీస్తున్నావని సుమారు 30 మంది విలేకరులు, నాయకుల సమక్షంలో ఏకవచనంతో పిలవడంతో ఎందుకు అలా పిలుస్తున్నావ్ తల్లిదండ్రులు పెట్టిన పేరుతో పిలవాలని ప్రశ్నిస్తే వినయ్ రెడ్డి అనుచరుడికి అలా ఎందుకు పిలిచావని చెప్పాల్సింది పోయి విలేకరికి డ్రామాలు చేస్తున్నావా అని బెదిరించడం విడ్డూరంగా ఉంది. స్వయంగా వినయ్ రెడ్డి పివిఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి పిలిచి అవమానించినట్టు గా ఉంది. అధికారంలో ఉంటే ఎవరినైనా, ఏమైనా అనే హక్కు ఉందా..? ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరిస్తారా..? బెదిరించడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు అలవాటుగా మారిందా..? పివిఆర్ లో విలేకరికి జరిగిన అవమానానికి కాంగ్రెస్ నాయకులు సమాధానం ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## కోరుట్ల గడి బురుజులు, మహిషాసుర మర్దిని స్థల పరిరక్షణకు అఖిలపక్ష ప్రజాసంఘాల పిలుపు



**కోరుట్ల డిసెంబరు1. (అఖండభూమి న్యూస్):** ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోరుట్ల పట్టణంలోని చారిత్రాత్మక ఆలయం బురుజులు, ప్రతి ఏటా దుర్గాదేవి పూజల అనంతరం నిర్వహించే మహిషాసుర మర్దిని స్థల పరిరక్షణ కోసం పి ప్రభాకర్ భవనంలో సోమవారం నాడు అఖిలపక్ష, ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పౌర సంఘాలు, సామాజిక సంఘాల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆలయ బురుజులు, మహిషాసుర మర్దిని స్థల పరిరక్షణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. కమిటీ కన్వీనర్ గా సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, కో కన్వీనర్ గా సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్, టిడిపి నాయకులు శ్రీనివాస్ బాబు, తెలంగాణ జర్నలిస్టు వర్కింగ్ అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్, ముఖ్య సలహాదారులుగా ప్రజాసంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్, మచ్చ లక్ష్మీపతి, పాతర్ల విజయ్, సుతారి రాములు, పసుల కృష్ణ ప్రసాద్, రాచకొండ పెద్ద దేవన్న, భూపెల్లి నగేష్, సయ్యద్ అన్వర్లతోపాటు పట్టడానికి చెందిన వివిధ సామాజిక సంఘాల నాయకులు, పాత్రికేయులు, న్యాయవాదులు భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ విశ్వనాథం ఆధ్వర్యంలో డిసెంబర్ 8న కోరుట్లలో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించేందుకు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. కోరుట్ల ఆలయ బురుజులు మన పూర్వీకుల సంపద అని అది మన చారిత్రాత్మక గుర్తింపు గా చరిత్రలోకి ఎక్కిందని తెలిపారు. ఈ స్థలాలను ఎట్టి పరిస్థితిలోనూ అక్రమార్కుల బారిన పడనివ్వమని హామీ ఇచ్చారు. పరిరక్షణ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మహిషాసుర మర్దిని స్థలాన్ని కూడా సంపూర్ణంగా రక్షించాలని సంకల్పాన్ని వ్యక్తం చేశారు......

## పాత్రికేయుడిని పరామర్శించిన సిపిఎం నాయకులు



**ఆత్మకూర్ ఎం డిసెంబర్ 1. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండల కేంద్రానికి చెందిన సాక్షి దినపత్రిక పాత్రికేయులు ఎలిమినేటి జహంగీర్ పితృమూర్తి రామస్వామి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఆత్మకూర్ ఎం, మోత్కూర్, ద గూడూర్ మండలాల సిపిఎం కార్యదర్శులు వేముల భిక్షం, గుండు వెంకట నర్సు, బుర్రు అనిల్ కుమార్ లు జహంగీర్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన పితృమూర్తి మరణాన్ని తీరని లోటుగా అభివర్ణించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## సర్పంచ్ ఎన్నికలు సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, ప్రజా పోరాటాలను బలపరచాలి

ప్రజలను కోరిన సిపిఎం జిల్లా నాయకులు యాదగిరి....



**మోత్కూర్ డిసెంబర్ 1. (అఖండభూమి న్యూస్):** ప్రస్తుతం జరుగుతున్న సర్పంచ్ ఎన్నికలలో నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ, పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తున్న సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి, ప్రజా పోరాటాలకు మద్దతు పలకాలని సిపిఎం జిల్లా నాయకులు బోల్లు యాదగిరి ప్రజలను కోరారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి పానుగుల రమేష్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నేటి సమాజంలో ఓట్లను డబ్బులు, మద్యంతో కొనుగోలు చేయాలని వ్యాపారస్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు రాత్రికి రాత్రే తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాలలో చేరి ప్రజలను డబ్బులతో మభ్యపెట్టి, మద్యానికి లోబర్చుకొని వారు స్వప్రయోజనాల కోసం రాజకీయాలలోకి వచ్చి, ప్రజా ప్రతినిధిగా ఎన్నికయ్యేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి స్వార్థపరులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పి, నిత్యం ప్రజలలో ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాడే నిజమైన ప్రజా నాయకులను గెలిపించాలని కోరారు. ప్రజా పోరాటాలలో పాల్గొనే నాయకులకు గ్రామాలలోని మౌలిక సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి, పరిష్కారం చేయగల అవకాశం ఇస్తే, గ్రామాలు అభివృద్ధి చెంది, మౌలిక సమస్యల పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్స్, సీనియర్ నాయకులు పైళ్ళ యాదిరెడ్డి, నాయకులు కురుమేటి యాదయ్య, పిట్టల చంద్రయ్య, కొంపల్లి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు...

అఖండ భూమి

మంగళవారం 02-12-2025

# సీఐటీయూ రాష్ట్ర ఐదో మహాసభలా వాల్ పోస్టర్లు విడుదల




**బెల్లంపల్లి డిసెంబర్ 01(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ మునిసిపాలిటీ నాయకులు కార్మికులుతో కలిసి సీఐటీయూ రాష్ట్ర ఐదో మహాసభల వాల్పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి చల్లూరి దేవదాస్ మాట్లాడుతూ..సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ఐదవ మహాసభలు డిసెంబర్ 7,8,9 తేదీలలో సీఐటీయూ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి,సిఐటియు రాష్ట్ర ఐదో మహాసభలు మెదక్ పట్టణంలో జరుగును ఈ యొక్క మహాసభల కు సభ అధ్యక్షులు కామ్రేడ్ చుక్క రాములు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిథులు కామ్రేడ్ బివి రాఘవులు ఉమ్మడి రాష్ట్ర సిఐటియు పూర్వ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కే. హేమలత సిఐటియు అఖిలభారత అధ్యక్షులు వక్తలు కామ్రేద్యం సాయిబాబు సిఐటియు అఖిలభారత కోశాధికారి కామ్రేడ్ పాలడుగు భాస్కర్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎస్. వీరయ్య సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వి రమ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ వంగూరు రాములు సిఐటియు రాష్ట్ర కోశాధికారి తదితరులు పాల్గొంటారని,అందువల్ల కార్మికులు నాయకులు ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చి ఈ యొక్క మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం ఈ యొక్క నాలుగు నల్ల చట్టాలను తీసుకొచ్చి కార్మికులను ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేసేటువంటి ఒక నల్ల చట్టాలు ఈ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి,లేబర్ కోర్సును రద్దుకై సిఐటియు పోరాటం కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న సంఘం సిఐటియు కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ ను బ్రిటిష్ కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను రద్దు చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా ఈ చట్టాలను తెచ్చారు.ఈ చట్టాలు అమలు జరిపి కార్మికులను బానిసలుగా మార్చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోరుకుంటున్నాయి దేశంలో రాష్ట్రంలో ఈ నాలుగు లేబర్ కోసం రద్దు చేయాలి, కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని,ఈ బీజేపీ ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఖండిస్తూ భవిష్యత్ కార్యాచరణ ఈ యొక్క మహాసభలలో తీసుకుంటారని మీరందరూ సకాలంలో హాజరై యొక్క మహాసభలను జయప్రదం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్.కే.యాకూబ్, పి.సుమన్,కె.కమల్ వెంకటేష్, ఎస్.శేఖర్,భగత్,ప్రసాద్,రాజమౌళి తదితరులు పాల్గొన్నారు...

# జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

**కర్నూలు, డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకొని వారికి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ. సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంఅనంతరం నైపుణ్యం అభివృద్ధి మరియు శిక్షణ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఉద్యోగ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ.సిరిగారు, జాయింట్ కలెక్టర్ నూరల్ క్వామర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ శాఖ వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాలో భాగంగా వివిధ రకాలైన 19 ప్రైవేటు కంపెనీలలో ఉన్న 1350 ఖాళీలను భర్తీ నిమిత్తం కెవిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (%ూ%), నరసింహ రెడ్డి నగర్, రైల్వే స్టేషన్ రోడ్, కర్నూలు లో19వివిధ రకాల ప్రైవేటు కంపెనీలలో ఉన్న 1350 ఖాళీలను భర్తీ కొరకు డిసెంబర్ 8వ తేదిన జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది, ఉ.9:30 గం.ల నుండి సా.4గం.ల వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. సదరు జాబ్ మేళా లో పాల్గొనాలనుకునే యువతీ, యువకులు 18 సం.ల నుండి 35 సం.ల లోపు ఉండడంతో పాటు పదవ తరగతి నుండి డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా,బిటెక్, పిజి చదివిన వారు జాబ్ మేళాలో పాల్గొని ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు. అందుకు గాను ముందుగా **Naipunyam.ap.gov.in** లింక్ లో సదరు వివరాలు నమోదు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. జిల్లా ఉపాధి అధికారిణి దీప్తి గారుమాట్లాడుతూ జాబ్ మేళాను యువత పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. జాబ్ మేళాలకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న నంబర్లకు సంప్రదించగలరని తెలిపారు.లి8374231357, 6300009183 కార్యక్రమంలో %ణ=ూ% నారాయణమ్మ ఉపాధి కల్పన అధికారి దీప్తి, నైపుణ్య అభివృద్ధి శిక్షణా అధికారి ఆనంద్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచింది



జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** వారం రోజులు నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమాల్లో రాష్ట్రంలో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి రైతన్న మీకోసం, పారిశుధ్యం, మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు... ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజులు నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమాల్లో భాగంగా ఇంటింటికి వెళ్లి రైతులకు పంచ సూత్రాలను వివరించి సంబంధిత ఫోటోలను ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయడంలో ఎక్కువ మంది రైతులకు వివరించడంలో కర్నూలు జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు.. ఈ నెల 2, 3 వ తేదీలలో రైతన్న మీకోసం కి సంబంధించిన వర్క్ షాప్ రైతు సేవా కేంద్రాలలో బాగా నిర్వహించాలన్నారు.. అదే విధంగా 3 నెలల తర్వాత డ్రిప్ ఇరిగేషన్ ఏరియా ఎంత పెరిగింది?? క్రాప్ డైవర్సిఫికేషన్ ఎంత శాతం పెరిగింది?? నాచురల్ ఫార్మింగ్ ఎంత శాతం పెరిగింది?? అనే వివరాలను నివేదిక రూపంలో ఇవ్వాలన్నారు.. అదే విధంగా ఎఫ్ పి ఓ ల సంఖ్యను పెంచాలని, నేషనల్ లైవ్లీహుడ్ మిషన్ కింద యూనిట్లను పెంచాలని, హార్టికల్చర్ ఏరియా విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ అనుబంధ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 5 వ తేదీ ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో నిర్వహించనున్న మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ 3.0 సమావేశం ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలన్నారు... ప్రజా ప్రతినిధులను, తల్లి తండ్రులను, పూర్వ విద్యార్థులను, సామాజిక కార్యకర్తలను, దాతలను కార్యక్రమానికి ఆహ్వానించాలన్నారు... ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు మధ్య బంధం బలపరచడమే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కి సంబంధించి ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ ఏఈఆర్ఓ లను ఆదేశించారు.. కర్నూలు, పాణ్యం నియోజకవర్గాలు వెనుకబడి ఉన్నాయని పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ కర్నూలు, పాణ్యం ఏఈఆర్ఓ లను ఆదేశించారు. పిజిఆర్ఎస్ కి సంబంధించి రీ ఓపెన్ అయిన కేసులకి సంబంధించి రీ వెరిఫికేషన్ చేసి, స్వయంగా అర్జిదారులతో మాట్లాడి, ఎండార్స్మెంట్ నేరుగా వారికి పిలిపించి ఇవ్వాలన్నారు.. రీ ఓపెన్ అయిన కేసులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. రీ ఓపెన్ కేసుల శాతం తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని చెప్పినప్పటికీ కూడా ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ లో 12 రోజుల నుండి 1 అర్జీ ఉండడం ఏంటని కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ప్రశ్నించారు?? లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. అదే విధంగా పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ ఫీడ్ బ్యాక్ లో 100 శాతం మంచి ఫీడ్ బ్యాక్ వచ్చే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ సి.వెంకట నారాయణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పిడి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో ఘనంగా గీతా జయంతి వేడుకలు.

విద్యార్థుల చేత ద్వాదశోధ్యాయము పంచాదశోధ్యాయము శ్లోకాలు పారాయణం.

విజేతలకు బహుమతులు అందజేసిన యాజమాన్యం.



**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, నియోజకవర్గం డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సోమవారం శ్రీ భగవద్గీత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగావిద్యార్థులకు భగవద్గీత శ్లోకాల పోటీలు చేపట్టారు.విష్ణు సహస్రనామ,భగవద్గీత పారాయణం సామూహికంగా నిర్వహించి,విద్యార్థుల చేత ద్వాదశోధ్యాయము పంచాదశోధ్యాయము శ్లోకాలు పటించారు.అలాగే నృత్యం చేయడం జరిగింది అలాగే మాతాజీలకు విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలను ఉచితంగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గీతా పరివార సాధన ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా శ్రీ వీరబ్రహ్మేంద్ర చారి,గీతా బోధకులు శ్రీమతి మాధవి లత,రామా రావ్,మఠం రిషికేశ్,నటరాజ్,పాఠశాల సమితి కార్యదర్శి నాగిళ్ళ కిషోర్ కుమార్,ప్రధానాచార్యులు వీరేష్ కుమార్,మాతాజీలు విద్యార్థులు పాల్గొన్నారు..

# శ్రీ చౌడేశ్వరి దేవి దేవస్థానం చైర్మన్ గా పివి నాగార్జున రెడ్డి ప్రమాణస్వీకారం





**నందికొట్కూర్ డిసెంబర్ 01 (అఖండ భూమి న్యూస్) :** నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ చైర్మన్ గా నందవరం కు చెందిన ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీ పివి కుమార్ రెడ్డి కుమారుడు పీవీ నాగార్జున రెడ్డితో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ నల్ల కాలువ శ్రీనివాస రెడ్డి సోమవారం ప్రమాణం చేయించారు అతనితో పాటు పాలకవర్గ సభ్యులు, చింత శ్రీనివాసులు, వెనకంట్ల సుదర్శన రావు, ఎర్రజోడు లోకేష్, కుమ్మరి శ్రీనివాసులు, ముక్కర హారిక, బొంతన శశికళ, ఉట్టి శారద, తప్పెట కులాయమ్మ, చెరువు పల్లె రాజేశ్వరి, డి దస్తగిరి , ఎక్స్ ఆఫీసులో సభ్యులుగా కాసుల నాటి రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు ఇందుకు ముఖ్య అతిథులుగా రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి వారి సతీమణి శ్రీమతి ఇందిరమ్మ , ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీ పివి కుమార్ రెడ్డి , గ్రామ పెద్దలు, గ్రామ టీడీపీ నాయకులు , కూటమి నాయకులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికీ పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్... బిఆర్ఎస్ లో చేరికలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలంలోని అంతంపల్లి గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. సోమవారం సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్ స్వరూప సిద్దారాములు తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోచయ్య,లింబారెడ్డి, యాచాం సురేష్ గుప్తా,రాజిరెడ్డిలు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వలకొండ వెంకట్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ చిట్టడి మధు మోహన్ రెడ్డి పార్టీ నాయకులు ఉన్నారు

# మూడు కోట్ల 14 లక్షల 60 వేల రూపాయలతో బహదూర్ పేట చెరువు సుందరీకరణ పనులు....

ప్రభుత్వ విప్ బీర్ల వెల్లడి...





**ఆలేరు డిసెంబర్ 1. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్ పేట చెరువు సుందరీ కర్ణ కోసం మూడు కోట్ల 14 లక్షల 60 వేల రూపాయల నిధులను కేటాయించినట్లు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం నాడు చెరువు సుందరీ కరణ పనుల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వంలో గ్రామాలను పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే అనేక చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. బహదూర్ పేట చెరువు సుందరీ కరణ అనంతరం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ కమిషనర్ బర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు....

# గొంగిడి సమక్షంలో టిఆర్ఎస్ లో చేరిన తాజా మాజీ సర్పంచ్



**యాదగిరిగుట్ట డిసెంబర్ 1. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు తాజా మాజీ సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత శ్రీనివాస్ సోమవారం నాడు యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని గొంగిడి నిలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటకొండూర్ టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా వడ్డెబోయిన శ్రీలత శ్రీనివాసులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి, మోట కొండూరు మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, మదర్ డైరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మోట కొండూరు మాజీ జెడ్పిటిసి సభ్యులు పల్ల వెంకట్రెడ్డి, మాజీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు భూమండ్ల యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ బొట్ల నరసింహ, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి బురాన్, సీనియర్ నాయకులు సిరబోయిన నర్సింగ్ యాదవ్, బోలగాని లక్ష్మీనారాయణ గౌడ్, బొట్ల శ్రీను, యువజన నాయకులు జివిలికపల్లి వెంకటేష్, నల్ల జహంగీర్, బొట్ల కృష్ణ, వంగపల్లి నరేష్, కొల్లూరు నరేష్, రాజు, వంగపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు....

# ప్రజాపాలన మెచ్చి కాంగ్రెస్ పార్టీ లో చేరిన రాజపేట బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతలు.






**డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట పట్టణానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ లోకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు శ్రీ బీర్ల అయిలయ్య గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు.. రాజపేట పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ప్రముఖ నాయకులు చింతల రవీందర్ ,చింతల దాసు, కోటయ్య, గార్లు వారితో పాటు సుమారు 40మంది అనుచరులు.బీర్ల అయిలయ్య గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఇదే నేపథ్యంలో రాజపేట పట్టణానికి చెందిన చింతల రవీందర్ గారిని రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బీర్ల అయిలయ్య గారు ఎంపిక చేసారు.

# పున కైలాస్ నేతకు హార్దిక శుభాకాంక్షలు తెలిపిన : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి...!!!



**నల్గొండ జిల్లా డిసెంబర్ 1 (అఖండ భూమి న్యూస్):** నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు(డీసీసీ)అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్న నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అని రకాలుగా అర్హత ఉన్న వ్యక్తిని ఎంపిక చేశారు అని శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్ లో నా సహకారం ఉంటుంది అని తెలిపారు...

# ప్రపంచ వికలాంగుల దినోత్సవ గోడపత్రులను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్....




**యాదగిరిగుట్ట డిసెంబర్ 1. (అఖండభూమి న్యూస్):** ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా ముద్రించిన గోడ ప్రతులను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీరుల నిలయంలో వికలాంగులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వికలాంగుల సంఘం నాయకులు మాట్లాడుతూ డిసెంబర్ 7న జరగనున్న ప్రపంచ వికలాంగుల దినోత్సవ సభకు వికలాంగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య ను హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొణిదల సురేష్, రాష్ట్ర నాయకులు ధరణి కోట నరసింహా, ఎస్ కే షబ్బీర్, వివిధ సంఘాల నాయకులు కారింగుల యాదగిరి, సింగారం రమేష్, జాగిల్లాపురం ఐలయ్య, బొంత ఎల్లయ్య, ఉప్పల రమేష్, సిద్ధారెడ్డి, ధీరవత్ నరేష్, బానోతు హరి, సుదగాని రాజు, తోటకూరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు....